www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 339 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Monday, March,23, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00

# పంట మార్పిడి అవసరం: ముఖ్యమంత్రి



సిద్దిపేట,మార్చి,22: తెలంగాణ ప్రభుత్వం రైతులకు శుభవార్త చెప్పింది. రైతు భరోసా పథకం కింద సాగుకు ఆర్థిక సాయం అందించేందుకు తొలి విడత నిధులను విడుదల చేసింది. సిద్దిపేట జిల్లా నర్మెటలో ఆదివారం జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.3,590 కోట్లను విడుదల చేశారు. ఆదివారం బ్యాంకులకు సెలవు కావడంతో, ఈ మొత్తం సోమవారం రైతుల ఖాతాల్లో జమ అవుతుందని ప్రభుత్వం తెలిపింది.

## రైతు భరోసా నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి

- రైతు భరోసా పథకం కింద తొలి విడత నిధులు విడుదల
- మొత్తం రూ. 9,000 కోట్లలో... తొలి విడతగా రూ. 3,590 కోట్లు విడుదల
- సోమవారం రైతుల బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు
- ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలు ఆపబోమని సీఎం రేవంత్ హామీ
- పంట మార్పిడి అవసరమని రైతులకు సూచించిన ముఖ్యమంత్రి

రైతు భరోసా పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 1.50 కోట్ల ఎకరాలకు గాను రూ.9,000 కోట్లు కేటాయించింది. ఇందులో భాగంగా మొదటి విడతను విడుదల చేయగా, మరో 20రోజుల్లో రెండో విడతగా రూ.2,650 కోట్లు, ఆ తర్వాత మరో 20 రోజుల్లో మిగిలిన రూ.2,760 కోట్లను విడుదల చేయనున్నట్టు సీఎం ప్రకటించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు ఎకరానికి ఏటా రూ.12,000 చొప్పున పెట్టుబడి సాయం అందుతుంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, రైతుల సంక్షేమ పథకాలను కొనసా గిస్తున్నామని స్పష్టం చేశారు.

---

### తెలంగాణ ప్రభుత్వం

## కీలక నిర్ణయం..!


### మారనున్న పాలిటెక్నిక్, ఐటీఐల భవిష్యత్

హైదరాబాద్: తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి విద్యలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో, రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కాలేజీలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను (గతంలో ఐటీఐలు) తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏకీకరణతో నైపుణ్య శిక్షణకు సంబంధించిన అన్ని సంస్థలు ఒకే గొడుగు కిందకు రానున్నాయి. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 113 ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీలు స్కిల్స్ వర్సిటీ కిందకు రానున్నాయి. దీని ఫలితంగా, ఇప్పటివరకు ఈ కాలేజీల సిలబస్, పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తున్న రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి (ఎస్‌బీటీఈటీ) రద్దు కానుంది. అదేవిధంగా, కార్మిక శాఖ పరిధిలోని 63 ప్రభుత్వ ఏటీసీలు, 219 ప్రైవేట్ ఐటీఐలు కూడా ఈ వర్సిటీ పరిధిలోకి చేరనున్నాయి.

---

### హైదరాబాదులో

## శ్లాబు కూలి ఇద్దరు ఎలక్ట్రీషియన్ల మృతి



హైదరాబాద్: హైదరాబాద్‌లోని బేగంపేటలో ఆదివారం ఘోర ప్రమాదం జరిగింది. ఓ అపార్ట్‌మెంట్‌లోని బాల్కనీ శ్లాబు కూలిపోవడంతో ఇద్దరు ఎలక్ట్రీషియన్లు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని కుందన్ బాగ్, మెథడిస్ట్ కాలనీలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, మూడో అంతస్తులోని తన ఫ్లాట్‌లో ఎలక్ట్రికల్ పనుల కోసం ఇంటి యజమాని దివాకర్ ప్రసాద్ ఇద్దరు ఎలక్ట్రీషియన్లను పిలిపించారు.

---

### ఎల్‌పీజీ సరఫరాలో ఎలాంటి

## ఇబ్బందులు లేవు..


ఢిల్లీ:పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశంలో పెట్రోలియం,ముడి చమురు, గ్యాస్, విద్యుత్, ఎరువుల రంగాల్లో సరఫరాకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడటంపై ఈ సమావేశంలో ప్రధానంగా దృష్టి సారించారు. ఈ కీలక రంగాల్లో సరఫరా వ్యవస్థను నిరంతరాయంగా కొనసాగించడం, లాజిస్టిక్స్‌ను పటిష్టం చేయడం, పంపిణీ వ్యవస్థలను క్రమబద్ధీకరించడం వంటిఅంశాలపై చర్చించారు. దేశ ఇంధన భద్రతను కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలను అధికారులు ప్రధానికి వివరించారు. అంతర్జాతీయ మార్కెట్లలోని ఒడుదొడుకుల ప్రభావం వినియోగదారులు, పరిశ్రమలపై పడకుండా ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని ఉన్నతాధికారులు తెలిపారు.తగిన న్నిని ల్వలను కొనసాగించేందుకు, సరఫరా గొలుసును బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రపంచ ఇంధన వాణిజ్యంలో కీలకమైన హార్ముజ్ జలసంధి వంటి సముద్ర మార్గాలకుఅంతరాయం కలగవచ్చనే ఆందోళనల నేపథ్యంలో ఈ సమీక్ష ప్రాధాన్యం సంతరించుకుంది.ఈ పరిణామాలపై ప్రధాని మోదీ ఒకరోజు ముందే ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. శాంతి, స్థిరత్వం అవసరాన్ని నొక్కిచెప్పడంతో పాటు, అంతర్జాతీయ నౌకాయాన మార్గాలను సురక్షితంగా ఉంచాల్సిన ప్రాముఖ్యతను ఆయన వివరించారు. మధ్యప్రాచ్యంపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడంలో భాగంగా, భారతదేశం ఇప్పటికే తన చమురు దిగుమతులను అమెరికా,రష్యా, నైజీరియా వంటి దేశాల నుంచి పెంచుకుంది.



### చమురు, గ్యాస్ సరఫరాపై ఢిల్లీలో ప్రధాని మోదీ ఉన్నతస్థాయి సమీక్ష

- పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ప్రధాని మోదీ ఉన్నతస్థాయి సమీక్ష
- పెట్రోలియం, గ్యాస్, విద్యుత్, ఎరువుల సరఫరాపై ప్రధానంగా చర్చ

---



### మరోసారి అంధకారంలోకి క్యూబా

**క్యూబాలో పూర్తిగా కుప్పకూలిన జాతీయ విద్యుత్ గ్రిడ్**

**నెలలో మూడోసారి, వారంలో రెండోసారి భారీ బ్లాక్‌అవుట్**

**న్యూఢిల్లీ,మార్చి,22:** కరేబియన్ దేశం క్యూబా మరోసారి అంధకారంలోకి జారుకుంది. దేశవ్యాప్తంగా విద్యుత్ సరఫరా చేసే జాతీయ గ్రిడ్ (నేషనల్ ఎలక్ట్రిక్ పవర్ సిస్టమ్) శనివారం సాయంత్రం పూర్తిగా కుప్పకూలింది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 6:32 గంటలకు ఈ వైఫల్యం సంభవించడంతో, దాదాపు కోటి మందికి పైగా ప్రజలు చీకట్లోనే గడపాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ వారంలో ఇలా జరగడం ఇది రెండోసారి కాగా, ఈ నెలలో ఇది మూడో అతిపెద్ద బ్లాక్‌అవుట్ కావడం అక్కడి సంక్షోభ తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ ఘటనపై క్యూబా ప్రభుత్వ విద్యుత్ సంస్థ యూనియన్ ఎలక్ట్రికా సోషల్ మీడియా ద్వారా ఒక ప్రకటన విడుదల చేసింది. జాతీయ గ్రిడ్ పూర్తిగా డిస్‌కనెక్ట్ అయిందని, పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపింది. కమాగ్వే ప్రావిన్స్‌లోని న్యూవిటాస్ థర్మోఎలక్ట్రిక్ ప్లాంట్‌లో జనరేటింగ్ యూనిట్ ఒకటి ఊహించని విధంగా విఫలమవడమే ఈ వైఫల్యానికి కారణమని ప్రాథమిక నివేదికలు చెబుతున్నాయి.

---

## హార్మూజ్ తెరిచే ఉంది...

- ట్రంప్ అల్టిమేటానికి ఇరాన్ కౌంటర్
- 48 గంటల్లో హార్మూజ్ జలసంధి తెరవకుంటే దాడులంటూ ట్రంప్ హెచ్చరిక
- ప్రపంచ చమురు రవాణాపై తీవ్ర ప్రభావం చూపే పరిణామం
- హార్మూజ్ జలసంధిపై ఇరాన్ కీలక ప్రకటన
- శత్రు దేశాల నౌకలు మినహా అన్నింటికీ ప్రవేశం ఉందని వెల్లడి...



హార్మూజ్ జలసంధిని అన్ని దేశాల నౌకల కోసం తెరిచే ఉంచామని, అయితే తమ శత్రు దేశాలకు చెందిన నౌకలను మాత్రం అనుమతించబోమని ఇరాన్ స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 48 గంటల అల్టిమేటం నేపథ్యంలో టెహ్రాన్ ఈ కీలక ప్రకటన చేసింది. సమన్వయంతో ముందుకు వచ్చే ఇతర దేశాల నౌకలు సురక్షితంగా ప్రయాణించవచ్చని తెలిపింది. అంతర్జాతీయ మారిటైమ్ ఆర్గనైజేషన్ (ఐఎంఓ)లో ఇరాన్ సీనియర్ ప్రతినిధి అలీ మౌసావి ఈ విషయాలను వెల్లడించారు. జలసంధిలో ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులకు అమెరికా, ఇజ్రాయెల్లే కారణమని ఆయన ఆరోపించారు. తాము దౌత్యానికే ప్రాధాన్యత ఇస్తామని, అయితే దురాక్రమణలను అడ్డుకోవడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. నావికుల భద్రత కోసం ఐఎంవోతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

---

### రాజీనామాకు ముహూర్తం

## ఖరారు చేసిన జీవన్ రెడ్డి..?



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్‌రెడ్డి పార్టీని వీడాలని సంచలన నిర్ణయం తీసుకున్నారు. గత 20 నెలలుగా పార్టీలో తీవ్ర అవమానాలు, మానసిక క్షోభ అనుభవిస్తున్నానని, ఇకపై కొనసాగలేనని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 25న కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయనున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు జగిత్యాల జిల్లాకు చెందిన తన ముఖ్య అనుచరులు, కార్యకర్తల కు ఆయన ఒక లేఖ రాశారు. "అవమానాలు భరిస్తూ పార్టీలో కొనసా గలేను" అని ఆ లేఖలో తన ఆవేదనను జీవన్‌రెడ్డి వ్యక్తం చేశారు. పార్టీలో తనకు రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు సృష్టిస్తున్నారని, ఇది మానసికంగా ఎంతో బాధించిందని ఆయన వాపోయారు. తన భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై త్వరలోనే స్పష్టత ఇస్తానని జీవన్‌రెడ్డి తెలిపారు.

---

## భారత చరిత్రలో సరికొత్త రికార్డ్ సృష్టించిన ప్రధాని మోదీ

### అధికార పీఠంపై 8,931 రోజులు...



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత చరిత్రలోనే సుదీర్ఘకాలం అధికారంలో ఉన్ననేతగా అరుదైన ఘనత అందుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. దేశానికి 8,931 రోజులపాటు సేవ చేసి చారిత్రక మైలురాయిని చేరుకోవడంపై చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. "గౌరవనీయులైన భారత ప్రధాని నరేంద్ర మోదీ గారికి నా హృదయపూర్వక అభినందనలు.భారతదేశ చరిత్రలోనే అత్యధిక కాలం పాటు ప్రభుత్వ అధినేతగా సేవలందించిన వ్యక్తిగా చారిత్రక మైలురాయిని చేరుకున్న సందర్భంగా ఈ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. దేశానికి 8,931 రోజుల పాటు సేవను పూర్తి చేసుకోవడం నిజంగా ఒక అద్భుతమైన విజయం.ఈ అసాధారణ ఘనత, మన దేశ ప్రగతి, శ్రేయస్సు పట్ల ఆయనకున్న అంకితభావానికి, దార్శనిక నాయకత్వానికి, అవిశ్రాంత నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది.

---

### ఖతార్‌లో కూలిపోయిన

## సైనిక హెలికాప్టర్...



ఖతార్‌లో ఆదివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఆ దేశానికి చెందిన ఒక సైనిక హెలికాప్టర్ సముద్ర జలాల్లో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు సిబ్బంది మరణించగా, మరొకరు గల్లంతయ్యారు. గల్లంతైన వ్యక్తి కోసం అధికారులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. విధి నిర్వహణలో భాగంగా వెళ్లిన హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తడమే ప్రమాదానికి కారణమని ఖతార్ రక్షణ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఒక ప్రకటనవిడుదల చేసింది. "ఖతార్‌కు చెందిన హెలికాప్టర్ రొటీన్ డ్యూటీలో ఉండగా సాంకేతిక సమస్య కారణంగా దేశ జలాల్లో కూలిపోయింది" అని ఆ ప్రకటనలో పేర్కొంది. ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో మొత్తం ఏడుగురు సిబ్బంది ఉన్నారని ఖతార్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. వీరిలో ఆరుగురి మృతదేహాలను వెలికితీశారు. గల్లంతైన ఏడో వ్యక్తి కోసం కోస్ట్ గార్డ్, బోర్డర్ సెక్యూరిటీ, అంతర్గత భద్రతా దళాలకు (లెఖ్వియా) చెందిన ప్రత్యేక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఈ ఘటన జరగడంతో పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే, ఇది కేవలం సాంకేతిక లోపం వల్ల జరిగిన ప్రమాదమేనని, దీని వెనుక ఎలాంటి శత్రుచర్య లేదని అధికారులు స్పష్టం చేశారు.

---

## ఇరాన్ యుద్ధానికి ఉత్తమ ఔషధం అదే: డబ్ల్యూహెచ్ఓ చీఫ్

### మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రమాదకర దశకు చేరిందన్న డబ్ల్యూహెచ్ఓ



మధ్యప్రాచ్యంలో యుద్ధం అత్యంత ప్రమాదకరమైన దశకు చేరుకుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇరాన్‌లోని నతాన్జ్ అణు కేంద్రం, ఇజ్రాయెల్‌లోని దిమోనా అణు సదుపాయం ఉన్న నగరంపై దాడులు జరిగినట్లు వచ్చిన నివేదికలతో పరిస్థితి మరింత తీవ్రంగా మారిందని ఆదివారం ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనలపై అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) దర్యాప్తు చేస్తోందని టెడ్రోస్ తెలిపారు. ప్రస్తుతానికి రేడియేషన్ స్థాయిల్లో ఎలాంటి అసాధారణ పెరుగుదల నమోదు కాలేదని నివేదికలు చెబుతున్నా, అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం ప్రజారోగ్యానికి, పర్యావరణానికి పెను ముప్పు సృష్టిస్తుందని హెచ్చరించారు. అన్ని పక్షాలు అత్యంత సైనిక సంయమనం పాటించాలని, శాంతే ఉత్తమ ఔషధమని పిలుపునిచ్చారు. యుద్ధం శాంతిని తీసుకురాదని, రాబోయే తరాలకు ద్వేషించడానికి కొత్త కారణాలను మాత్రమే నేర్పుతుందని ఆయన వ్యాఖ్యానించారు. అణు ప్రమాదాలు సంభవిస్తే స్పందించేందుకు ఇప్పటికే 13 దేశాల్లో తమ సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హార్మూజ్ జలసంధిని 48 గంటల్లోగా పూర్తిగా తెరవకపోతే, ఇరాన్‌లోని విద్యుత్ ప్లాంట్లను ధ్వంసం చేస్తామని అల్టిమేటం ఇచ్చారు. అందులోనూ మొదట అతిపెద్ద ప్లాంట్‌ను లక్ష్యంగా చేసుకుంటామని తన సోషల్ మీడియా పోస్టులలో స్పష్టం చేశారు.

# బడ్జెట్‌ను తీవ్రంగా ఖండించిన మాజీ జెడ్‌పిటిసి



చంద్రుగొండ మార్చి 22 ప్రజా దర్బార్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను తీవ్రంగా ఖండించిన మాజీ జడ్పిటిసి కొనగండ్ల వెంకట్ రెడ్డి ఆదివారం బిఆర్ఎస్ నాయకులు పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు మాజీ జడ్పిటిసి కొనగండ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలకు సమాధి కట్టిందని ప్రణాళిక లేని పాలన కొనసాగుతుంది అభివృద్ధి పరచడంలో దృష్టి సారించడం లేదు అని అన్నారు. మా చంద్రగొండ మండల ప్రాంతంలో సీతారామ ప్రాజెక్ట్ రైతులను తీవ్ర నష్టపరిచే విధంగా ఉందని రైతులందరికీ ఉపయోగపడే విధంగా పనులు జరగాలి అని రైతులు డబ్బులు చెల్లించిన తర్వాతే ప్రాజెక్ట్ పనులు మొదలు పెట్టాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు లో నాలుగు లక్షల కోట్లు అప్పులు చేసి అభివృద్ధి చేసిన పలులు వేళల్లో లెక్క పెట్టలేని పనులు ఉన్నాయి .అదే కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలలో మూడు లక్షల కోట్లు అప్పులు చేసి ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేదని. మొత్తం అవినీతి జరిగిందని ఆరోపించారు. ఈ బడ్జెట్ ఢిల్లీ నాయకులు ను మెప్పించే విధంగా ఉందని ఈ బడ్జెట్ ను తీవ్రంగా ఖండి స్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సంఘోండి రాఘవులు ఉపాధ్యక్షుడు మద్దిరాల చిన్న పిచ్చయ్య గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ వెంకటరమణ జిల్లా నాయకులు మేడామోహన్రావు మాజీ ఎంపీపీ నరకొల్ల సత్యనారాయణ టౌన్ అధ్యక్షులు సురా వెంకటేశ్వర్లు బీసీ సెల్ అధ్యక్షులు మల్లెం వెంకటేశ్వర్లు ఎస్సీ సెల్ అధ్యక్షులు మందా అనిల్ ఎస్టీ సెల్ అధ్యక్షులు కేలోత్ శ్రీనివాస్ నాయక్ మండల నాయకులు భూపతి రమేష్ పూసం వెంకటేశ్వర్లు నరకొల్ల వాసు పూసం హనుమంతరావు మద్దుకూరు ఉపసర్పంచ్ శ్రావణ్, వీరన్న, మనోజ్ రామకృష్ణ , పాల్గొన్నారు.

# తిరుమలగిరిలో వాహనదారులపై ఉక్కు పాదం మోపిన సిఐ నాగేశ్వరరావు



ప్రజా దర్బార్ /తిరుమలగిరి మార్చి 22 సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.వివిధ పట్టణాలకు వెళ్లేందుకు ఈ మార్గం ముఖ్య కూడలి కావడంతో ఇక్కడి నుంచి నిత్యం వందల వాహనాలు వెళ్తుంటాయి హైదరాబాద్ ఖమ్మం వరంగల్ సూర్యాపేట జనగాం భువనగిరి ప్రాంతాలకు ప్రజలు ప్రయాణం సాగిస్తుంటారు ఈ క్రమంలో వాహనదారులు రోడ్లపైనే వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడుతుంది. దీంతో తరచూ రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి.దీంతో నేడు ఆదివారం ఉదయం పూటనే ట్రాఫిక్ పై షాపుల ముందు ట్రాఫిక్ కు విరుద్ధంగా వాహనాల పార్కింగ్ లపై ఉక్కు పాదం మోపిన నాగారం సీఐ నాగేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తిరుమల చౌరస్తాలో నిత్యం రద్దీ ఉండే ప్రాంతాల్లో వాహనదారులు ఎక్కడికక్కడే వాహనాలు నిలిపేస్తున్నారని ఎన్నిసార్లు చలాన్లు విధించిన మార్పు రావడంలేదని ఇప్పటినుండి ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. వారి వెంట కానిస్టేబుల్స్ హరిబాబు శివారెడ్డి మట్టయ్య పాల్గొన్నారు.

# జల మహోత్సవం - పరిశుభ్రత - నీటిని పొదుపుగా వాడాలి:మంత్రి సీతక్క

గోవిందరావు పేట, మార్చి 22 (ప్రజాదర్బార్): గోవిందరావుపేట మండలం పస్రా గ్రామంలో 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా రోడ్లు -- డ్రైనేజీల పరిశుభ్రత కార్యక్రమం, అలాగే ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా 'జల మహోత్సవం' ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా -- శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి పాల్గొని నీటి పొదుపు, పరిశుభ్రత, పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు, సర్పంచ్ భూక్య సుమలత, పి.యాదగిరి, సమ్మక్క, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.



# గోడకొండ్లలో తైబజార్ కాంట్రాక్ట్ వేలం... పోటీకి సిద్ధమైన వ్యాపారులు!

చింతపల్లి, మార్చి 22 (ప్రజాదర్బార్): గోడకొండ్ల మాల్ వెంకటేశ్వర నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ ఆదాయ వనరులకు సంబంధించిన తైబజార్ కాంట్రాక్ట్‌ను ఈ నెల 24న వేలం ద్వారా కేటాయించనున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి మురళీమోహన్ తెలిపారు. ఈ వేలం ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వేలంలో పాల్గొనదలచిన వారు అదే రోజున కనీసం ఒక గంట ముందుగా హాజరై నిర్దేశిత డిపాజిట్ చెల్లించి, గ్రామపంచాయతీ నిబంధనలను పాటించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కాంట్రాక్ట్ గడువు 2026 ఏప్రిల్ 1 నుండి 2027 మార్చి 31 వరకు అమల్లో ఉండనుందని తెలిపారు. వేలంలో పాల్గొనే వారికి గ్రామపంచాయతీకి ఎలాంటి పన్నులు లేదా బకాయిలు ఉండకూడదని, ఉన్న పక్షంలో ముందుగా చెల్లించి అర్హత పొందవచ్చని స్పష్టం చేశారు. పూర్తి వివరాల కోసం ఆసక్తిగల వ్యక్తులు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించాలని అధికారులు సూచించారు.




# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

## - నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం



అశ్వాపురం, ప్రజాదర్బార్, మార్చి 22. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆదివారం అశ్వాపురం మండలంలోని బుడుగుబజార్ గ్రామం నందు పలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి దగ్గరికి వెళ్లి నిర్మాణ పనులు ఎంతవరకు జరిగాయి అని తెలుసుకున్న అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం అని కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలకు మహార్దశ తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదగా పినపాక నియోజకవర్గశీ లో మొత్తం 4,500 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వగా అశ్వాపురం మండలంలో మొదటి విడతలో 817 మంది లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వడం జరిగింది అని అందులో భాగంగా నేడు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు పార్టీ నాయకులతో కలిసి మండలంలోని పలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇండ్లను సందర్శించామని తెలిపారు.త్వరగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధమవ్వాలని అదేవిధంగా రెండవ విడతలో ఏప్రిల్ నెలలో మరల ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంజూరు చేస్తానని తెలియజేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఇందిరమ్మ ఇల్లు కమిటీ సభ్యులు ఓరుగంటి రమేష్ బాబు, గొల్లపల్లి నరేష్ కుమార్, వేముల విజయ్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలి మహిళలకు వ్యాపారాలు సువర్ణ అవకాశాలు

## -మంత్రి ధనసరి అనసూయ సీతక్క





ములుగు జిల్లా/గోవిందరావు పేట,మార్చి 22 (ప్రజాదర్బార్): జిల్లాలో గ్రామాల అభివృద్ధిలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మహిళలు వ్యాపారాలు చేసుకోవడానికి సువర్ణ అవకాశాలు కల్పించడం జరుగుతుందని, నీటి వృధాతో మానవ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం గోవిందరావు పేట మండలం పస్రా గ్రామం లో 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా రోడ్స్, డ్రైనేజీలు పరిశుభ్రత కార్యక్రమంలో, ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా జల మహోత్సవం ర్యాలీ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నీటిని వృధా చేస్తే మానవ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉందని అవసరం మేరకు మాత్రమే నీటిని ఉపయోగించుకోవాలని భూగర్భ జలాలను పెంపొందించుకోవడం కోసం ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో ఇంకుడు గుంతలను, ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.చెరువులను కాపాడుకుంటూనే అడవులను సంరక్షించుకోవాలని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి మహిళా సంఘాల సభ్యులకు రుణాలను అందించి వివిధ వ్యాపారాలలో ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించడానికి, పాఠశాల విద్యార్థుల కు కూడా పాలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. పాల కొరత సమస్య తీర్చడం కోసం మహిళా సంఘాల సభ్యులు గేదెల పెంపకం పై ప్రత్యేక దృష్టి సాధించాలని దీని ద్వారా పాల సమస్య తీయడంతో పాటు వారికి ఆర్థిక ప్రయోజనాలు కూడా చేకూరతాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డు కలిగిన వారు ప్రమాదవశాత్తు మృతి చెందిన ఇందిరమ్మ బీమా పాలసీ ద్వారా ఐదు లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుందని, రేషన్ కార్డు పొందని నిరుపేదలకు నూతన రేషన్ కార్డు లు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

ఆత్మీయ సమ్మేళనం తరహాలో గ్రామ పెద్దలను సన్మానించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాలలో విజయవంతంగా పారిశుధ్య పనులను నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ కార్యాలయాలలో పరిశుభ్రత పనులు నిర్వహించి పెండింగ్ ఫైల్స్ సమస్యను పరిష్కరించుకోవడం జరిగిందని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులను గౌరవిస్తూ స్వచ్ఛత విషయంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల లో పారిశుద్ధ్యం కార్యక్రమానికి చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సమస్య లేదని, ఏప్రిల్, మే నెలలో గ్రామాల తో పాటు గిరిజన హ్యాబిటేషన్లలో త్రాగునీటి సమస్య




తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలలో భాగంగా గ్రామాలకు సమీపం లోని బావుల నుండి నీటిని ట్యాంకుల ద్వారా నీటిని పంపిణీ చేయడానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేశామని వివరించారు. అటవీ ప్రాంతాలలో ఉండే గిరిజన హ్యాబిటేషన్లలో కూడా ట్రాక్టర్ వాటర్ ట్యాంక్ ల ద్వారా నీటిని పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామని అవసరమైన చోట బబుల్ క్యాన్స్ తో కూడా నీటిని అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు.నీటి పొదుపు పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని అన్నారు. మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక లతో కలిసి పంచాయతీ పారిశుద్ధ కార్మికులను శాలువతో సత్కరించారు. అనంతరం జల మహోత్సవం ప్రతిజ్ఞ చేసి గ్రామపంచాయతీ కార్యాలయం ఝాన్సీ కిరాణం నుంచి సినిమా హాల్ ముందు నుంచి అటవీ శాఖ కార్యాలయం వరకు జల మహోత్సవం ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా పంచాయతీ అధికారి కే వెంకటయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ మాణిక్యరావు, డిప్యూటీ ఈ ఈ సునీత, పసర సర్పంచ్ సుమలత, ఎంపీఓ సుమలత, కార్యదర్శి శరత్, స్థానిక ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ఈనెల 25 నుండి శ్రీరాముడి బ్రహ్మోత్సవాలు

## - పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..

పటాన్ చెరు, మార్చి 22, (ప్రజాదర్బార్): శ్రీ రామనవమి పర్వదినం పురస్కరించుకొని ఈనెల 25 తేదీ నుండి 29వ తేదీ వరకు పటాన్ చెరు డివిజన్ పరిధిలోని శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆదివారం ఉదయం దేవాలయం ఆవరణలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. దశాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రజలు, భక్తుల సహకారంతో ప్రతి ఏటా ఐదు రోజుల పాటు వేద మంత్రోచ్చరణాల మధ్య భక్తుల జయ జయ ధ్వనాలతో స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 27వ తేదీన వేలాది మంది భక్తుల సమక్షంలో అభిజిత్ లగ్న సుముహూర్తమున శ్రీ సీతారామ చంద్రస్వామి వార్ల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఐదు రోజులపాటు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు భక్తులందరూ భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాలను దిగ్విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అర్చక స్వామి నరసింహచార్యులు, నాయకులు కుమార్ యాదవ్, పృథ్వీరాజ్, అశోక్, వెంకటేష్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి :సీఐ సతీష్ రెడ్డి



హాలియా (ప్రతినిధి) మార్చి 22(ప్రజాదర్బార్):-ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విద్యార్థి, యువజన ఉత్సవాల సందర్భంగా సే నో టూ డ్రగ్స్ నినాదంతో హాలియాలో నిర్వహించిన 2కె రన్ కార్యక్రమాన్ని హాలియా సీఐ సతీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టడానికి విద్యార్థులు దుండాలన్నారు. గంజాయి మత్తు పదార్థాలు సేవించడం ద్వారా ఆరోగ్య సమస్యలతో పాటు కుటుంబ భవిష్యత్తు నాశనం అవుతాయన్నారు. గంజాయి విక్రయం వినియోగంపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ చేస్తూ కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఎవరైనా డ్రగ్స్ వాడిన, అక్రమ రవాణాకు చేసిన, చెడు కార్యక్రమాలలో పాల్గొన్న చట్టపరమైన చర్యలు తప్పవు అని అన్నారు సే నో టూ డ్రగ్స్ వంటి కార్యక్రమాలు యువతలో చైతన్యం తీసుకువస్తాయని తెలిపారు. దేశం స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ ఆశయాలు నేటి యువత ఆదర్శంగా తీసుకొని సమాజ మార్పుకు కట్టుబడి ముందుకు వెళ్లాలన్నారు. సామాజిక సమస్యపైఈ 2కె రన్ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర మండల విద్యాధికారి తరి రాము, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కోరే రమేష్, డివిజను అధ్యక్షకుడు నల్లవెల్లి జగదీష్, యం ఎన్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మంద నరేందర్ రెడ్డి, యుటిఎఫ్ జిల్లా కోశాధికారి రాజు, కత్తి శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి వెంకన్న, కారంపూడి ధనమ్మ, కత్తి కోటిరెడ్డి, ప్రశాంతు, వీరసింగ్, వెంకట్ రెడ్డి, రాజేష్, చంద్రశేఖర్, జయకృష్ణ, వర్షిత్, చంద్రం, విద్యార్థులు వివిధ ప్రజాసంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శాత్రాజ్‌పల్లి గిరిజనులకు త్రాగునీటి సమస్యకు పరిష్కారం



ముత్తారం,మార్చి 22 (ప్రజాదర్బార్):ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాత్రాజ్‌పల్లి గిరిజన బిడ్డలు గత కొన్ని సంవత్సరాలుగా త్రాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా ఏండాకాలంలో బోర్లలో నీరు లేక శాత్రాజ్‌పల్లి గిరిజన బిడ్డలు చాలా కష్టాలు పడేవారు.ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం గౌరవ సర్పంచ్ చొప్పరి సంపత్ ఆదివారం కొత్త బోరు ను వేపించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని మాజీ జడ్పీటీసీ నాయినేని జగన్మోహన్ రావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.బోరు విజయవంతంగా నీరు అందడంతో శాత్రాజ్‌పల్లి ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోడ శ్యామల బాపు,వార్డ్ సభ్యులు ముంజం అంజయ్య,ముంజం మల్లయ్య,గట్టయ్య శ్రీకాంత్, శంకర్,అశోక్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దాచారంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



బెజ్జంకి,మార్చి 22(ప్రజాదర్బార్): మండలంలోని దాచారం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు గ్రామ సర్పంచ్ బైర మానస-రాజేందర్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి హాజరై,భూమి పూజలో పాల్గొనడం జరిగింది.గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని సర్పంచ్ బైర మానస ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దీటి బాలనర్సు,వార్డు సభ్యులు అశోక్,రాజు,మహేష్,సతీష్,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

## భీంపూర్ లో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ



మద్దూర్, మున్సిపాలిటీ మార్చి 22( ప్రజా దర్బార్) మద్దూరు: మున్సిపాలిటీ కేంద్రంలోని 11 వ వార్డు బీంపూర్ లో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి, ముఖ్య అతిథిగా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్, బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేశారు, అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, పార్టీ యొక్క ఎజెండా భవిష్యత్ ప్రణాళికపై విలువైన సూచనలు సలహాలు పాటించాలని సూచించారు కార్యక్రమంలో మద్దూర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వంచర్ల గోపాల్,కౌన్సిలర్ లో, మున్కంపల్లి నర్సింహులు, ఎండి మౌలానా, బసిరెడ్డి, అంజయ్య, బొట్టు గోపాల్, ఎండి హబీబ్, మాజీ సర్పంచ్ తిరుపతయ్య, సతీష్ గౌడ్, మైపాల్ రెడ్డి, బాలప్ప, చిన్న లాలప్ప, తదితరులు పాల్గొన్నారు,

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన సర్పంచ్

చౌటుప్పల్ మార్చ్ 22 (ప్రజా దర్బార్ ) చౌటుప్పల్ మండల పరిధి తుప్రాన్ పేట గ్రామం సర్పంచ్ బక్కతట్ల రాధిక-శ్రీశైలం యాదవ్ గ్రామపంచాయతీ ఎన్నికల మేనిఫెస్టో లో గ్రామంలో పేద, మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఆడబిడ్డకు మహాలక్ష్మి కానుకగా ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో వర్కురి మౌనిక-బాలకృష్ణ దంపతులకు ఇటీవల ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయం తెలుసుకొని ఆదివారం గ్రామ సర్పంచ్ బక్కతట్ల రాధిక-శ్రీశైలం యాదవ్ వారి ఇంటికి వెళ్లి ఇచ్చిన హామీ ప్రకారంగా దంపతుల ఆడబిడ్డకు మహిళలక్ష్మి కానుకగా రూ.10,116 లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ముద్దం రమేష్ యాదవ్, వార్డు సభ్యులు బొజ్జ స్వామి, బక్కతట్ల శ్రీకాంత్ యాదవ్, మంటిపల్లి మల్లయ్య యాదవ్, వర్కురి బాలకృష్ణ, పోచమోని అండాలు, గంధం భాగ్యమ్మ అశోక్, భారాస గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి చంచల భరత్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు బక్కతట్ల యాదగిరి యాదవ్,వర్కురి రాము,వంటల ప్రవీణ్, చిలుకల మల్లేష్, గుండెమోని నాగరాజు యాదవ్ ,పోచమోని పవన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# అనంతారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద.... మందు డబ్బాలతో నిరసన

ప్రజా దర్బార్/ తిరుమలగిరి మార్చి 22 సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తికాకముందే అట్టడుగు స్థాయిలో నిలిచిపోయినట్లు స్పష్టమైతుంది. పూర్తయినవి కూడా ప్రజలకు కేటాయించకపోవడంతో అవి నిరూప యోగంగా మారి శిథిలావస్థలో ఉండిపోతున్నాయి. తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రానికి చేరువలోని అనంతారం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిస్థితి దారుణంగా మారింది కొన్నింటిని రైతులు పశువుల కొ ట్టాలుగా వినియోగిస్తున్నారు. గడ్డివాములు నిల్వ చేసుకునే గోదాములుగా మార్చేశారు పాక్షిక నిర్మాణంలో ఉన్న గృహాలలో అక్రమ కార్యకలాపకు అవకాశం ఉన్నట్టు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇంటి గోడలు పగుళ్ల పెడుతున్నాయి పైకప్పులు వదిలై పోతున్నాయి శుభ్రత రక్షణ లేక పా డుబడుతున్న ఈ ఇండ్లను చూసి ప్రజలు బాధపడుతున్నారు పూర్తిస్థాయి కేటాయింపులు జరగకపోవడంతో కొంతమంది గ్రామస్తులు ఇప్పటికే ఇండ్లను ఆక్రమించుకొని మనవే అన్నట్లుగా బాగా వేసి ఉంటున్నారు తిరుమలగిరి మండలంలోని పలు గ్రామాలకు చెందిన నిరుపేదలు దాదాపు 30 రోజుల నుండి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అక్రమించుకుని జీవనం కొనసాగిస్తుండగా అనంతరానికి చెందిన భూస్వాములు బర్లకు గొర్లకు గడ్డి కట్టలకు ఎడ్లబండ్లకు ట్రాక్టర్ల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మొత్తం ఆక్రమించుకున్నారు.నిరుపయోగంగా ఉన్నాయి కాబట్టి ప్రజాధనంతో కట్టిన ఇండ్లలో ప్రజలు ఉండాలి ఈ పశువులను ఎందుకు కట్టేస్తారని ఇండ్లు లేనటువంటి పేదవారు వచ్చి గత నెల రోజులుగా బయటనే వండుకుంటూ ఎండలు నివసిస్తున్నారు . ఈ మనలని గొర్లని కాళీ చేస్తే మేము శుభ్రం చేసుకుని ఉంటామని కాళ్లు పట్టుకుని వేడుకున్న కూడా కనికరించకుండా రాత్రిపూట తాయి వచ్చి ఇష్టానుసారంగా బూతులు మాట్లాడుతూ కొట్టడానికి



ప్రయత్నిస్తున్నారు ఇండ్లు ఆక్రమించుకున్న వారు ప్రస్తుతం మున్సిపాలిటీలో బెల్లి యాదగిరి, ఆగయ్య,కన్నబోయిన మల్లయ్య, కోటయ్య, ఎరుపుల లింగస్వామి, మెరుగు వెంకన్న,వజ్జె లింగయ్య మెరుగు కనకయ్య మెరుగు గణేష్, వజ్జే శంకరమ్మ లో అందరూ ఆక్రమించుకొని పేద ప్రజలని ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఎవరైతే నిరుపేదలు నివసిస్తున్నారు వాళ్లకు కచ్చితంగా ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు చావనైన చేస్తాం ఇకనుంచి వెళ్ళేది లేదు అని నెల రోజులుగా అక్కడే పిల్లర్ల కింద చెట్ల కింద పంట మార్పు చేసుకుని ఉంటున్నారు పలువురు మహిళలు మందు డబ్బాలతో నిరసన వ్యక్తం చేస్తూ మాకు చావేగతి ఇక మేము ఎక్కడికి వెళ్లాలి. ఇండ్లు లేక కాలు స్థలం లేక దాదాపు సంవత్సరాల కొద్దీ కిరాయి ఇంట్లో ఉంటూ జీవనం సాగిస్తున్న ఇక్కడ ఉన్నటువంటి నిరుపయోగంగా ఉన్న ఇండ్లను తమకు కేటాయించాలని లేనియెడల భారీ ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీ జ్యోతి రేణుక ఉమా చారి పూర్ణ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మొదటిసారిగా బహుగుళ్ళ గుట్టపై సత్యనారాయణ స్వామి వ్రతం



ముత్తారం,మార్చ్22(ప్రజాదర్బార్) ముత్తారం మండలం మచ్చుపేట గ్రామపంచాయతీ పరిధిలోని బహుళ గుట్టపై మొదటిసారిగా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని మచ్చుపేట గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ అక్క బావ గంప రాధిక - భాస్కర్ గార్లు బహుగుళ్ళ గుట్టపై సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ మాట్లాడుతూ గౌరవ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి చొరవతో ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలలలోనే ప్రజల ఆకాంక్ష మేరకు బహుగుళ్ళ గుట్టకు రెండు కోట్ల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం,అదేవిధంగా పవర్ సప్లై ఏర్పాటు చేయటం వలన బహుగుళ్ల దేవస్థానం మరింత అభివృద్ధి చెందిందని తెలిపారు.బహుగుళ్ళ గుట్ట పై విఘ్నేశ్వర స్వామి,జోడు లింగాలు,వెంకటేశ్వరస్వామి,శివాలయం,హనుమాన్, నాగు లమ్మ,కాళికామాత దేవస్థానముల మధ్యలో మొదటి సారిగా బహుగుళ్ళ గుట్టపై సత్యనారాయణ స్వామి వ్రతాన్ని చేసుకోవటం చాలా సంతోషంగా ఉందని పూజలో కూర్చున్న దంపతులు గంప రాధిక - భాస్కర్,గంప మౌనిక - కుమార్, గంప దుర్గా-క్రిష్ణ గార్లు సంతోషం వ్యక్తం చేశారు.అంతే కాకుండా బహుగుళ్ళ గుట్టపై మాతో మొదలైన సత్యనారాయణ స్వామి వ్రతం మరెందరికో ఆదర్శంగా ఉండాలని ఇక్కడ పూజలు,వ్రతాలు చేయడం ద్వారా బహుగుళ్ళ దేవస్థానం మరింత అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు.

# - మహిళ దారుణ హత్య

## కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్న పోలీసులు

రంగారెడ్డి 22 మార్చి (ప్రజాదర్బార్):- మహిళా కోసం జరిగిన వివాదంలో మహిళ దారుణ హత్యకు గురైంది. స్థానికుల వివరాల ప్రకారం ఫరూఖ్ నగర్ మండలం దేవునిపల్లి గ్రామ పంచాయతీ రంగారెడ్డి గూడాకు చెందిన పోతుల శోభారాణి(30) వివాహం మహబూబ్ నగర్ జిల్లా కోయిలకొండ గ్రామానికి చెందిన రాజుతో 10 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. అదే గ్రామానికి చెందిన నరసింహులుతో శోభారాణికి అక్రమ సంబంధం ఏర్పడింది. దీంతో కొన్ని సంవత్సరాలు అన్యోన్యంగా సాగిన వీరి వివాహ బంధంలో గొడవలు మొదలయ్యాయి. ఈ క్రమంలో నెలరోజుల క్రితం శోభారాణి భర్త రాజును వదిలేసి తన ఇద్దరు పిల్లలతో కలిసి తన తల్లిగారింటికి వెళ్లిపోయింది.అప్పటి నుంచి నరసింహులు శోభారాణి ని వివాహం చేసుకుంటానని కుల పెద్దలతో భర్తతో మాట్లాడాడు. దీంతో ఆగ్రహానికి గురైన భర్త రాజు శోభారాణిని శనివారం రాత్రి అత్యంత దారుణంగా చంపి రంగారెడ్డి గూడా తంగేడిపల్లి రహదారిలోనీ చెట్ల పొదల్లో పడేశాడు. ఆదివారం ఉదయం పొలానికి వెళ్లిన రైతు గోవిందుకు చిన్నారి రోదిస్తూ కనిపించింది. ఏమి జరిగిందని ఆరా తీసేందుకు ప్రయత్నించగా ఓ



మహిళ శవం కనిపించింది. రైతు వెంటనే జరిగిన విషయాన్ని గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు. శోభారాణి కూతురు మూడేళ్ల చిన్నారి తల్లి మృతదేహం వద్ద రాత్రంతా రోదిస్తుండటం చూసిన గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.సమాచారం అందుకున్న షాద్ నగర్ సీఐ సీతారాం సంఘటన స్థలానికి సిబ్బందితో చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# బడ్జెట్‌లో దివ్యాంగుల సంక్షేమానికి నిధులు ఎక్కడ?

### ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కుత్బుల్లాపూర్ దివ్యాంగుల సోషల్ సర్వీసెస్ అధ్యక్షుడు కే. అశోక్ చారి

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి, 22, ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దివ్యాంగుల సంక్షేమానికి తగిన నిధులు కేటాయించలేదని కుత్బుల్లాపూర్ దివ్యాంగుల సోషల్ సర్వీసెస్ అధ్యక్షుడు కే. అశోక్ చారి తీవ్రంగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో ఇప్పటికే అనేక సమస్యలను ఎదుర్కొంటున్న దివ్యాంగులకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉన్నప్పటికీ, తాజా బడ్జెట్‌లో వారి కోసం స్పష్టమైన నిధుల కేటాయింపు కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. దివ్యాంగుల విద్య, వైద్యం, ఉపాధి, పునరావాసం వంటి కీలక రంగాలకు ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం అభివృద్ధి పేరుతో పలు రంగాలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించినప్పటికీ, దివ్యాంగుల సంక్షేమాన్ని పక్కన పెట్టడం సరైంది కాదన్నారు. అదేవిధంగా, దివ్యాంగులకు పెన్షన్ పెంపు, సహాయక పరికరాల పంపిణీ, స్వయం ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక పథకాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ అంశాలపై ప్రభుత్వం




తక్షణమే స్పందించి, దివ్యాంగుల కోసం ప్రత్యేక నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వం మరింత బాధ్యతతో వ్యవహరించాలని కే. అశోక్ చారి కోరారు.

## దాచారంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



బెజ్జంకి,మార్చి 22(ప్రజాదర్బార్): మండలంలోని దాచారం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు గ్రామ సర్పంచ్ బైర మానస-రాజేందర్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి హాజరై,భూమి పూజలో పాల్గొనడం జరిగింది.గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని సర్పంచ్ బైర మానస ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దీటి బాలనర్సు,వార్డు సభ్యులు అశోక్,రాజు,మహేష్,సతీష్,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా ఇల్లూరు లక్ష్మయ్య ఏకగ్రీవ ఎన్నిక




రంగారెడ్డి 22 మార్చి (ప్రజాదర్బార్):- ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా ఇల్లూరు లక్ష్మయ్య ఏకగ్రీవంగా ఎన్నిక వ్వడం పట్ల రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధి కారి మరియు ప్రముఖ సామాజిక కార్యకర్త నీల రవీందర్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు ఇల్లూరు లక్ష్మయ్యకి హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు.నీల రవీందర్ మాట్లాడుతూ నిరాడంబర మూర్తి, సేవా తత్పరులు అయిన ఇల్లూరు లక్ష్మయ్య ఈ అత్యున్నత పదవిని చేపట్టడం మన వైశ్య జాతికే గర్వకారణం. ఆర్యవైశ్య సమాజం యొక్క అభ్యున్నతి కోసం, కుల బాంధవుల ఐక్యత కోసం వారు చేస్తున్న కృషి అనన్యం వారి అనుభవజ్ఞుడైన నాయకత్వంలో ఆర్యవైశ్య మహాసభ సామాజికంగా ఆర్థికంగా మరియు రాజకీయంగా మరింత బలోపేతం అవుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు.

## ఆరు గ్యారెంటీలకు అసెంబ్లీలో నిధులు గుండు సున్నా:కొప్పుల మహేష్ రెడ్డి



పరిగి,మార్చి 22(ప్రజాదర్బార్) ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం , నేడు ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి,ప్రజలను మోసం చేసిందని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తెలిపారు. ఆదివారం పరిగి పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన రెండున్నర సంవత్సరాల్లో ఆరు గ్యారెంటీలకు నిధులు కేటాయించకపోవడం సిగ్గు చేటని అన్నారు. రాష్ట్రంలో మోసపూరిత పరిపాలన నడుస్తుంది అని,కట్టిన ఇండ్లను కూల్చే పనిలో,ప్రజల జీవితాలను,రైతాంగాన్ని కూని చేసే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. రాబోయే రెండేళ్లలో బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని, రానున్న రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగ్గిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ కౌన్సిలర్లు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి: సర్పంచ్ కొడప ప్రకాష్

జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్: మార్చ్ 22: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు సమయానుకూలంగా, నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జైనూర్ మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్ కొడప ప్రకాష్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అక్కడి వైద్య సేవలపై సమగ్రంగా పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, రోగులకు ఆలస్యం లేకుండా చికిత్స అందేలా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. అలాగే ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందులు,సౌకర్యాల గురించి అడిగి తెలుసుకుని, అవసరమైన చోట మెరుగుదల కోసం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అందరికి సమానంగా వైద్య సేవలు అందేలా పని చేయాలని సిబ్బందిని కోరారు.ఈ సందర్భంలో నాయకులు ఆడ అమృత్ రావు,తదితరులున్నారు.



# మున్సిపల్ లో రెండు పదవులు ఒకే సామాజిక వర్గానికి ఇవ్వడం అన్యాయం..!

**- మున్సిపల్ పదవుల్లో గిరిజన జాతికి తీవ్ర అన్యాయం - గిరిజనులపై సవతి తల్లి ప్రేమ చూపుతున్న ప్రభుత్వం, పాలకులు -తక్షణమే లంబాడి సామాజిక వర్గానికి మరిపెడ మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి ఇవ్వాలి - కాంగ్రెస్ అధికారంలో కి రావడంలో లంబాడీలదే కీలక పాత్ర -ఎల్ హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు భూక్యా రామ్మూర్తి నాయక్**



మరిపెడ ప్రజా దర్బార్ మార్చి 22 :- మరిపెడ మున్సిపాలిటీలో చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ పదవులు ఒకే సామాజిక వర్గానికి ఇవ్వడం అన్యాయమని ఎల్ హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు భూక్యా రామ్మూర్తి నాయక్ అన్నారు. ఆదివారం ఆయన మరిపెడ మండలంలో జరిగిన ఎల్ హెచ్ పిఎస్ లంబాడ హక్కుల పోరాట సంఘం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కలిగిస్తే ఓట్లు ఎస్ టి, ఎస్ సి, బి సి, మైనార్టీలది సీట్లు పదవులు మాత్రం ఆదిపత్య కులానిదేనని విమర్శించారు. మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో ఓటర్లు మొత్తం 13,865 ఓటర్లుగా ఉండగా 7 వేల పైచిలుకు ఓటర్లు ఎస్టీ లంబాడ సామాజిక వర్గానికి చెందినవారే ఉన్నారన్నారు. మరిపెడ మున్సిపాలిటలో 15 మంది కౌన్సిలర్లలో పది మంది ఎస్టీ లంబాడా సామాజిక వర్గానికి చెందినవారే గెలిచినారని అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ జనరల్ మహిళా స్థానం రిజర్వుడు కావడం జరిగిందని, అయినప్పటికీ సామాజిక వర్గాల సమీకరణలో భాగంగా చైర్ పర్సన్ పదవి ఒక వర్గానికి ఇస్తే వైస్ చైర్ పర్సన్ పదవి ఎక్కువ కౌన్సిలర్లుగా గెలుపొందిన లంబాడా సామాజిక వర్గానికి ఇవ్వవలసి ఉండగా మరిపెడ మున్సిపాలిటీలో దానికి విరుద్ధంగా ఒకే వర్గానికి రెండు పదవులు కట్టబెట్టడం ఎంత వరకు సమంజసమని అన్నారు. దీని వెనక సూత్రధారి ఎవరు ఉన్నారో అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి, మంత్రులకు, ఎంపీలకు, ఎమ్మెల్యేలకు సూటిగా అడుగుతున్నా.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కీలక పాత్ర పోషించిన ప్రజలు లంబాడి ప్రజలు కాదా అప్పుడే మరిచిపోయారా అని అన్నారు. గత ప్రభుత్వం కూడా ఇదే విధంగా కులాల మధ్య నాయకుల మధ్య అనేక రకాల బాధలు పెట్టి చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు లేక చాలా ఇబ్బందులు పడుతూ ఈ ప్రభుత్వం వద్దురా నాయన అని చెప్పి కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి రావడానికి కీలక పాత్ర పోషించారన్నారు. రెండు లక్షలు రుణమాఫీ చేస్తాం, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం అంటూ నోటికీ ఏది వస్తే అది హామీలు ఇచ్చుకుంటూ గద్దె ఎక్కికారు. ప్రస్తుతం గద్దె మీద కూర్చొని ఎస్టీ, ఎస్సి, బీసీ, మైనార్టీలను మరిచిపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి మరిపెడ మున్సిపాలిటీలో ఏం జరిగిందో పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి వైస్ చైర్మన్ పదవి లంబాడి సామాజిక వర్గానికి ఇచ్చేలా గిరిజన జాతి పక్షాన కోరుతున్నట్లు ఆయన తెలిపారు. లంబాడా సామాజిక వర్గానికి వైస్ చైర్మన్ పదవి ఇస్తే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ఇతర విషయాలలో ఎస్టీ, ఎస్సీ, బీస, మైనార్టీలకు పూర్తిస్థాయిలో అందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, దాని ద్వారా ఈ ప్రజానీకం కొంతవరకు అయినా ప్రభుత్వ పథకాలు అందుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వానికి నిజంగా గిరిజన లంబాడి జాతి మీద ప్రేమ, అభిమానాలు ఉంటే లంబాడి సామాజిక వర్గానికి మరిపెడ మున్సిపాలిటీలో వైస్ చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించాలని కోరారు. లేనియెడల జరగబోయే పరిణామాలకు మీరే కారకులు అవుతారని, లంబాడి ప్రజలు ఎవరికైనా మాట ఇస్తే ప్రాణాలు పోయినా సరే వెనుకకు తిరగరని అన్నారు. ఎస్ టి, ఎస్ సి, బి సి, మైనార్టీ ప్రజలు కేవలం పార్టీల జెండాలు మోయటానికే పనికొస్తారా పదవులు చేయటానికి పనికిరారా, వారికి ఆశలు ఉండవా అని అన్నారు. అదే విధంగా మరిపెడ మున్సిపాలిటీలో కౌన్సిలర్లుగా జనరల్ స్థానంలో బీసీ వారికి అవకాశం ఇవ్వాలి మొత్తం 15 మంది కౌన్సిలర్లు ఉంటే ఒక్క కౌన్సిలర్ అవకాశం కూడా బీసీ కులానికి ఇవ్వకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. బీసీలు కనీసం జనరల్ స్థానంలోనైనా కౌన్సిలర్లుగా పోటీ చేసే అవకాశం కల్పించకపోవడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పూర్తిస్థాయిలో విచారణ జరిపించి వైస్ చైర్మన్ పదవి లంబాడి సామాజిక వర్గ నికి ఇవ్వాలని లేనియెడల సంఘం ఆధ్వర్యంలో అన్ని కులాలను కలుపుకొని పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన చెచరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్యా సుకా నాయక్, జరుపుల వస్త్రం నాయక్, భూక్య టిక్య నాయక్, భూక్య బద్రునాయక్, భూక్య రవి నాయక్, పాపా నాయక్, శంకర్ నాయక్, కిషన్ నాయక్, మల్లి నాయక్, జామ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరం నియోజకవర్గ ఇన్చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి,

ప్రజాదర్బార్,కుత్బుల్లాపూర్, మార్చి,22,కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, 128 డివిజన్ చింతల్ పరిధికి చెందిన చంద్రనగర్ వాసులు పి. నాగేష్, బి. అశోక్ గౌడ్, అలాగే మల్లంపేట్‌కు చెందిన సి. అంజు అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వీరు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించారు. వారి విజ్ఞప్తికి వెంటనే స్పందించిన హన్మంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో సీఎం సహాయనిధి ఎల్ ఓ సి ద్వారా సి. అంజుకు రూ. 2,75,000, సీఎంఆర్ఎఫ్ ద్వారా పి. నాగేష్‌కు రూ. 60,000, బి. అశోక్ గౌడ్‌కు రూ. 22,500 ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. ఈ మంజూరు పత్రాలను బాచుపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో, పలువురు కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా. అవిజె జేమ్స్, బండి శ్యామ్ గౌడ్, సిద్దనోల సంజీవ రెడ్డి, పండరి రావు, మైసిగారి శ్రీనివాస్, కప్ప సుబ్బా రెడ్డి, గణేష్, కొలన్ జీవన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, అక్కినబోయిన సాధు యాదవ్, భాస్కర్ రెడ్డి, అదిరెడ్డి, శ్రీనివాస్ ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భావి భారత ప్రగతికి రథసారధులు మీరే...

## కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య యాదవ్.



కొత్తూరు, మార్చి 22 (ప్రజా దర్బార్): కరాటే విద్యా,చదువులలో రాణించి ఉన్నతమైన ఉద్యోగాలు పొంది భావి భారత ప్రగతికి రథసారదూలగా మీరు నిలవాలని కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య యాదవ్ ఆకాంక్షిచారు. ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఆదివారం కొత్తూరు మున్సిపల్ కమిషనర్ బాలాజీ ఆధ్వర్యంలో విద్యార్థులు, నాయకులు 2 కె రన్ నిర్వాంచారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్ పర్సన్ లావణ్య యాదవ్ మాట్లాడుతూ నేటి సమాజంలో అసంఘిక కార్యకలాపాలు పెరిగిపోయాయని అందుకు గాను ప్రతి ఒక్కరు ఆత్మ రక్షణ కోసం కరాటే విద్యను నేర్చుకోవాలని ఆమె సూచించారు. ప్రధానంగా యువత డ్రగ్స్ మహమ్మారీ బారిన పడి వారి ఉజ్వలమైన భవిష్యత్తును కాలరాసుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కరాటే విద్యా తోపాటు చదువులలో రాణించి తల్లిదండ్రులకు, రాష్ట్రానికి, చదువుకున్న పాఠశాలకు కీర్తి, ప్రతిష్టలు తేవాలని ఆమె కోరారు. సండే, ఫండే లో భాగంగా కరాటే విద్యార్థులు చేసిన విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కరాటే శిక్షకులు శివ కృష్ణ, నర్సింహా లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్, సోమ్లా నాయక్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షులు జండాగూడెం సుదర్శన్ గౌడ్, వీరమోని దేవేందర్ ముదిరాజ్,పీర్లగూడెం గోపాల్ గౌడ్, తేజ తోపాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాకుల భావ్సంగ్ మహారాజ్ క్షేత్రం నుండి విడుదల

మరిపెడ ప్రజా దర్బార్ మార్చి 22:- మరిపెడ మాకుల తండాలోని భావ్ సింగ్ మహారాజ్ మ్యారామా భవానీ క్షేత్రంలో గోర్ బంజారా సమాజంపై జరుగుతున్న వివక్షపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ వంటి ఉమ్మడి జిల్లాలకు చెందిన గోర్ బంజారా సమాజానికి ఈ క్షేత్రం ఆధ్యాత్మికంగా, చారిత్రకంగా ఎంతో ప్రాముఖ్యత కలిగినది. అయినప్పటికీ, ఇటీవలి కాలంలో ఈ క్షేత్రంలో గోర్ బంజారాల సంప్రదాయాలను విస్మరించడం, ముఖ్యంగా భోగ్ కార్యక్రమం అమ్మవారి నైవేద్య సమర్పణ వంటి ఆనవాళ్లను నిర్లక్ష్యం చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని భక్తులు పేర్కొన్నారు. 09-04-2025న ప్రముఖుల సమక్షంలో మ్యారామా భవానీ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించబడిన విషయం తెలిసిందే. ఆ ప్రతిష్ఠకు సంబంధించిన మొదటి వార్షికోత్సవం 09-04-2026న పూర్తి కానున్న నేపథ్యంలో, సంప్రదాయబద్ధంగా ఉత్సవాలను నిర్వహించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఆలయ అధికారులు విడుదల చేసిన కరపత్రంలో ఎటువంటి ప్రస్తావన లేకపోవడం గోర్ బంజారా సమాజాన్ని అవమానపరిచే చర్యగా భావిస్తున్నారు. అలాగే, భావ్ సింగ్ మహారాజ్ పేరుతో నిర్మించబడిన ఈ క్షేత్రం ప్రస్తుతం కేవలం వెంకటేశ్వర స్వామి దేవాలయంగా మారుస్తూ, అసలు గుర్తింపును తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని భక్తులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా గోర్ బంజారా భక్తులు క్రింది డిమాండ్లు వెల్లడించారు గోర్ బంజారా సమాజంపై జరుగుతున్న వివక్షను వెంటనే నిలిపివేయాలి భోగ్ కార్యక్రమం బంజారాల బావా లచే, నైవేద్య సమర్పణ వంటి సంప్రదాయాలను వింతి లాంటి కార్య క్రమాలు పునరుద్ధరించాలి మ్యారామా భవానీ అమ్మవారి మొదటి వార్షిక ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి భావ్ సింగ్ మహారాజ్ క్షేత్రం




అసలు గుర్తింపును యథాతథంగా కొనసాగించాలి ఆలయ నిర్వహణలో గోర్ బంజారాలకు ప్రాధాన్యత కల్పించాలి భావ్ సింగ్ మహారాజ్ వెంకటేశ్వర స్వామి దేవాలయం మ్యారామా భవానీ ఆలయాలలో గోర్ బంజారా పూజారులను నియమించాలి ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే, గోర్ బంజారా సమాజం పెద్ద స్థాయిలో ఆందోళనలు చేపట్టడమే కాకుండా చట్టపరమైన చర్యలు కూడా ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్, బావోజీల సంఘం జిల్లా నాయకులు రాజు ఆంగోత్ , బాలా బోడా , వస్యా లునావత్, రాంజ గుగులోత్,సీతారాం బానోత్, లంబాడీల ఐక్య వేదిక నియోజక వర్గ ఇంచార్జీ ప్రవీణ్ నాయక్, లంబాడీల యువజన విభాగం రాష్ట్ర నాయకులు భూక్య గోపి నాయక్, బీజేపీ జిల్లా నాయకులు సుధాకర్ నాయక్, బానోతు వెంకన్న, సురేష్ నాయక్, బోడ రమేష్ నాయక్ , లంబాడీల ఐక్య వేదిక మరిపెడ మండల కార్యదర్శి రామ రావు , మండల కన్వీనర్ భూక్యా రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

జహీరాబాద్ మార్చ్ 22 (ప్రజాదర్బార్)జహీరాబాద్ పాత ఆర్టీవో చెక్ పోస్ట్ నుండి బీదర్ వెళ్లే ప్రధాన రహదారిపై ఆదివారం గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన జహీరాబాద్ టోన్ ఎస్సై వినయ్ కుమార్ కథన ప్రకారం ఆదివారం నాడు జహీరాబాద్ బిదర్ ప్రధాన రహదారిలొ ఉదయం పోలీసులు పెట్రోల్లింగ్ నిర్వహిస్తున్న సమయంలో రైల్వే గేటుకు సమీపంలో ప్రమాదం జరిగిందన్నారు. బీదర్ వైపు నుండి జహీరాబాద్ వైపు నడుచు కుంటూ వస్తున్న ఒక వ్యక్తిని వెనుక నుండి వచ్చిన ఏదో ఒక గుర్తు తెలియని వాహనం బలంగా ఢీ కొట్టిందన్నారు. డికొనడంతో ఆ వ్యక్తి తల చిద్రమై, తీవ్ర గాయాలతో అక్కడి కక్కడే ప్రాణం పోయిందన్నారు. సమాచారం అందుకున్న జహీరాబాద్ టౌన్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని అంబులెన్స్ ద్వారా జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వ్యక్తి మృత దేహాన్ని మర్చురిలో భద్ర పరిచరన్నారు. మృతుని ఆనవాళ్లు వయస్సు సుమారు(30) నుండి (35) సంవత్సరాలు ఎత్తు 5'5 అడుగులు. దుస్తులు బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్, వైట్ కలర్ షర్టు, ధరించి ఉ




న్నాడు, ఇతర గుర్తులు కుడి చేతికి ఎరుపు మరియు కాషాయం రంగు దారాలు ఉన్నాయి అన్నారు .ఈ ఘటనపై జహీరాబాద్ టౌన్ యస్ ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటించారు. మృతునికి సంబంధించిన వివరాలు తెలిసిన వారు జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలనన్నారు.

# సింగూర్ తీరాన 'మద్యం' ఏరులు: ఇష్టారాజ్యంగా బెల్ట్ షాపులు!

**- అధికారుల మౌనం...అనుమానాలెన్నో?-ఊరూరా బెల్టు మద్యం చిచ్చు - ల్లెల్లో వెలుస్తున్న అక్రమ బెల్టు షాపులు- మామూళ్ల మత్తులో అధికారులు**

పుల్కల్,మార్చి18(ప్రజాదర్బార్)పుల్కల్ మండలంలో బెల్టు షాపుల వద్ద మద్యం విక్రయాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్నాయి. ముఖ్యంగా పర్యాటక ప్రాంతమైన సింగూర్ ప్రాజెక్టు పరిసరాల్లో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ దందాను అరికట్టాల్సిన అధికారులు మాత్రం 'కన్నెత్తి' కూడా చూడటం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ప్రాజెక్టు వద్ద విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. సింగూర్ ప్రాజెక్టును సందర్శించే పర్యాటకుల సంఖ్యను ఆసరాగా చేసుకుని, ప్రధాన రహదారుల పక్కన మరియు హోటళ్ల ముసుగులో కల్తీ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. పర్యాటక ప్రాంతం కాస్తా మద్యం ప్రియులకు అడ్డాగా మారుతోంది. దీనివల్ల కుటుంబాలతో వచ్చే పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

బెల్టు షాపుల్లో కల్తీ మద్యం

గ్రామాల్లోనూ అదే పరిస్థితి

మండలంలోని వివిధ గ్రామాల్లో గల్లీకో బెల్ట్ షాపు వెలిసింది. దీన్ని ఆసరా చేసుకొని కల్తీ మద్యం విక్రాలు కూడా జరుగుతున్నట్లు మద్యం ప్రియులు వాపోతున్నారు. నిబంధనల ప్రకారం వైన్ షాపుల్లో మాత్రమే మద్యం అమ్మాలి, కానీ ఇక్కడ కిరాణా షాపులు, హోటళ్లు కూడా మినీ బార్లను తలపిస్తున్నాయి. ఎంఆర్‌పి (వీ్రా) ధరల కంటే రూ. 20 నుండి రూ. 50 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. ఊరూరా మద్యం



అందుబాటులోకి రావడంతో యువత మరియు కూలీలు మద్యానికి బానిసలవుతున్నారు. ఈ అధిక ధరల్లో సంబంధిత అధికారులకు కూడా వాటాలు అందుతున్నట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అందుకే మందు ఏ షాపులో అయినా దొరుకుతుందని ప్రజలు అంటున్నారు. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు గానీ, స్థానిక పోలీసులు గానీ పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల అండదండలతోనే ఈ అక్రమ విక్రయాలు సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తనిఖీల పేరుతో హడావుడి చేసే అధికారులు, క్షేత్రస్థాయిలో బెల్ట్ షాపుల జోలికి వెళ్లడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలి. సింగూర్ ప్రాజెక్టు వద్ద పర్యాటక శోభను దెబ్బతీస్తున్న అక్రమ మద్యం దందాను అరికట్టాలి మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎన్నికల హామీలకు కట్టుబడి -- స్వంత నిధులతో సీసీ రోడ్డు ప్రారంభం...

చేవెళ్ల, మార్చి 22(ప్రజాదర్బార్ ):మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతామని దామరగిద్ద మాజీ సర్పంచ్, సర్పంచుల సంఘం రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్త తెలిపారు. ఆదివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో రామాలయం ముందు స్వంత నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు తాళ్లపల్లి నర్సింలు, మంగలి కల్యాణి యాదగిరి, మద్దెల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్త తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుసూదన్ గుప్త మాట్లాడుతూ వార్డు అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజలు నమ్మకంతో ఇచ్చిన మద్దతును నిలబెట్టుకుంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో



ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి చూపిస్తామని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ సమతా వెంకట్ రెడ్డి సహకారంతో వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

## - సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాములు -

## పటాన్ చెరు నుండి బీరంగూడ కమాన్ వరకు బైక్ ర్యాలీ

పటాన్ చెరు, మార్చి 22, (ప్రజాదర్బార్): భగత్ సింగ్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయడంతో పాటు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కా రాములు అన్నారు. భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని శ్రామిక్ భవన్ నుంచి బీరంగూడ కమాన్ వరకు తలపెట్టిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చుక్కారాములు మాట్లాడుతూ భగత్ సింగ్ తన 23 సంవత్సరాల కాలంలోనే దేశ స్వాతంత్రం కోసం పోరాడిన దీరుడని గుర్తు చేశారు. 1907 సంవత్సరంలో జన్మించి, 1931 మార్చి 23న ఉరి తీయబడ్డాడన్నారు. అప్పట్లో మన దేశానికి వ్యాపారం చేసుకోవడానికి బ్రిటిష్ వాడు వచ్చి, మన దేశాన్ని పరిపాలిస్తున్న క్రమంలో తన చిన్నతనంలోనే బ్రిటిష్ వాడు చేస్తున్న పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడాడని గుర్తు చేశారు. ప్రజా భద్రత చట్టం, పారిశ్రామిక వ్యవహారాల చట్టాలు రెండు ఆనాడు ప్రజా ఉద్యమాలను అణిచివేయడానికి వచ్చాయని, వాటికి నిరసనగా భగత్ సింగ్ పార్లమెంటులో పొగబాంబు విసిరాడన్నారు. పొగ బాంబు వేసాక తమ భావాలను ప్రజానీకానికి చెప్పడం కోసం, ఇంక్విలాబ్ జిందాబాద్ అన్న నినాదంతో దొరికిపోయాడని చెప్పారు.




ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య ఏ మాణిక్యం, సిపిఎం పార్టీ పటాన్ చెరు డివిజన్ కమిటీ కార్యదర్శి బి నాగేశ్వరరావు, ఎండి వాజిద్ అలీ, పి పాండురంగారెడ్డి, బి పెంటయ్య, జి జార్జ్,బి. అర్జున్ సత్తిబాబు ఎస్ సురేష్ కుమార్, జే పోచయ్య, జయరాం, కరెంట్ రాములు,యాక రామచంద్రమూర్తి, సురేష్, కోనయ్య గారి వెంకటరామిరెడ్డి, నరసింహారెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



మరిపెడ ప్రజాదర్బార్ మార్చి 22:- మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం మూల మర్రి తండా గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 11 లక్షల నిధులతో గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం అంగన్వాడి కేంద్రం నుంచి గ్రామ దేవత ముత్యాలమ్మ గుడి వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ భూక్య జానకి రాములు నాయక్ గ్రామ నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నా లక్ష్యమని గ్రామాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దడమే కాక మా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించామని గ్రామ ప్రజలందరూ సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ కే.అజయ్ కుమార్ , ఉపసర్పంచ్ భూక్యా కిషన్ వార్డ్ నెంబర్లు భూక్యా హరిసింగ్, భూక్యా సునీత, వంకుడోత్ నాగు, తేజవత్ శంకర్, దారావత్ సోమని తండా పెద్దలు నాయకులు వంకుడోత్ బిచ్చ, భూక్యా బిచ్చ భూక్యా వెంకన్న, భీముడు,తేజవత్ భరత్, సీత్యా, భాష్య పాపా, రాములు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగపూర్లో శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం



జైనూర్,ఉట్నూర్, ప్రజాదర్బార్ న్యూస్,మార్చ్ 22: ఉట్నూర్ మండలంలోని నాగపూర్ గ్రామంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు జైనూర్ మార్కెట్ కమిటి చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ రావ్, వైస్ చైర్మన్ బోనోత్ జైవంత్ రావ్ ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ రావ్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ నిర్ణయించిన రూ.5875 మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మధ్యవర్తుల మోసాలకు గురికాకుండా, నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటలను విక్రయించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమురం విఠల్ రావు,రాథోడ్ శేషారావు,పెందూర్ ప్రకాష్, జిల్లా నాయకులు జుగాదిరావు,ఫీల్డ్ ఆఫీసర్ జగన్,ప్రజా మిత్ర కోఆర్డినేటర్లు,ఫీల్డ్ అధికారులు,సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## జైనూర్ ఆంజనేయస్వామి ఆలయంలో భక్తి పారవశ్యం



జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్: మార్చ్ 22: జైనూర్ మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయం ఆదివారం భక్తి సంద్రంగా మారింది. ఆలయంలో 11 రోజుల పాటు నిర్వహించనున్న మాల దీక్షలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్ మండలాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆంజనేయస్వామి మాల దీక్షలను భక్తి శ్రద్ధలతో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు పండిత్ కులకర్ణి మహారాజ్ భక్తులకు మాలలు ధరింపజేసి ప్రత్యేక పూజలు నిర్వహించి దీక్షలకు శ్రీకారం చుట్టారు. దీక్ష స్వీకరించిన భక్తులు 11 రోజులపాటు నియమ నిష్ఠలతో పూజలు నిర్వహిస్తూ ఆంజనేయ స్వామి కృప పొందాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అరుణి హాస్పిటల్ ఆధ్యాత్మిక కుటుంభం వారిచే రాయితీ హెల్త్ కార్డులు పంపిణీ

జగిత్యాల,మార్చి22,(ప్రజాదర్బార్)జగిత్యాల పట్టణములోని అరుణి హాస్పిటల్ లో జగిత్యాల శాసన సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంని ప్రాంభించారు జగిత్యాల పట్టణ ఆధ్యాత్మిక ఆర్య వైశ్య కుటుంభం ,అరుణి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో పట్టణంలో ని ప్రజలకు వారి హాస్పిటల్ కి వచ్చే వారికి ఆరోగ్య కార్డులను జగిత్యాల శాసన సభ్యులు చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ కార్డ్ ను వినియోగించుకొనున్న వారు హాస్పిటల్ లోని సేవలకు రాయితీ ఇవ్వనున్నట్టు హసుపత్రి యాజమాన్యం తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలిశ్రీ నివాస్, ఆసుపత్రి డాక్టర్లుడా.నరేష్,డా.పవన్,డా.హరిత,డా యం సాని మనోజ్ఞ ఆధ్యాత్మిక కుటుంభం సభ్యులు మహంకాళి రాజన్న, మాజీ కౌన్సిలర్ బోడ్ల జగదీష్, సుర శ్రీనివాస్, కృష్ణ,బోనగిరి వాసు, అర్వపెల్లి రాజేందర్, యంసాని శ్రీనివాస్,గంప రాములు, బాశెట్టి ప్రభాకర్, నూనె కుమార్, రాయించ హరీష్ పాలుగొన్నారు

## సిర్పూర్ (యు)లో నూతన సభ్యులకు శిక్షణా తరగతులు

సిర్పూర్ (యు), ప్రజాదర్బార్ న్యూస్ మార్చి 22మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు ఆదివారం మొదటి విడత శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కృష్ణారావు, మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) ప్రమోద్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ పరిపాలనలో వార్డు సభ్యులు అత్యంత కీలకమని, గ్రామ వికాసంలో వారి పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. వార్డుల్లో నెలకొన్న పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాల వంటి సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి గ్రామ సభల ద్వారా కృషి చేయాలని సూచించారు. పంచాయతీ రాజ్ చట్టం-2018 పై పూర్తి అవగాహన కలిగి ఉండటం ద్వారానే గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించవచ్చని తెలిపారు. అనంతరం శిక్షకులు (టీఓటీలు) సతీష్ రావు, రాజ్ కుమార్, ప్రేమ్ సింగ్, ప్రశాంత్లు సభ్యులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా గ్రామ సభల



నిర్వహణ, సాధారణ సర్వసభ్య సమావేశాల జనరల్ బాడీ ప్రాముఖ్యత, తీర్మానాల నమోదు మరియు నిధుల వినియోగంపై వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడంలో వార్డు సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ప్రశాంతంగా ముగిసిన పిపిటి ప్రవేశపరీక్ష



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మార్చి 22 (ప్రజా దర్బార్) పేద గ్రామీణ విద్యార్థులకు రెసిడెన్షియల్ పద్ధతిలో నాణ్యమైన ఉచిత శాస్త్రీయ విద్య అందించేందుకు ఏర్పాటు చేసిన పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ కూకట్ పల్లి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలల్లో ఏటా 6 మరియు 8 వ తరగతులలో అడ్మిషన్లకు నిర్వహించే ప్రవేశ పరీక్ష జిల్లా కేంద్రం లో సజావుగా ముగిసింది. పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యం శ్రీధర్ శర్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన ఉచిత శాస్త్రీయ విద్య అందించేందుకు 2012 లో ఏర్పాటు చేసిన పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ 2016 నుండి ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులకు అడ్మిషన్లు కేటాయిస్తూ ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడానికి చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. 5 మరియు 7 వ తరగతి పూర్తి చేయబోతున్న విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించి మెరిట్ ఆధారంగా 6,8 తరగతుల్లో ప్రవేశాలు కల్పించి ఉచిత విద్య అందిస్తున్నారు. జిల్లాలో 36 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రంలో జిల్లా ఉపాధ్యక్షుడు సి.తిరుపతయ్య ప్రశ్నా పత్రాలను సీల్ తీసి రిలీజ్ చేయగా నాగర్ కర్నూల్ మండల ప్రధాన కార్యదర్శి జి.బాల్ రాజ్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ట్రస్ట్ వాలంటీర్స్ మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలపై అవగాహన లేని అసమర్ధ ప్రభుత్వం

### రైతులను నిలువునా ముంచుతున్న ప్రభుత్వం- మూడు పంటల రైతు భరోసా ఎగవేత

### సునీత రెడ్డి పోరాటంతో గణపురం ఆయకట్టు రైతులకు శీ. 3 నీరు విడుదల

మెదక్ ప్రతినిధి,మార్చి 22: ( ప్రజా దర్బార్) నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పోరాటంతోనే ఘనపూర్ ఆయకట్టు రైతులకు 0.3 నీటి నీ విడుదల చేయడం జరుగుతుందని బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, మాజీ జెడ్పిటిసి సభ్యులు పాశం శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. ఆదివారం నాడు మండల కేంద్రమైన కొల్చారంలో గౌరీ శంకర్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రజలను మభ్యపెట్టి 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన ప్రభుత్వం ఇచ్చిన హామీలకు పొంతన లేకుండా పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలకు ప్రణాళిక లేకుండా, అవగాహన లేకుండా హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చని దద్దమ్మ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. రైతులకు గతంలో 30 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వం దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో పూర్తిస్థాయి రుణమాఫీకి 48 వేల కోట్లు అవసరమని ప్రభుత్వంలోకి రాగానే పూర్తిస్థాయి రుణమాఫీ చేస్తామని రైతులకు చెప్పిన ప్రభుత్వం కేవలం 28 వేల కోట్ల రూపాయలు మాత్రమే రెండు విడతలలో రుణమాఫీ చేశారు. మిగతా రైతులను తుంగలో తొక్కి వేశారని అన్నారు. రైతు భరోసాను మూడు పంటలకు ఎగవేత చేసిన అసమర్ధ ప్రభుత్వం అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో రైతులకు మొండి చేయి చూపించిన ప్రభుత్వం అన్నారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న ప్రభుత్వంలో అన్నీ కోతలే రైతుకు కరెంటు కోత, మహిళలకు 2500 ఎగవేత, కళ్యాణ లక్ష్మికి తులం బంగారం ఎగవేత, పెన్షన్ల మాట ఎత్తని దద్దమ్మ ప్రభుత్వం. యూరియా కోసం రోడ్ ఎక్కుతున్న అన్నదాతలు పనికిమాలిన యాపులు పెట్టి



రైతులను గోసపెడుతున్న అసమర్ధ ప్రభుత్వమని మండిపడ్డారు. బోనస్ పేరిట సన్న వరి పండించే రైతులను నిలువునా ముంచుతున్న ప్రభుత్వం ఒక పంటకు మాత్రమే బోనస్ చెల్లించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పోరాటంతోనే ఘనపూర్ ఆయకట్ట రైతులకు సాగునీరు విడుదల చేయడం జరుగుతుందని ఈ నీరు విడుదలతో లక్ష ఎకరాలకు నీరు పారుతుందని దీంతో రైతులు వేసిన పంట చేతికి వస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతుల తరఫున ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు స్వామి, వినోద్,నరేందర్ రెడ్డి, ముత్యం గారి సంతోష్ కుమార్, అరిగే రమేష్ కుమార్, చిట్యాల యాదయ్య, కరెంటు రాజా గౌడ్, వేమారెడ్డి, సాయిని సిద్ధిరాములు, కన్నెబోయిన రమేష్, మహేష్, ఊశయ్య, ఆసన్న గారి కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌కు ఘన సన్మానం



అశ్వారావుపేట మార్చి 22 ప్రజా దర్బార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ రమేష్, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్‌లను లయన్స్ క్లబ్ అశ్వారావుపేట ఆధ్వర్యంలో వారి నివాసంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. చైర్మన్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, వాటికి తమవంతు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. లయన్స్ క్లబ్‌కు స్థలం కేటాయిం చాలని సభ్యులు కోరగా, దీనిపై చైర్మన్ సానుకూలంగా స్పందించా రు. కార్యక్రమంలో సీనియర్ సభ్యులు కోటగిరి మోహన్ రావు, జల్లిపల్లి కొండ, తాడేపల్లి రవి, సుబ్బారావు, కొట్టూరు చలపతిరావు, సీమకుర్తి వెంకటేశ్వరరావు, దోభగుంట్ల దుర్గారావు, మేడవరపు శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు, ఎనగంటి ప్రవీణ్ కుమార్, లయన్స్ క్లబ్ కార్యదర్శి బలమూరి సూర్యరావు తదితరులు పాల్గొన్నారు.

## న్యూలాండ్ పరిశ్రమలో జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు



జిన్నారం, మార్చి 21,(ప్రజాదర్బార్): గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతాపల్లిలోని న్యూలాండ్ లేబొరేటరీస్ లిమిటెడ్ పరిశ్రమలో జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జి. నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరయ్యారు."భద్రతను పెంపొందించేందుకు ప్రజలను నిమగ్నం చేయడం, అవగాహన కల్పించడం, సాధికారత కల్పించడం" అనే థీమ్‌తో ఈ ఏడాది వేడుకలు నిర్వహించారు. భద్రతా జెండా ఎగురవేతతో కార్యక్రమం ప్రారంభమయ్యాయి. ఉద్యోగులు భద్రతా ప్రతిజ్ఞ చేశారు. భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికుల కోసం పలు అవగాహన కార్యక్రమాలు, పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ముగింపు కార్యక్రమంలో భద్రతా పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఉద్యోగుల్లో భద్రతా చైతన్యాన్ని మరింత పెంపొందించే దిశగా సంస్థ నిబద్ధత వ్యక్తం చేస్తూ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు రాజా జగన్నాథ్, రమేష్ బాబు, అనిల్ కుమార్, సూర్య భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దేవాలయం లో ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల, మార్చి22, (ప్రజాదర్బార్) జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య దనవంతరి దేవాలయం లో ఘనంగా పల్లకి సేవ నిర్వహించారు 2026 మార్చి 22 ఆదివారం (భానువాసరే) ఫాల్గుణ మాసం శుక్ల పక్షం చవితి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకంకూడా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీహరి సూర్య భగవానుని విశిష్టత ను వివరిస్తూ ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. .ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము,ఆయుష్మాను భవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. ఈ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు తదుపరి విచ్చేసినటు వంటి భక్తులకు అమ్మత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేసారి తదనంతరం కొందరు భక్తులు సూర్య భగవానునికి ముడుపులు కట్టారు యిట్టి కార్యక్రమములో ఫౌండర్ చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, మేనేజింగ్ ట్రస్టీ గట్టు రాజేందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్,సహాయ కోశాధికారి గోపి, పెద్ది శ్రీనివాస్,చెన్నూరి శ్రీధర్, నాగేశ్వర్, సిరిపురం గోపి , అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## గో ఆదారిత ఉత్పత్తులు, పంచ గవ్యాలు, మిద్దె తోటలపై అవగాహన

అల్వాల్, మార్చి 22 (ప్రజాదర్బార్): అల్వాల్ పట్టణ పరిధిలోని సర్వేశ్వరుని గుట్టలో ఉన్న సర్వేశ్వరాలయంలో ఆదివారం గో ఆధారిత ఉత్పత్తులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గోసేవ శిక్షణ వర్గ్ సికింద్రాబాద్ పార్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గో ఆధారిత ఉత్పత్తులను తయారు చేసే విధానం, ఇంట్లో పంచగవ్యాల వినియోగం, టెర్రస్ గార్డెనింగ్‌పై విశేషంగా అవగాహన కల్పించారు. ప్రకృతి ఆధారిత జీవన విధానాన్ని అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. గో ఉత్పత్తులు వ్యవసాయం, ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణలో ముఖ్యపాత్ర పోషిస్తాయని వివరించారు. కార్యక్రమంలో గుమ్మడవెల్లి శ్రీనివాస్ (పంచగవ్య చికిత్సలు), యతేంద్ర (గో ఆధారిత ఉత్పత్తుల), మనోజ్ (మిద్దె తోటలు), నక్క రాజేష్, శివాజీ, అంజనేయులు, లక్ష్మీనారాయణ, కామేష్, నవీన్, రామకృష్ణ, మహేష్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ గారడీపై బీఆర్ఎస్ విమర్శలు




జన్నారం, మార్చి 22 (ప్రజాదర్బార్) రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు అన్యాయం చేసేలా ఉందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రాజారామ్ రెడ్డి విమర్శించారు. ఆదివారం జన్నారంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్‌లో సరైన కేటాయింపులు లేకపోవడం నిరాశకరమన్నారు. మహిళలకు నెలకు2,500 అందిస్తామని చెప్పి ప్రస్తావించకపోవడం, రైతులకు15,000 రైతు భరోసా అంశాన్ని విస్మరించడం ప్రభుత్వ వైఫల్యంగా అభివర్ణించారు. మూడో బడ్జెట్‌లో కూడా ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించకపోవడం ప్రజలను మభ్యపెట్టడమేనన్నారు. 'అభయహస్తం' మేనిఫెస్టోను అతిపెద్ద మోసంగా పేర్కొన్నారు. బడ్జెట్ కేవలం కుంభకోణాలకు దారి తీసే అవకాశముందని ఆరోపించిన ఆయన, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని గమనిస్తున్నారని, భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సిటిమల భరత్, మున్వర్ అలీ ఖాన్, చెటుపల్లి సత్యం, బాణావత్ రాములు నాయక్, ఫజల్ ఖాన్, వొల్లాల నర్సా గౌడ్, బందెల ప్రేమ్ సాగర్, రవి, మల్లేష్, ఇప్ప రాకేష్, దాసరి శ్రీనివాస్, దుర్గం లక్ష్మణ్, శ్రీధర్ రావు, జునుగురు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దేవాలయ అభివృద్ధి కమిటీ ఎన్నిక



చౌటుప్పల్ మార్చ్ 22 (ప్రజా దర్బార్ ) చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేనుక ఎల్లమ్మ ముత్యాలమ్మ అమ్మవార్ల దేవాలయం అభివృద్ధి కమిటీ ని ఈ రోజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు గా ఊదరి వెంకటేష్ మహాజన్, ఎర్ర భుజంగం, బద్రి గాలయ్య, లందగిరి వెంకటేశం, అధ్యక్షులు గా ఊదరి భూపాల్, ఉపాధ్యక్షులు గా కడుపు ఉపేందర్, వంగూరి నవీన్, ఎర్ర శ్రవణ్, లందగిరి పవణ్ కళ్యాణ్, సుక్క ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి గా బద్రి బాలకృష్ణ, కోశాధికారి గా ఎర్ర శివాజీ, కార్యదర్శులు గా కడుపు శ్రీకాంత్, ఎర్ర శ్రవణ్, లందగిరి కిరణ్, కడుపు నరేశ్, ఊదరి అంజయ్య లతో పాటు మరో 12 మందిని కమిటీ సభ్యులు గా, 11మందిని గౌరవ సలహాదారులుగా ఎన్నుకోవడం జరిగింది.

## భారతీయ జనతా పార్టీలో చేరికలు

అల్వాల్, మార్చి 22 (ప్రజాదర్బార్) : మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ సమక్షంలో వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పలువురు నాయకులు, కార్యకర్తలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేపీ జనరల్ సెక్రెటరీ చింతల మాణిక్య రెడ్డి, శ్రీనివాస్ వర్మ, సూర్య ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. ఉప్పల్, కాప్రా డివిజన్‌కు చెందిన బి. విజయ్ కుమార్ (2018లో ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి), అఖిల్ మెసాలా, వివేక్ ద్యావర్‌శెట్టి పార్టీలో చేరగా, అల్వాల్ బీహెచ్‌ఈఎల్ కాలనీ 134 డివిజన్ నుంచి మురళి మోహన్ యాదవ్, శ్రీనివాస్, రమణ, నరేందర్, చారి, వెంకట నారాయణ, ప్రదీప్ తదితరులు టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే మందుల సామెల్ ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండించిన నత్తి మైసయ్య

### - నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన అంబేద్కర్ ఆశయ సాధన సభ్యులు



మేడిపల్లి,మార్చి22(ప్రజా దర్బార్) : తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మందుల సామెల్ ఇంటిపై బిజెపి నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసనగా అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 370వ ఆదివారం జ్ఞానమాల సమర్పించారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ ఎవరి మనోభావాలు అయినా దెబ్బ తింటే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి నిరసన కార్యక్రమాలు నిర్వహించాలి కానీ ఇంటిపై టమోటాలు కోడిగుడ్లతో దాడి చేయడం మహిళలను భయభ్రాంతులకు గురి చేయడం బిజెపి నేతల పనికిమాలిన చర్య అని నత్తి మైసయ్య మండిపడ్డారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడంలో పోలీసు యంత్రాంగం విఫలమైందని, తక్షణమే దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ ఈ ఘటనపై తక్షణమే స్పందించాలని, బిజెపి నాయకులపై పార్టీ పరంగా చర్యలు తీసుకొని తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని నత్తి మైసయ్య అన్నారు. అదేవిధంగా గరికపాటి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన మాటలు తీవ్ర అభ్యంతరకరమని తక్షణమే ఆయన తన మాటలు వెనక్కి తీసుకోవాలని నత్తి మైసయ్య గరికపాటిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటుకల రవీందర్, రాపోలు శ్రీరాములు, బోడుప్పల్ అరుంధతి మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గురుకుల యాకయ్య, పీఎం దాసు, యేసు రాజు, సాయి బండారి, ఏ రాజేష్, జై భీమ్ అజయ్,గరుగుల స్వర్ణరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజల పక్షాన

# పోరాడే పార్టీ సిపిఎం పార్టీ

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్. -పోరాటాలకు ఆకర్షితులై కవిత కాలనీ టిఆర్ఎస్ శ్రేణులు సిపిఎం పార్టీలో చేరిక.



మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 22 (ప్రజాదర్బార్): నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే ఏకైక పార్టీ సిపిఎం పార్టీ అని సిపిఎం పార్టీ పోరాటాలకు పట్టడానికి చెందిన కవితా కాలనీవాసులు టిఆర్ఎస్ పార్టీ నుండి సిపిఎం పార్టీలో చేరారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ పట్టణంలోని కొరివికి వెళ్లే దారిలో ఉన్న కవిత కాలనీ నుండి టిఆర్ఎస్ పార్టీ 25 కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి సీపీఎం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని ముందుగా పార్టీలో చేరిన వారందరికీ సీపీఎం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలకుఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటీకరణ పేరుతో చౌకగా కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పాలనీ చూస్తుందని అన్నారు అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 24 నెలలు అవుతున్న ఆరు గ్యారెంటీలను అమలు చేసే దానిలో విఫలమైందని విమర్శించారు. వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల మీద. స్థానిక సమస్యల మీద. నిరంతరం పోరాటం చేస్తున్న పార్టీ సిపిఎం పార్టీ అని అన్నారు. అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని పోరాటం. ఇల్లు కట్టుకొని నివసిస్తున్న వారందరికీ ఇంటి నెంబర్లు ఇవ్వాలని త్రాగునీటి సమస్య రోడ్లు సైడు కాలువలు కోతులు, కుక్కల బెడద ఇలాంటి ఎన్నో సమస్యల మీద పోరాటం చేసేది సిపిఎం పార్టీ అన్నారు. అందుకే సిపిఎం పార్టీకి ఆకర్షితులవుతూ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కమిటీ సభ్యులు బానోతు వెంకన్న పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారు. లింగపెల్లి దుర్గయ్య, సుగుణమ్మ, గుడికొండ సమ్యూల్, అనపర్తి రామకృష్ణ, జాటోత్ కాంతమ్మ, ధారావత్ శాంతి, ప్రకాష్, భానోత్ శ్రీను, బానోత్ లక్పతి, నునావత్ సురేష్, ఎస్ కే సైదులు, ఎస్.కె మహబూబ్ బి, మంతెన క్రాంతి బానోతు నరేందర్ నాయక్, అనేపర్తి సునీత, సుక్క సుజాత, వెంపటి శేఖర్, ధారావత్ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్

### అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి22: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌లో అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇచ్చిందని అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి శ్రీ బాలూరి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పేద విద్యార్థుల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు రూ.5,000 కోట్లు కేటాయించడం అభినందనీయమని పేర్కొన్నారు. రేషన్ కార్డు గల ప్రతి కుటుంబానికి 5 లక్షల జీవిత భీమా పథకం రాష్ట్రానికి గర్వకారణమని దీనివల్ల ప్రతి పేద కుటుంబం లబ్ది పొందుతుందని ఆయన తెలిపారు అలాగే, ఏటీసీ కేంద్రాల్లో చదువుకుని ఐటీఐ విద్యార్థులను ప్రోత్సహించేందుకు నెలకు రూ.2,000 స్టైఫండ్ అందించనున్నట్లు తెలిపారు. ఏటీసీ సెంటర్ల లో టాటా సంస్థతో సహకారం తో ఆదిలాబాద్, ,ఉట్నూర్ ఐటీఐ కళాశాల విద్యార్థులు స్వయం ఉపాధి పొందేలా శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా యువతకు కొత్త అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. అదేవిధంగా, గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఆదిలాబాద్ జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం హర్షణీయమని పేర్కొన్నారు.సాత్నాల ప్రాజెక్ట్ ఒక కోటి రూపాయలు, మత్తడి వాగు ప్రాజెక్ట్ కి 4.62 కోట్లు ముఖ్యంగా సిఆర్ఆర్ చనాక-కొరట బ్యారేజ్ పనుల కోసం రూ.177.54 కోట్లు కేటాయించగా, అందులో రూ.90 కోట్లు భూసేకరణకు, రూ.87 కోట్లు అదనపు నిర్మాణాల కు కేటాయించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 50,000 ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. మొత్తంగా, తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సంక్షేమం, ప్రజా అభివృద్ధిని రెండు కళ్లుగా చూస్తూ ఆదిలాబాద్ జిల్లాకు అదనపు నిధులు కేటాయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందులో ఆయనతో పాటు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బండి దేవదాస్ చారి, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గౌలి సంజయ్ కుమార్,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సిరాజ్, ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు కొండూరి రవి, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పరామేశ్వర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొయిన్, ఇర్షద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజ్ మొహమ్మద్, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం విఠలేశ్వర ఆలయ కొత్త కమిటీ ఎన్నిక



వెల్దుర్తి, మార్చి 22: ( ప్రజా దర్బార్) మెదక్ జిల్లావెల్దుర్తి లోని ప్రసిద్ధిగాంచిన విఠలేశ్వర ఆలయ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక గ్రామ సర్పంచ్ ఆదర్శ్ ఉప సర్పంచ్ శ్రావణ్ పంచాయతీ పాలకవర్గ సభ్యుల సమక్షంలో జరిగాయి. ఆలయ గౌరవ అధ్యక్షుడిగా కుమ్మరి కృష్ణయ్య అధ్యక్షుడిగా అంగడిపేట శ్రీనివాస్ గౌడ్ కోశాధికారిగా కేపీగణేష్ గుప్త ఉపాధ్యక్షుడిగా శేఖర్ గౌడ్ సభ్యులుగాశ్రీనివాస్ రెడ్డి కే వెంకటేశం శ్రీనివాస్ గౌడ్ ఏ వెంకటేశం చందు నవీన్ పటేల్ ఎన్నికయ్యారు 27న జరిగే శ్రీరామనవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు భక్తులు అందరూ భాగస్వాములై ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. అలాగే నేడు వెంకటేశ్వర దేవాలయంలో జరిగే 41 వ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొని దేవతామూర్తుల కృపకు పాత్రులు కావాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పవన్ నర్సింలు గ్రామస్తులు నారాయణస్వామి అనిల్ ప్రసాద్ నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## పురగిరి క్షత్రియ పెరిక సంఘం టౌన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్ ఎన్నిక.



భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి మార్చి 22..భూపాలపల్లి పట్టణంలో టౌన్ పురగిరి క్షత్రియ పెరిక సంఘం కమిటీ ఎన్నికలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లా అధ్యక్షుడు సూరం రవీందర్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలను సక్రమంగా నిర్వహించి, కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అర్బన్ కమిటీ అధ్యక్షుడిగా భారత శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బాదం శ్రీధర్, కోశాధికారిగా గడిగొప్పుల భాస్కర్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, ముద్దసాని కిరణ్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సంఘ పెద్దలు, సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన భారత శ్రీనివాస్ మాట్లాడుతూ, భూపాలపల్లి ప్రాంతంలోని పెరిక కులస్తుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. సంఘ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమాజంలో ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా తీసుకుని ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లం చంద్రయ్య, గోవిందుల శ్యామ్, కారుకూరి గౌరయ్య, కానిగంటి, గొల్ల రాజు, కొమరయ్య, బరపటి రాలింగు శ్రీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కొత్త కమిటీ ఆధ్వర్యంలో సంఘం మరింత అభివృద్ధి చెందాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రమాదంలో గాయపడి చనిపోయిన విష్ణు చైతన్య గుప్తపై బీఆర్ఎస్ నేతల సానుభూతి



అయిజ మార్చి 22(ప్రజా దర్బార్):జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ అయిజ పట్టణ కేంద్రంలో గద్వాల్‌లో జరిగిన ప్రమాదంలో గాయపడిన బెల్లకొండ విష్ణు చైతన్య గుప్త (నాగరాజు కుమారుడు) చికిత్స పొందుతూ మరణించారు. అతని మరణం తెలుసుకొని ఆ కుటుంబానికి సానుభూతి తెలిపిన ఐజ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు, న్యాయవాది మాస్టర్ మధు కుమార్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు ఎక్లాస్‌పూర్ నరసింహారెడ్డి,రాందాస్ తదితరులు అయిజ పట్టణ కేంద్రంలో నరసింహా కాలనీలోని బెల్లకొండల నివాసానికి చేరుకుని, భౌతికదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మనోధైర్యం కల్గించాలని భగవంతుని ప్రార్థించారు. విష్ణు చైతన్య గుప్త మరణానంతరం అవయవదానం చేసి, మరెందరో జీవితాలకు వెలుగు తెచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపూర్ లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

మునిపల్లి,మార్చి22 ( ప్రజాదర్బార్)రాష్ట్ర వైద్య. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు ఆదివారం నాడు మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అందుకు మంత్రిసహకారంతో మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ల్యాగల అశోక్, ఉప సర్పంచ్ మొహియెద్దీన్, నాయకులు సంగన్న, షేక్ అలీ, దత్తుగౌడ్, రియాజుద్దీన్, రాములు గౌడ్, మున్నూరు ప్రభు, లింగమయ్య, అప్సర మియా, ఆబిద్ మ , అక్రమయ్య, కుమార్, ఇషాక్, ప్రభాకర్, షేక్ యాదుల్, మొహమ్మద్ అనీఫ్, ఎల్. యాదయ్య, అష్రాఫ్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ 95వ వారోత్సవం: ఎస్ఎఫ్ఐ-డివైఎఫ్ఐ పోస్టర్ విడుదల

వాంకిడి ప్రజా దర్బార్ మార్చ్ 22 స్వతంత్ర భారత వీరుడు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 95వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ-డివైఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా వారోత్సవాలు నిర్వహిస్తూ పోస్టర్లు విడుదల చేశారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ మాట్లాడుతూ, జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేయాలని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఖాళీలను భర్తీ చేయాలని, గంజాయి డ్రగ్స్ అమ్మకాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గేడం టికానంద్, కోశాధికారి దుర్గం రాజ్ కుమార్, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.



# తెలంగాణ బడ్జెట్ అంతా డొల్లనే..

### --ఆరు గ్యారెంటీల అమలు పై చిత్తశుద్ధి కనబర్చాలి.:-మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణన్న..



భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి మార్చి 22. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ఎంత డొల్లనే అని ఆరు గ్యారంటీలో అమలుపై చిత్తశుద్ధి కనపరచాలని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి , పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులుపాల్గోన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిన్న ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఒట్టి డోల్ల బడ్జెట్ అని ఏద్దేవా చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్ కోసం ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తుంటారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేసి, రైతాంగానికి అపూర్వమైన పథకంగా రైతుబంధును ప్రవేశపెట్టారు. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారు.అయితే, ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు భిన్నమైన పాలన అందిస్తామని చెప్పి, "ఆరు గ్యారెంటీలు" పేరుతో హామీలు ఇచ్చిందన్నారు. గ్యారెంటీ కార్డులను ఇంటింటికి పంపిణీ చేసి ప్రజల్లో విశ్వాసం కల్పించింది. ఆ విశ్వాసంతోనే ప్రజలు ఓటు వేసి ఈ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారు. ఏ ప్రభుత్వానికైనా ఐదేళ్ల కాలంలో ఐదు సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంటుంది. ఈ ప్రభుత్వం ఇప్పటికే మూడు సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టింది. అంటే దాదాపు 60% పదవీకాలం పూర్తయింది. అధికారంలోకి వచ్చే ముందు 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, వాటికి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారు. మొట్ట మొదటి క్యాబినెట్ సమావేశంలోనే ఈ పథకాలకు చట్టబద్ధత తీసుకువచ్చినట్టుగా చెప్పినా, అది కేవలం నాటకంగా మిగిలిపోయింది.అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రజలు ఎంతో ఆశ పెట్టుకున్నారు.కానీ ఆ ఆశలు అన్నీ నిరాశలయ్యాయి. గత సంవత్సరం కంటే కూడాడ్ ఈసారి పథకాలపై నిధుల కేటాయింపులు తగ్గడం ఆందోళన కలిగించే విషయం. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి గత ఏడాది కేటాయించిన నిధులతో పోలిస్తే ఈ సంవత్సరం కేటాయింపులు సరిపోలడం లేదు. ఎన్నికల సమయంలో ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రజా ప్రతినిధులు,ఇప్పుడు ఆ హామీలను నెరవేర్చే పరిస్థితి కనిపించడం లేదు. అలాగే రైతులకు రైతుబంధు ఇస్తామని పదేపదే చెప్పినా, అది కూడా ఆలస్యం అవుతోంది. గతంలో కేసిఆర్ పాలనలో రైతులకు నాట్లు వేయక ముందే రైతు బంధు అందేది. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం మహిళలకు ఇచ్చిన హామీలు కూడా.మహాలక్ష్మీ పథకం కింద ప్రతి మహిళకు రూ.2500 ఇస్తామని చెప్పారు. కానీ ఈ బడ్జెట్‌లో దాని గురించి ఎలాంటి ప్రస్తావన లేదు. అలాగే తులం బంగారం,ఆడపిల్లలకు స్కూటీ వంటి హామీలు కూడా కనిపించడం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం భావితరాలకు మార్గదర్శకంగా ఉండాలి. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో మార్పులు చేసి, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి తగిన నిధులు కేటాయించాలి. ఆరు గ్యారెంటీల అమలు కోసం చర్యలు తీసుకోవాలి. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రభుత్వ బాధ్యత.ఈ నేపథ్యంలో స్థానిక శాసన సభా సభ్యుడు కూడా ఆరు గ్యారెంటీల అమలుకు కృషి చేసి, ముఖ్యమంత్రిపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు.

## నేత్రదాత కీ, శే, రావి కంటి అనసూర్య సంస్మరణ సభ





హుజూరాబాద్ /జమ్మికుంట ప్రతినిధి, మార్చి 22 (ప్రజా దర్బార్): కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం కోరపెల్లి రోడ్ లో లినేత్రదాత కీర్తిశేషులు రావి కంటి అనసూర్య (88)సంస్మరణ సభను వారి నివాసంలో నిర్వహించిన కుటుంబ సభ్యులు మరియు సదాశయ ఫౌండే షన్‌లి ప్రతినిధులు... నేత్ర దాతకు నివాళులు అర్పించి ఆమె కుటుంబ సభ్యులందరికి అభినందనలు తెలిపిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు, కీర్తిశేషులు రావికంటి అనసూర్య .8-3-2026. రోజు వృద్ధాప్యంతో మరణించగా వారి నేత్రాలను దానం చేసి ఇద్దరి అందులకు చూపును ప్రసాదించారు. ఈరోజు నేత్రదాత నివాసములో రావికంటి అనసూయ సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా లిఅధ్యక్షులు యం.నరహరి ఆధ్వర్యంలోలి నిర్వహించినారు. . అధ్యక్షులు మచ్చగిరి నరహరి . మరియు గర్రెపల్లి వెంకటేశ్వర్లు డీలర్ గారునేత్ర అవయవ శరీర దానాలపై సభకు వచ్చిన బంధుమిత్రులకు అందరికీ అవగాహన కల్పించి, జ్ఞాపికను కుమారులు రావికంటి కృష్ణమూర్తి, రవీందర్, వెంకటేశ్వర్లు, కూతుర్లు తాటి పెల్లి అండాలు, భూపతి పద్మ మరియు కుటుంబ సభ్యులకు అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులుగర్రెపల్లి వెంకటేశ్వర్లు.ముస్త్యాల జగదీశ్వర్, చిటికేసి శివానందయ్య, చిదురాల శ్రీనివాస్ , బచ్చువీ లింగం , వంగల రమేష్ మరియు యోగా సభ్యులందరూపాల్గొనినారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావును కలిసిన బిజెపి నాయకులు,

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి,22, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్రావును ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్ బిజెపి నాయకులు ఈ సందర్భంగా పార్టీ కార్యకలాపాలపై ముఖ్యమైన చర్చలు జరిగాయి. ఈ భేటీలో ముఖ్యంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, స్థానిక స్థాయిలో కార్యకర్తల చురుకుదనం పెంపు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారుఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, గత కొంతకాలంగా తాము పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నప్పటికీ, ఇకపై పార్టీ కోసం పూర్తి స్థాయిలో కృషి చేయాలనే సంకల్పంతో ఈ భేటీ నిర్వహించినట్లు తెలిపారు. కుత్బుల్లాపూర్ ప్రాంతంలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అలాగే పార్టీ నాయకత్వం నుండి తగిన మార్గదర్శకం, అవకాశాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా మేడ్చల్ అర్బన్ జిల్లా ఇన్‌చార్జి మల్లారెడ్డి తో చర్చించి, తిరిగి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేందుకు సహకరించాలని రాష్ట్ర అధ్యక్షులను విజ్ఞప్తి చేశారు. స్థానిక కార్యకర్తలను సమన్వయం చేసి పార్టీ బలాన్ని పెంచేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దీనిపై స్పందించిన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, విషయాన్ని సానుకూలంగా పరిగణిస్తున్నామని తెలిపారు. జిల్లా ఇన్‌చార్జి మల్లారెడ్డి



తో చర్చించి, పార్టీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలనుకునే ప్రతి కార్యకర్తకు అవకాశాలు కల్పించడం బీజేపీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ భేటీతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలు మరింత వేగం పుంజుకుంటాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో,పులి బాలరాం, కంది శ్రీరాములు, భీమరాజ్, అరుణ్ రావు, సువాసిని శక్తి, కవితా రెడ్డి, హరీష్ నాయుడు, మాధవులు, లానా, రమేష్ వేముల, వేణు గౌడ్, కవిత, సుహాసిని, అరుణ్ రావు మురళి, నల్ల జై శంకర్ గౌడ్, అంకం సతీష్, పాండు, మురళి పాల్గొన్నారు.

## మా కాలనీలో రోడ్లు వేయండి మహా ప్రభో...

అల్వాల్, మార్చి 22: అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్‌లోని ఓం శ్రీ సాయి నగర్ కాలనీలో ప్రజలు మౌలిక వసతుల లేమితో కాలని వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కాలనీలో రహదారులు అత్యంత దారుణ స్థితిలో ఉండడంతో రోజువారీ రాకపోకలు కష్టంగా మారాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వర్షాకాలంలో పరిస్థితి మరింత విషమంగా మారి, బురద మరియు నీటి నిల్వల కారణంగా కాలనీలో ప్రయాణించడం సైతం కష్టసాధ్యమవుతుందని తెలిపారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం కాలనీ వాసులు ఆందోళన చేపట్టారు. సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి కాలనీలో సీసీ రోడ్ల పనులను ప్రారంభించాలని కోరారు. ఈ సమస్యలపై ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అల్వాల్ డిప్యూటీ కమిషనర్, జిహెచ్ఎంసి జూనియర్ కమిషనర్లకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని, ఆయన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత విషమంగా మారి, బురద మరియు నీటి నిల్వల కారణంగా కాలనీలో ప్రయాణించడం సైతం కష్టసాధ్యమవుతుందని తెలిపారుబి అదేవిధంగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు వాసు యాదవ్, కిషోర్ ముదిరాజ్, కృష్ణమాచారి, బాలరాజు (మహేష్), శ్రీనివాస్, నరసింహ, శ్రీకాంత్ యాదవ్, వెంకట ప్రసాద్, వీరేశం, కృష్ణ యాదవ్, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలి : మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

మల్కాజిగిరి, మార్చి 22, (ప్రజాదర్బార్): రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పిలుపునిచ్చా రు. ఆదివారం ఆనంద్ బాగ్ లోని తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశా నికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరా వు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వం లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నిరంతరం ప్రజల్లో ఉంటూ, వారి సమస్యల ను తెలుసుకుని అధికారులు దృష్టికి తీసు కుని వెళ్లి పరిష్కరించాలని హనుమంతరా వు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్ జితేంద్రనాథ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీ కాంతరెడ్డి, వెంకటేష్ యాదవ్, అశోక్ రెడ్డి, చంద్రశేఖర్, సిఎల్ యాదిగిరి, బి కే



శ్రీనివాస్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, వినోద్ యాదవ్, సత్య మూర్తి, యూసుఫ్ భాయ్, జీవన్ రెడ్డి, సిరిగిరి నర్సింగరావు, రాందాస్ సంతోష్ ముదిరాజ్, బాబు, సత్యనారాయణ, ఫరీద్, సయ్యద్ మబ్బు,ఆశా, పుష్పలత, బ్రహ్మయ్య పిట్టల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## కొండిగారి రాములు సేవలు మరువలేనివి

### రాములు నిజం అయినా కమ్యూనిస్టు వాది, నియోజకవర్గం అభివృద్ధి వాది.బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి.

ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, మార్చి 22: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వేష్ణవి గార్డెన్ లో జరిగిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు దశదిన కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పులమల వేసి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కొండి గారి రాములు సేవలు రెండు సార్లు గెలిచి నియోజకవర్గాని అభివృద్ధి దిశగా తీసుకెళ్లారని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలు అతని సేవలు మరువలేనివి అని, అతను చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఒక కమ్యూనిస్టు వాదిగా ఎల్లప్పుడూ నియోజకవర్గం అభివృద్ధి కోరుకున్నారని వారన్నారు. రానున్న రోజులలో మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు ఇబ్రహీంపట్నం 12వ వార్డ్ కౌన్సిలర్ కొండి గారి తిలక్, కిరణ్ కుమార్ లను పరామర్శించి వారికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చీరాల రమేష్, బిఆర్ఎస్వి నియోజకవర్గం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, మాజీ మున్సిపాలిటీ చైర్మన్



భరత్ కుమార్, వైస్ చైర్మన్ ఎండి.సుల్తాన్, మాజీ కౌన్సిలర్లు ఆకుల సురేష్, మలేష్ యాదవ్, ముత్యాల చిన్న, మడుపు శివ సాయి, బిట్టు ప్రవీణ్, ఎండీ ఝనీ, కరుణాకర్ రెడ్డి, రాము, జంగయ్య, నల ప్రభాకర్, పి.మైసయ్య, చిన్న నాయక్, కొంద్రు మహేష్, యాచారం నరేష్, సిహెచ్.వీరేష్ ముదిరాజ్, నాగరాజు, దేవేందర్ గౌడ్, నిరంజన్, యంపల్ల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన ఐఎంఎల్ కార్మికుడి కుటుంబ సభ్యుల పరామర్శ

మెదక్ ప్రతినిధి, మార్చి 22 : (ప్రజా దర్బార్ ) మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్నఘనాపూర్ గ్రామానికి చెందిన నాగం నగేష్ శనివారం నాడు కొల్చారం సమీపంలో 765 డి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం పట్ల బీఎంఎస్ తెలంగాణ స్టేట్ కన్స్ట్రక్షన్ మజ్దూర్ సంఘ్ ప్రధాన కార్యదర్శి పి. మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి మరియు సంతాపం వ్యక్తం చేశారు.ఆదివారం నాడు చిన్నఘనాపూర్‌లో జరిగిన నగేష్ అంత్యక్రియలలో ఆయన పాల్గొని నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఐఎంఎల్ డిపోలో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి భద్రత, ఆధారం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దశాబ్దాల కొద్దీ వారిచేత వెట్టిచాకిరీ చేయించుకుని, కనీస సామాజిక భద్రత, ఈఎస్ఐ , పీఎఫ్ వంటి సదుపాయాలు కల్పించకపోవడం అత్యంత శోచనీయం అని విమర్శించారు. మరణించిన కార్మికుడు నగేష్ కుటుంబానికి ప్రభుత్వం, యాజమాన్యం తక్షణమే స్పందించి తగిన ఎక్స్ గ్రేషియా (నష్టపరిహారం)



చెల్లించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కారుణ్య నియామకం కింద వారి కుటుంబంలో ఒకరికి వెంటనే ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బి ఎం ఎస్ అధ్యక్షులు వడ్ల నర్సింలు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తోట నరసింహారెడ్డి ఐఎంఎల్ డిపో యూనియన్ కార్యవర్గ సభ్యులు మరియు కార్మికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'సీఎంఆర్ఎఫ్' పేదలకు వరం : ఎమ్మెల్యేమర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మార్చి 22, (ప్రజాదర్బార్): అనారోగ్యంతో బాధపడుతున్న నిరు పేదలకు 'సీఎంఆర్ఎఫ్' ఓ వరమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే, తన క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి డివిజన్ కు చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూ రైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో మల్కాజ్‌గిరి డివిజన్ కు చెందిన సిహెచ్. అశోక్ -- రూ 24,000, బాల సరస్వతి నగర్ ఎం. భవ్య -- రూ 60,000, సాయి కృష్ణ కాలనీ ఆర్. శ్రీనివాస్ -- రూ 26,500, మారుతీనగర్ ఆర్. బాలలక్ష్మి -- రూ 20,500, శివపురి కాలనీ జి.అరుణ -- రూ 17,000, వర్ధా రెడ్డి కాలనీ బి.సాయి మాధురి -- రూ 6,000, చింతల్ బస్తీ బి. పుష్ప -- రూ19,500, ఓల్డ్ మల్కాజ్‌గిరి టి. జోసఫ్ -- రూ 13,500, శారద నగర్ టి. హర్షిత -- రూ 31,500, మొత్తం రూ 2,18,500 లకు సంబంధించిన చెక్ లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీశ్ గౌడ్, ఏ కే మురుగేష్, అమీనుద్దీన్, భాగ్యానంద్, ప్రభా కర్ గౌడ్, నర్సింగ్ రావు, వాసు, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## నీరు జీవకోటికి ప్రాణాధారం పొదుపు చేద్దాం :

వరంగల్ ప్రజాదర్బార్ మార్చి22:34వ "ప్రపంచ నీటి దినోత్సవం" సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో నీటి పొదుపుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూత్ ఫర్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోడిమాల శ్రీనివాసరావు ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి మంచినీటి ప్రాముఖ్యత పై ప్రజలకు వివరిస్తూ ఐక్యరాజ్య సమితి ఈ సంవత్సరమును "నీరు లింగ సమానత్వం," నీరు ప్రవహించే చోట సమానత్వము పెరుగుతుందని , నీరు అందరికీ సమానంగా అందితే సమాజంలో సమానత్వము ఐక్యత పెరుగుతాయని ,నీరు జీవకోటికి ప్రాణాధారం నీరు లేనిదే జీవం లేదు మనకు లభిస్తున్న నీటిలో మూడు శాతం మాత్రమే అందులో 0.3 నీరు మాత్రమే త్రాగుటకు అనుకూలమైనది మిగతా నీరు అంతా ధ్రువ ప్రాంతాల్లో ఘన రూపంలో ఉందని మిగతా 97% అంతా సాగుకు, త్రాగుటకు ఉపయోగకరము కానీ నీరని ఉన్న నీటిని పొదుపుగా వాడి భవిష్యత్ తరాల కోసం పొదుపు చేయాలని ప్రతి వర్ష బొట్టును సంరక్షించాలని, అలాగే వృధాను అరి[illegible] అరికట్టాలని.




జలమే సకల ప్రాణులకు జీవాధారం అని లేకుంటే మానవ మనుగడ ఊహించలేం కావున ప్రతి ఒక్కరం జల సంరక్షణ కోసం పునరంకితం కావాలని కోడిమాల శ్రీనివాసరావు మరియు రతన్ సింగ్ ఠాగూర్ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సొసైటీ బాధ్యులు దేవి శ్రీ ప్రసాద్, నీరజ్,రుత్విక్, విష్ణు, రోహిత్ ,అర్జున్ కార్తికేయ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో భగవద్గీత పారాయణం -- పాల్గొన్న చేవెళ్ల గీతావాహిని బృందం




చేవెళ్ల, మార్చి 22(ప్రజాదర్బార్ ):భగవద్గీత సందేశాలు ప్రతి కుటుంబంలో ఆచరణలోకి రావాలని గీతావాహిని బృందం సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆధ్వర్యంలో భగవద్గీత పారాయణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాతృమండలి గీతావాహిని బృందం సభ్యులు పాల్గొని సమూహంగా గీతా పారాయణం చేశారు. గీతా శ్లోకాల నినాదాలతో స్టేడియం ప్రాంగణం భక్తిమయంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గీతావాహిని సభ్యులు మాట్లాడుతూ, భగవద్గీత బోధనలు ప్రతి ఒక్కరి జీవితంలో మార్గదర్శకంగా నిలుస్తాయని, వాటిని నిత్యజీవితంలో ఆచరించాలని సూచించారు.

## అన్నారం అంగన్వాడీ మరమ్మత్తులు....

రామారెడ్డి 22మార్చి, ( ప్రజాదర్బార్ ) రామారెడ్డి మండలం, అన్నారం గ్రామంలో అంగ న్వాడీ కేంద్రం మరమ్మత్తు పనులు ప్రారంభమైనా యి. ఈ అవకాశాన్ని పొందినందుకు సర్పంచ్ లతా శ్రీనివాస్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వానికి తాత్కాలిక ప్రశంసలు అభివర్ణించా రు. గ్రామ ప్రజల అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలకమైనవని అన్నారు. ఇక్కడి పిల్లల అంగన్వాడీ కేంద్రం గత పదేళ్లుగా తీవ్ర నిర్లక్ష్యంతో దెబ్బతిన్నట్లు సర్పంచ్ తెలిపారు. గత పాలనలో అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల అభివృద్ధికి ఒక్క రూపాయి కేటాయించలేదు. భవనాలు కూలిపోయేలా ఉన్నా యి,

# ఇంకుడుగుంత ప్రతి ఇంటి నుండి ప్రారంభమయ్యే నీటి సంరక్షణ విప్లవం --భూగర్భజలాలను కాపాడి, రాబోయే తరాలకు నీటి భద్రత కల్పిద్దాం




జగిత్యాల, మార్చి22,(ప్రజాదర్బార్) మనయొక్క ప్రతి ఇంట్లో మరియు మన వాడలోతప్పనిసరిగాఇంకుడుగుంటఏర్పాటుచేసుకుందాం. నీటివనరులు,భూగర్భజలాలు పెరగడానికి కృషి చేద్దాం. ఇదొక ఉ ద్యమంలా వస్తేనే నీటి కష్టాలు తీరతాయి. మన రాష్ట్రంలో నీటి కరువు రోజు రోజుకీ తీవ్రమవుతోంది. ఒకప్పుడు మట్టి రోడ్లు, చెరువులు, కాలువలు, పొలాలు ఉండేవి వాన పడినప్పుడల్లా నీరు సహజంగా నేలలోకి జొరబడి భూగర్భజలాలను నింపేది. కానీ నేటి కాలం లో కొందరు చెరువులలో మట్టి పోసి ఇండ్లు నిర్మిస్తున్నారు ఇలా చేయడం వల్ల వర్షం పడ్డప్పుడు నీరు మోర్లద్వారా సముద్రంలోకి వెల్లుతున్నాయి అది కాకుండా ఇప్పుడు ప్రతి ఊరిలో ప్రతీ గల్లీలో సిమెంటు రోడ్లు, ఇంటి చుట్టూ టైల్స్, మార్బల్స్ నీరు చొరబడే ఒక్క అంగుళం భూమీ లేదు. పైకప్పుపై పడే వర్షపు నీరు వేల లీటర్లుగా వృథాగా డ్రైన్ల ద్వారా వాగుల్లోకి, అక్కడి నుండి నదుల్లోకి, చివరకు సముద్రంలోకి చేరిపోతుంది. అంటే మనకు వచ్చిన నీటినే మనమే అసలు అవసరం ఉన్న భూమికి ఇవ్వకుండా తిరిగి సముద్రానికి పంపిస్తున్నాం. ఇదే సమయంలో బోర్ల పిచ్చిపోటీ పెరిగింది. ఒకరు 500 అడుగులకు బోరు వేస్తే మరొకరు 1000 అడుగులు, 1400 అడుగులు వేస్తూ నీటిని "దోచుకోవాలని" చూస్తున్నారు. వాల్టా చట్టం -- 2005 ప్రకారం ఎక్కడ పడితే అక్కడ బోర్లు వేయడానికి అనుమతి లేదు కానీ అమలులో అలసత్వంతో నీటి దోపిడి విపరీతంగా పెరిగిపోయింది. పాత తరాలు చెరువులను కాపాడి ఊర్లకు నీటి భద్రత ఇచ్చినా, మన తరం వాటిని ఆక్రమణలతో, చెత్తతో పూడ్చేసి భూగర్భజలాల నాడిని తుంచేసింది. ఇప్పుడు వాతావరణ మార్పులు, ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తగ్గుతున్నాయి. మన చేతుల్లో వానలు కురిపించడం లేదు కానీ భూమిని రీచార్జ్ చేయడం మాత్రం పూర్తిగా మన చేతుల్లోనే ఉంది. ఇదే సమయంలో ప్రతిరెట్లో ఒక ఇంకుడుగుంట నిర్మించడం అత్యవసరం. పైకప్పు మీద పడే నీటిని, బాత్రూం నీటిని, బట్టలు ఉతికిన నీటిని సేకరించి భూమిలోకి మళ్లించే విధానమే ఇంకుడుగుంట. ఒక్కో ఇంట్లో ఒక గుంట ఉంటే, ఒక్కో కాలనీలో వంద గుంటలు ఉంటే అది ఒక పెద్ద చెరువు నిర్మించినట్టే. నిర్మల్ పట్టణం చుట్టూ ఉన్న గొలుసు చెరువుల వల్ల అక్కడ కేవలం 40 అడుగులకు బోర్లు పడతాయి; నీటి కొరత అనే మాటే ఉండదు. ఇదే నమూనా మన ప్రతి ఊర్లో, ప్రతి కాలనీలో సాధ్యమే. వానాకాలం రాకముందే ప్రచారం మొదలుపెట్టాలి. పాంప్లెట్లు, ఫ్లెక్సీలు, కాలనీ మీటింగులు, వాట్సాప్ గ్రూపులుఎక్కడైనా, చాయ్ తాగే చోటైనా, మందు తాగే చోటైనా ఇదే చర్చ జరగాలి. నీటి కరువు మన అందరి మీదకే వస్తోంది అందుకే నీటి సంరక్షణ కూడా అందరం కలిసే చేయాలి. నీరు ఆదా చేయడం అంటే ప్రాణాలను కాపాడినట్టే రాబోయే తరాలకు నీరు ఉన్న ఊరు ఇచ్చే పవిత్ర కర్తవ్యాన్ని నెరవేర్చినట్టే. ఈ చిన్న ఇంకుడుగుంటలే మన ఊర్ల భవిష్యత్తును మారుస్తాయి, మన భూమికి మళ్లీ శ్వాసనిస్తాయి, మన బోర్లకు మళ్లీ జీవం ఇస్తాయి. ఇంకా ఆలస్యం చేయకుండా ప్రతీ ఇంట్లో ఒక ఇంకుడుగుంట నిర్మించుకుని నీటి సంరక్షణ ఉద్యమాన్ని మనదైన బాధ్యతగా ముందుకు తీసుకెళ్లుదాం. ఇలా ఇంకుడు గుంతలు తీసి వాటి ప్రక్కనే నీటి బావిని తవ్వుకుంటే ఈ నీరు భూమిలోకి వెళ్లిన నీరు మనం త్రాగడం వలన చాలా ఉ పయోగకరమైనవి గా ఉంటాయి. ఈలాంటి మంచి నీరు త్రాగడం ఆరోగ్యప్రయోజనాలు క్రింది విదంగా ఉంటాయి1) నీరు లేనిదే జీవం లేదు. శరీర జీవక్రియకు నీరు చాలా అవసరం. శరీరం నుండి వ్యర్థాలు బయటికి విసర్జింపబడాలంటే రోజు మొత్తంలో సుమరుగా 10 నుండి 12 గ్లాసుల నీటిని క్రమం తప్పకుండా త్రాగాలి.

2) నీరు జీర్ణశక్తిని పెంచుతుంది. సుఖవిరేచనం అయ్యేలా చేస్తుంది.

3) కీళ్ళనొప్పులు రాకుండా కాపాడుతుంది.

4) ఇన్ఫెక్షన్ తగ్గిస్తుంది. 5) కాన్సర్ రాకుండా కాపాడుతుంది.

6) గుండె , లివర్ , కిడ్నీలకు మేలు చేస్తుంది.



7) చెడు కొలెస్ట్రాల్ , బరువు తగ్గడానికి సహకరిస్తుంది.

8) చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. 9) శరీరంలో వేడిని తగ్గించి , తలనొప్పిని తగ్గిస్తుంది. 10) కాబట్టి మంచి నీరు తగినన్ని త్రాగితే మన ఆరోగ్యం - మనచేతుల్లో ఉన్నట్లే !



**ప్రొఫెసర్**
**డా. గంప విజయకుమార్-**
**అధ్యక్షులు, అసోసియేషన్ ఆఫ్ కమ్యూనిటీ ఫార్మసిస్ట్స్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్రంట్రెజరర్, ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్రం-సీనియర్ విద్యావేత్త-ఐ.పి.జి.ఏ ప్రొఫెషనల్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత**

# అగ్నిమాపక కేంద్రం మంజూరు... ఇది ప్రజా పాలనకు మరో నిదర్శనం

### గొర్ల రాజు యాదవ్..

బోథ్, ప్రజాదర్బార్, మార్చ్ 22 బోథ్ మండల ప్రజల చిరకాల కోరిక అయిన అగ్నిమాపక కేంద్రం స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో స్థానిక ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయం అని నాయకులు పేర్కొన్నారు. ఈ కేంద్రం మంజూరుకు సహకరించిన జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి, బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గజేందర్, రాజ్యసభ సభ్యులు వేమ్ నరేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు నరేష్ జాధవ్, మాజీ ఎంపీ సోయం బాపు రావు, శేషాద్రి నాయుడు తదితరులకు బోథ్, నేరడిగొండ, సోనాల మండలాల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేకంగా బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గజేందర్ చేసిన కృషి ప్రశంసనీయమని, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని నాయకులు అన్నారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఈ సమస్యకు పరిష్కారం లభించలేదని, ప్రస్తుత ప్రభుత్వం మాత్రం ప్రజల సమస్యలపై తక్షణ స్పందన చూపడం విశేషమని పేర్కొన్నారు. ఈ అగ్నిమాపక కేంద్రంలో మొత్తం 18 మంది సిబ్బందిని నియమించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. స్టేషన్ ఫైర్ ఆఫీసర్, లీడింగ్ ఫైర్‌మన్, డ్రైవర్ ఆపరేటర్, ఫైర్‌మన్, జూనియర్ అసిస్టెంట్,



స్వీపర్ వంటి పోస్టులు ఇందులో ఉండనున్నాయి. యూనిట్ నిర్వహణకు సంవత్సరానికి సుమారు రూ. 110.46 లక్షలు, ప్రారంభ ఏర్పాట్లకు రూ. 303.35 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ కేంద్రం ఏర్పాటు ద్వారా బోథ్ మరియు పరిసర ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ మరింత బలపడనుంది.

ఈ కార్యక్రమంలో బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గోర్ల రాజు యాదవ్, సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్, ఆత్మ డైరెక్టర్ రహీముద్దీన్, మెరుగూ నరసింహ దాస్, చట్ల ఉమేష్, మొహమ్మద్ అబ్రార్, అలపాటి అచ్యుతానంద రెడ్డి, పన్నాల శ్యామేందర్, డీసీసీ కార్యదర్శి వినయ్ రెడ్డి, యూసుఫ్ ఖురేషీ, సామ వినోద్ రెడ్డి, వార్డు సభ్యులు రాయల్ తిరుపతి, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

# మాటలతో మాయ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

మద్దూర్, మున్సిపాలిటీ మార్చి 22 (ప్రజా దర్బార్) మద్దూరు:తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ లో ఆరు గ్యారెంటీలు అమలు చేసే దమ్ముందా అంటూ కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్ సమావేశాలను ఉద్దేశించి మాట్లాడుతూ అంకెల గారడి తప్ప సంక్షేమ అభివృద్ధి శూన్యమని ఎద్దేవా చేశారు. ఆదివారం, బీంపూర్, జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత మాటల్లో ఉన్నందుకే కేంద్రంలో ఓడిపోయిందని రాష్ట్రంలో కూడా అడ్రస్ లేకుండా గల్లంత కావడం ఖాయమన్నారు.కెసిఆర్ ప్రభుత్వం రెండు లక్షల కోట్లతో ఊహించని విధంగా రైతుబంధు, రైతు రుణమాఫీ, మహిళల సంక్షేమం, వికలాంగుల, వృద్ధులు, వితంతులు పింఛన్లు తోపాటు అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణాలు చేయడంతో పాటు 100 కోట్లతో యాదాద్రి దేవాలయాన్ని సైతం నిర్మించి చరిత్ర సృష్టించారని హర్షించారు. సీఎంగా కెసిఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల మన్ననలు పొందాయని ప్రశంసించారు. కాగా ప్రస్తుతం రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో 3000 కోట్లకు పైగా బడ్జెట్ చూపించినప్పటికీ ఉచిత బస్సు తప్ప మరో సంక్షేమ పథకం అమలు చేయలేదని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే దళిత, గృహలక్ష్మి, ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలతో పాటు తులం బంగారం అలాగే పెంచుతామన్న పింఛన్లు, రైతు భరోసా, రైతుబంధు తదితర సంక్షేమ



పథకాలన్నీ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత రైతుబంధు అమలులో కేవలం ఒక ఎకరానికి 6000 చొప్పున అమలు చేయడానికి అంగు ఆర్భాటాలతో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారని అన్నారు. ఇలాంటి ఆర్భాటాలకు సీఎం రేవంత్ రెడ్డి పెట్టింది పేరని ఎద్దేవా చేశారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోయినా ప్రజలు తిరగబడతారని పార్టీ తరపున ఉద్యమాలు చేపట్టి గ్రామాల వారీగా చైతన్య కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వం మెడలు వంచుతామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో, పార్టీ అధ్యక్షులు వంచర్ల గోపాల్ కౌన్సిలర్ లో మున్నంపల్లి నరసింహ ఎండి మౌలానా లింగ నాయక్ నాయకులు. నెల్లి రాములు, మహేందర్, అంజయ్య, బసిరెడ్డి, బొట్టు గోపాల్ సతీష్ గౌడ్, ముస్తఫీట్ సాయిలు, లాలు, తదితరులు పాల్గొన్నారు,

# నూతన చలివేంద్రము ను ప్రారంభించిన ఎమ్మెల్యే

## చలివేంద్రము ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి.



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 22 (ప్రజా దర్బార్ ): గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నందు ఎమ్మె ల్యే తనయుడు యువ నాయకుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రారంభోత్స వానికి ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. అలాగే ఎమ్మెల్యే కి మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. నూతన చలివేంద్రం ఎమ్మెల్యే రిబ్బ న్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. చలివేంద్రంలో కూల్ వాటర్ ను ఎమ్మెల్యే తాగడం జరిగింది. ఎమ్మెల్యే వారి చేతుల మీదుగా ప్రజలకు నీళ్లను అందజేయడం జరిగినది. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. నా కుమా రుడు సాయి సాకేత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మున్సి పల్ చైర్ పర్సన్ ఎలాంటివి వృధా ఖర్చులు పెట్టకుండా ప్రస్తుతం వేసవికాలం సందర్భంగా ప్రజలకు ఉపయోగ కరమైన చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతో షంగా ఉ ందని తెలిపారు. ప్రతి ఒక్కరు మా జన్మదిన సందర్భంగా వృధా ఖర్చులు చేయకుండా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను చేయాలి. పేద ప్రజలకు ఉపయోగకరమైన కార్యక్రమాలను చేయడం వల్ల లక్షలు ఖర్చుపెట్టిన రాని సంపూర్తి ఆనందం ఒక పేద ప్రజలకు ఉపయోగకరమైన విద్యార్థులకు ఉ పయో గకరమైన కార్యక్రమాలు చేయడం వల్ల చాలా ఆనం దంగా ఉంటుంది అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు కూడా తమ పుట్టినరోజులు వివిధ శుభకార్యాలకు వృధా ఖర్చులు చేయకుండా ఆర్భాటాలు చేయకుండా పేద ప్రజలకు పేద విద్యార్థులకు ఉ పయోగకరమైన సేవా కార్యక్రమాలు చేయాలి పేద ప్రజలకు చేయూతను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి,వేణుగోపాల్ ,మాజీరాజ చైర్మన్ తిమ్మారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ బాబర్, మున్సిపల్ కౌన్సిలర్స్ నాగులు యాదవ్, చంద్రశేఖర్ మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ కౌన్సిలర్స్ మురళి నరహరి శ్రీనివాసులు, శీను ముదిరాజ్, మహే ష్,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ సతీష్, రిటైర్డ్ హెడ్మాస్టర్ కృష్ణయ్య సార్, నాయకులు వంట భాస్కర్ సుదర్శన్, ప్రవీణ్, లక్ష్మన్న, రిజ్వాన్, మోసిన్, కురుమన్న, వెంక టేశ్వర్ రెడ్డి , సంఘాల నరసింహులు, రాముడు, నర్సిం హాలు యాదవ్, కుమార్, హనుమంతయ్య, షాషా, సూ ర్య ప్రకాష్ చిరు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరం

# నియోజకవర్గ ఇన్చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి,

ప్రజాదర్బార్,కుత్బుల్లాపూర్, మార్చి,22,కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, 128 డివిజన్ చింతల్ పరిధికి చెందిన చంద్రనగర్ వాసులు పి. నాగేష్, బి. అశోక్ గౌడ్, అలాగే మల్లంపేట్‌కు చెందిన సి. అంజు అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వీరు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించారు. వారి విజ్ఞప్తికి వెంటనే స్పందించిన హన్మంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో సీఎం సహాయనిధి ఎల్ ఓ సి ద్వారా సి. అంజుకు రూ. 2,75,000, సీఎంఆర్ఎఫ్ ద్వారా పి. నాగేష్‌కు రూ. 60,000, బి. అశోక్ గౌడ్‌కు రూ. 22,500 ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. ఈ మంజూరు పత్రాలను బాచుపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో, పలువురు కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా. అవిజే జేమ్స్, బండి శ్యామ్ గౌడ్, సిద్దనోల సంజీవ రెడ్డి, పందరి రావు, మైసిగారి శ్రీనివాస్, కప్ప సుబ్బా రెడ్డి, గణేష్, కొలన్ జీవన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, అక్కినబోయిన సాధు యాదవ్, భాస్కర్ రెడ్డి, అదిరెడ్డి, శ్రీనివాస్ ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి ప్రసన్న వైద్యం కోసం కృషి చేస్తా

## మాజీ ఎమ్మెల్యే పట్టణ నరేందర్ రెడ్డి,

మద్దూర్, మండల్ మార్చి 22 (ప్రజా దర్బార్) మద్దూరు: మండలం, తల, సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారి ప్రసన్నను, ఆదివారం, పరామర్శించిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్, చెన్నారెడ్డిపల్లి, గ్రామానికి చెందిన హన్మంతు అనిత తల్లిదండ్రులకు చిన్నారి ప్రసన్న పుట్టినప్పటి నుంచి తల సేమియా వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి చిన్నారి ప్రసన్నకు వైద్యం కోసం కృషి చేస్తానని తెలిపారు, వచ్చేనెల చిన్నారి ప్రసన్నకు కేటీఆర్ హరీష్ రావు దృష్టికి తీసుకెళ్తా అని అన్నారు కేటీఆర్ దగ్గర మాట్లాడి చిన్నారి ప్రసన్నకు వైద్యం కోసం కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో, పార్టీ అధ్యక్షులు వంచర్ల గోపాల్. కౌన్సిలర్ మున్నంపల్లి నర్సింహులు, బసిరెడ్డి, అంజయ్య బొట్టు గోపాల్. సర్పంచ్ మహిపాల్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు,



# డబుల్ బెడ్ రూములలో మంచి నీటి సమస్యను పరిష్కరించాలి

## --మాజీ ఎమ్మెల్యే గండ్ర.వెంకట రమణ రెడ్డి



భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి మార్చి 22. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వేషాలపల్లి లో గల డబుల్ బెడ్ రూం ఇళ్ళల్లో నెలకొన్న మంచినీటి సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి డిమాండ్ చేశారు. మంచి నీటి సమస్య తో డబుల్ బెడ్ రూం ఇళ్లలో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర డబుల్ బెడ్ రూం ఇళ్లను సందర్శించారు. ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో గత ప్రభుత్వ హయాంలోనే మంచి నీటి కోసం తగు చర్యలు చేపట్టడం జరిగిందని అయితే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పనులు సకాలంలో జరుగక పోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. మంచి నీటి సమస్యను తీర్చడానికి తగు సదుపాయాలు ఉన్నప్పటికీ ఎందుకు సమస్యను పరిష్కరించడం లేదంటూ ప్రశ్నించారు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్నప్పటికీ ప్రజలు పడుతున్న ఇబ్బందులూ పరిష్కారం కావడం లేదంటే ప్రస్తుత శాసనసభ్యుని పని తీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని ఎద్దేవ చేశారు. మున్సిపల్ కమీషనర్ తో ఫోన్ లో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే గండ్ర సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రజల మంచినీటి సమస్యను త్వరితగతిన పరిష్కారం చేయాలని లేనట్లయితే తన సొంత ఖర్చులతో ప్రజల మంచినీటి సమస్యను తాను పరిష్కరిస్తానని ఇక్కడి ప్రజలకు మాజీ ఎమ్మెల్యే గండ్ర హామీ ఇచ్చారు.

# పేదలను కార్మికులను గాలికొదిలేసినరాష్ట్ర బడ్జెట్,

## సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్




ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి, 22, రాష్ట్ర బడ్జెట్లో సంక్షేమ రంగాలకు నిధుల కోతకు నిరసనగా షాపూర్ నగర్ లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో సంక్షేమ రంగాలకు ప్రభుత్వం కోత పెట్టింది. ప్రభుత్వం ప్రతిపాదిత బడ్జెట్‌ను సవరించి ఆయా తరగతులకు న్యాయం చేయాలని.రూ.3, 24,233 కోట్లతో రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థికమంత్రి ప్రవేశపెట్టారని 2025-26లో బడ్జెట్‌లో రూ.3,04,000 కోట్లకు పైగా ప్రతిపాదన పెట్టి దాదాపు రూ.26వేల కోట్లు ఖర్చు పెట్టలేదని ఈ బడ్జెట్. కూడా అదే విధంగా ఉందని ఆరు గ్యారెంటీల అమలుకు ఎలాంటి నిర్దిష్టమైన ప్రతిపాదనలు లేవని పేర్కొన్నారు.రైతు భరోసా కు రూ. 25 వేల కోట్లు అవసరముంటే,రూ.18 వేల కోట్లు మాత్రమే ప్రతిపాదించారని మహాలక్ష్మి పథకానికి మహిళలకు రూ.2,500 ఊసే లేదని తెలిపారు. రాష్ట్రంలో 30 లక్షల కుటుంబాలకుపైగా ఇండ్లు లేనివారుంటే,ఈ బడ్జెట్‌లో కేవలం రూ.5,500 కోట్లు మాత్రమే ప్రతిపాదన చేశారని తెలిపారు.గృహ నిర్మాణానికి గతం కంటే కూడా ప్రస్తుత బడ్జెట్‌లో 1,344 కోట్లు కోత పెట్టారు.విద్యుత్ రంగానికి రూ.326 కోట్లు తగ్గించారనీ, మైనారిటీల,వెనుకబడిన తరగతుల, గిరిజనుల సంక్షేమానికి కేటాయింపులు లేవని ఎస్సీ,ఎస్టీలకు గత ప్రభుత్వం దళిత బంధు కింద రూ.10లక్షల చొప్పున ఇస్తామనగా,కాంగ్రెస్ ప్రభుత్వం రూ.12 లక్షలు ఇస్తామని చెప్పిందనికానీ..బడ్జెట్‌లో కనీసం ఆ ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఉపాధి.నిరుద్యోగ భృతి ప్రస్తావన లేదనీ.విద్యా.వైద్యం ప్రయివేటీకరణను అరికట్టాలంటే నిధులు కేటాయింపులు చేసి ప్రభుత్వ రంగంలో దీన్ని బలపరచాలని కానీ నిధులు నామ మాత్రంగా పెంచినట్టుగా చూయించారూ వాస్తవానికి విద్యా,వైద్యాన్ని ప్రయివేటీకరణ నుంచి అరికట్టడానికి అవి ఏమాత్రం సరిపోవని, నిధులు పెంచాలని అన్నారు విద్యా,వైద్యం,ఉపాధి అవకాశాలు మెరుగుపడడానికి,దళిత,గిరిజన, బలహీన వర్గాల,మైనారిటీల సంక్షేమానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, సిఐటియు జిల్లా నాయకులు పసుల అంజయ్య శ్రీశైలం స్వాతి యాదవ రెడ్డి కనకయ్య తదితరులు పాల్గొన్నారు,

# వైభవంగా శ్రీ కాళికాదేవి రథోత్సవం-ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన-అన్న ప్రసాద వితరణ





మెదక్ ప్రతినిధి, మార్చి 22: ( ప్రజా దర్బార్) మెదక్ జిల్లా మండల కేంద్రమైన కుల్చారం గ్రామంలో వెలసిన శ్రీ కాళికాదేవి అమ్మవారి ఆలయంలో ప్రతీ ఏటా జరిగే ఉగాది ఉత్సవాల్లో భాగంగా రథోత్సవం ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఉదయం 7:00 గంటల నుండి ప్రారంభమైన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా అమ్మవారి ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన యజ్ఞ హోమాధులు జరిగాయి. సర్వాంగ సుందరంగా అలంకరించిన రథంపై అమ్మవారు కొలువుదీరి గ్రామంలో ప్రధాన వీధుల గుండా రథం శోభయాత్ర వైభవోపేతంగా నిర్వహించారు. భక్తుల 'జై కాళికా దేవి ' నామస్మరణలతో కుల్చారం వీధులు మారుమోగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు మరియు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ. అమ్మవారి కృపాకటాక్షాలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ పెద్దలకు, యువతకు



మరియు భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాండురంగ చారి, వడ్ల ప్రభాకర్, కమ్మరి దశరథం, వడ్ల కృష్ణమూర్తి, కమ్మరి కృష్ణమూర్తి, కమ్మరి దుర్గ పతి, వడ్ల నర్సింలు, వడ్ల శివకుమార్, వడ్ల శ్రీనివాస్, కర్ణాకర్, కావేశ్వర చారి, బ్రహ్మాచారి, సంఘమిత్ర యువజన సంఘ సభ్యులు, చత్రపతి యువజన సంఘ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని వ్యర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# రైతు వేదికల్లో ఆయిల్ పామ్ కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారం





చేవెళ్ల, మార్చి 22(ప్రజాదర్బార్ ): రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన "ప్రజా పాలనలో రైతు ఉత్సవాలు" కార్యక్రమం సందర్భంగా ఆదివారం రైతు వేదికల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వహస్తాలతో ప్రారంభించారు. అలాగే ఆయిల్ పామ్ రిఫైనరీకి శంకుస్థాపన చేసి, రైతు భరోసా పథకం నిధులను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు వీక్షించారు. చేవెళ్ల మండలంలోని రైతు వేదిక వద్ద స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు నరసింహులు, రవి, సర్పంచ్‌లు బుచ్చయ్య, రామచంద్రయ్య, మహిపాల్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. వ్యవసాయ విస్తరణ అధికారులు మౌనిక, బాలకోటేశ్వరరావు, ప్రతిభ కూడా పాల్గొన్నారు.మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ ఆధ్వర్యంలో కార్యక్రమం సజావుగా నిర్వహించారు.

# గ్రామ అభివృద్దే నా ధ్యేయం

# కళ్యాణ్ నగర్ లో సీసీ రోడు పనులను ప్రారంభం

## బిజెపి వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు,సర్పంచ్ వార్వాళ్ళ అంజిలయ్య



కుల్కచర్ల,మార్చి 22(ప్రజాదర్బార్) ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా, గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నామని చేస్తున్నామని కుల్కచర్ల సర్పంచ్ వార్వాళ్ళ అంజిలయ్య అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కళ్యాణ్ నగర్ లో సీసీ రోడ్డు పనులను బిజెపి జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తలారి విజయ్ కుమార్, దిశా కమిటీ మెంబర్ డాక్టర్ జానకి రామ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్, వార్డు సభ్యులు గాదె లక్ష్మి, నీరటి ఉత్తర కుమారి, గోల్ల ఉదయ్, పింకీ అనిల్, కాటన్ పల్లి అంజిలయ్య, శివుని ఎల్లయ్య,సీనియర్ నాయకులు నీరటి కర్ణయ్య, ప్రసాద్ రావు,చౌడపూర్ మండల బిజెపి అధ్యక్షులు బ్యాగరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి, పోమాల నరేష్, పాల రాజశేఖర్, కప్పేర సాయి, శివుని వెంకట్, కొమ్ము ప్రవీణ్, గోల్ల ఆంజనేయులు, మాలే కిరణ్ గౌడ్, అంకుష్ గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో దూసుకుపోతున్న డిజిటల్ విద్య

హైదరాబాద్, మార్చి 22 (ప్రజా దర్బార్) : ప్రాథమిక విద్యా సంస్కరణల రంగంలో పనిచేస్తున్న న్యూఢిల్లీ కేంద్రంగా ఉన్న స్వ చ్ఛంద సంస్థ సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ దేశ వ్యాప్తంగా నిర్వహించిన భారీ సర్వే రెండో సంచిక 'భారత్ సర్వేఫర్ ఎడ్ టెక్(బేస్ )' ను తాజాగా విడుదల చేసినట్లు సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ శవేతా శర్మా కుక్రేజా శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అల్పాదాయ వర్గాల కుటుంబాల్లో ఉన్న తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు బోధన, అభ్యాస ప్రక్రియలో టెక్నాలజీని ఎలా వినియోగిస్తున్నారనే అంశంపై ఈ సర్వే స్పష్టమైన వివరాలు అందించినట్లు చెప్పారు. ఈ సర్వేలో సుమారు 1,500 మంది పాల్గొన్నారని, వీరిలో 1,250 విద్యార్థుల కుటుంబాలతోపాటు 250 మంది ఉపాధ్యాయులు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు, తక్కువ నుంచి మధ్యస్థ ఫీజు వసూలు చేసే ప్రైవేట్ పాఠశాలల్లో చదివే 6-18 ఏళ్ల పిల్లలు ఉన్నకుటుంబాలను ఈ అధ్యయనం పరిశీలించిందన్నారు. అదే ప్రాంతాల్లో పనిచేసే ఉపాధ్యాయులను కూడా సర్వేలో చేర్చి తరగతి గదుల్లో టెక్నాలజీ వినియోగం ఎలా ఉందో అధ్యయనం చేసినట్లు తెలిపారు.

# ముగ్గురు మంత్రులు ఉండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి తీవ్ర అన్యాయం

## - రైతు సంఘం జిల్లా కార్యదర్శి విమర్శ

పాల్వంచ ప్రజాదర్బార్ మార్చి 22: ఉమ్మడి జిల్లా పేరుతో ముగ్గురు మంత్రుల నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి తీవ్ర అన్యాయం జరుగుతుందని బడ్జెట్లో జిల్లా వ్యవసాయ రంగానికి మొండి చేయి చూపారని సీతారామ ప్రాజెక్టుకి వివక్షత పాటిస్తున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఆదివారం స్థానిక మంచి కట్టి భవన్లో తెలంగాణ రైతు సంఘం మండల మహాసభ శర్మ నరేంద్ర రావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభ కి ముఖ్య అతిథిగా హాజరైన అన్నవరపు సత్యనారాయణ మాట్లాడుతూ గత బడ్జెట్లో 699 కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఈ బడ్జెట్లో 336 కోట్లు కేటాయించడం శోచనీయమని ఆయన అన్నారు 19,500 కోట్ల బడ్జెట్ కి ఇప్పటివరకు 11 వేల కోట్లు కేటాయించారని ఇంకా 7500 కోట్లు కేటాయించాల్సిన ప్రాజెక్టుకి 336 కోట్లు కేటాయించటం దారుణం అని ఆయన విమర్శించారు జిల్లా పేరుతో ముగ్గురు మంత్రులు కనపడుతున్న జిల్లా ప్రాజెక్టుని పూర్తి చేయడానికి ప్రభుత్వంలో ఒత్తిడి చేస్తున్నట్లు కనపడలేదని, ప్రాజెక్టు పూర్తి కావడానికి మరో 10 సంవత్సరాలు పట్టే అవకాశం ఉందని ఆయన దుయ్య బెట్టారు ఈ జిల్లాకి సంబంధించిన డిస్ట్రిబ్యూటర్ కెనాల్సికి భూసేకరణకి 1500 కోట్లు అవసరం ఉందని కాలువలు పూర్తి చేయడానికి మరో 3500 కోట్లు కేటాయించాల్సిన అవసరం ఉందని అధికారులు చెబుతున్న ప్రభుత్వం వివక్షత పూరితంగా వ్యవహరిస్తుందని దీనిపై ప్రజాప్రతినిధులు మాట్లాడకపోవడం ఈ జిల్లా ప్రజలని అవమానించటమేనని ఆయన అన్నారు 2027 ఆగస్టు 15 కి పూర్తిగా వచ్చిన ప్రాజెక్టుని ఎంత నిర్లక్ష్యంగా ప్రభుత్వం వివరించడం ఈ రైతాంగాన్ని మోసం చేయడమేనని ఆయన విమర్శించారు వ్యవసాయ మంత్రి రెవిన్యూ మంత్రి ఆర్థిక మంత్రులు ఈ జిల్లా పేరుతో ఉన్నప్పటికీ ఈ జిల్లా అభివృద్ధికి కోనుకోకపోవడం సరైనది కాదని ఆయన తెలిపారు ముఖ్యమంత్రి గారు ఇప్పటికైనా ఆలోచన చేసి సీతారామ డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ కి భూసేకరణకి సుమారు 5000 కోట్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారూ జిల్లాలో పోటీ వ్యవసాయం చేస్తున్న ప్రతి గిరిజన కుటుంబానికి కరెంటు సౌకర్యం సోలార్ విద్యుత్ సౌకర్యం మంచినీటి సౌకర్యం రహదారి సౌకర్యం అందించాలని ఆయన అన్నారు పోడు భూములను ఫారెస్ట్ అధికారులు రేంజ్ పరిధిలో 100 నుంచి 200 ఎకరాలు చొప్పున కందకాలు తవ్వి ఆక్రమిస్తున్నారని గత 30 సంవత్సరాల నుంచి వ్యవసాయం చేసుకుంటున్నా గిరిజనులు రోడ్డున పడేస్తున్నారని ఫారెస్ట్ అధికారుల వేదింపులను తక్షణమే నిర్మింపజేయాలని లేకుంటే ప్రజా ఆందోళనకు ఈ ప్రభుత్వం గురికాక తప్పదని ఆయన పేర్కొన్నారు ప్రభుత్వం జున్ కి ముందే పంటల ప్రణాళికని క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండబోయిన వెంకటేశ్వర్లు నాయకులు పాకాల వెంకట్రావు, శంకరఅన్న, కోండ్రు ప్రసాదు రావిశెట్టి రాంబాబు ప్రజా వెంకన్న తంబళ్ల శ్రీను కొండబోయిన సత్యనారాయణ వల్లపు ఎంకన్న జలసింగరావు వెంకటేశ్వర్లు భద్రయ్య కొరసా నరేష్ లక్ష్మయ్య సతీష్ రెడ్డి సంపత్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయితీ హోర్డింగ్ దుర్వినియోగం


## అధికారుల ఆదేశాలకూ అవహేళన




హుజురాబాద్/ ఇల్లందకుంట ప్రతినిధి, మార్చ్ 22 (ప్రజాదర్బార్): ఇల్లందకుంట మండలం బోగంపాడు గ్రామంలో గ్రామపంచాయితీకి చెందిన హోర్డింగ్ వినియోగంపై వివాదం నెలకొంది. అధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా అనధికార ఫ్లెక్సీలు మళ్లీ ఏర్పాటు చేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది. గ్రామపంచాయితీ హోర్డింగ్‌పై ముందుగా అనధికారంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని జిల్లా కలెక్టర్ మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవోఆదేశాల మేరకు తొలగించినప్పటికీ, అదే రోజున సాయంత్రం తిరిగి ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో అధికారుల ఆదేశాల పట్ల నిర్లక్ష్యం చూపినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.పాలకవర్గం పేరుతో కొత్తగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఒక రాజకీయ పార్టీకి చెందిన నాయకులకు ప్రాధాన్యం ఇవ్వడం గమనార్హం. ఈ వ్యవహారం గ్రామ సభలో చర్చించకుండా, ప్రజాప్రతినిధుల అనుమతి లేకుండా నిర్వహించబడినట్లు తెలుస్తోంది. గ్రామపంచాయితీ హోర్డింగ్‌ను కేవలం రూ.500/-కు ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ చర్య ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగంగా, గ్రామానికి రావలసిన ఆదాయానికి నష్టం కలిగించే విధంగా ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.హోర్డింగ్‌ను బహిరంగ వేలం ద్వారా ఇవ్వాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అలాంటి ప్రక్రియను పాటించకపోవడం పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంలో సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ బాధ్యత వహించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయంపై తక్షణ విచారణ జరిపి, అనధికార ఫ్లెక్సీలను తొలగించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# భూభారతిలోనూ...అవే లోపాలు!



హైదరాబాద్, ,: బీఆర్ఎస్ ప్రభుత్వ పతనానికి ఒక ప్రధాన కారణమైన ధరణి పోర్టల్‌లోని లోపాలను సరిదిద్ది, పారదర్శ కమైన భూ రికార్డుల నిర్వహణ కోసం ప్రస్తుత ప్రభుత్వం భూభారతి ని ఎంతో ఆర్భాటంగా తీసుకువచ్చింది. అయితే, ఆచరణలో ఈ కొత్త వ్యవస్థ కూడా పాత రోగాలనే ప్రదర్శిస్తుండటం ఇప్పుడు రైతాం గాన్ని ఆందోళనకు గురి చేస్తోంది. ఇటీవల జనగామ, యాదాద్రి జిల్లాల్లో వెలుగుచూసిన చలాన్ల కుంభకోణం ఈ వ్యవస్థలోని సాంకే తిక లొసుగులను బట్టబయలు చేసింది. పేరు మార్చారు కానీ, అక్రమార్కులు చొరబడే మార్గాలను మాత్రం మూసివేయలేకపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి. భూభారతి వెబ్‌సైట్‌లోఎడిట్ ఆప్షన్లను వాడుకుని నిందితులు ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయల గండి కొడుతున్నారు. కేవలం సాఫ్ట్‌వేర్ కోడింగ్‌లో ఉన్న లోపాల వల్ల అక్రమార్కులు చలాన్ల విలువను మార్చి, ప్రభుత్వానికి తక్కువ డబ్బు చెల్లిస్తూ రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తున్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిం దిపోయి, సమస్య బయటపడినప్పుడు మాత్రమే స్పందిస్తూ అండర్ ప్లే చేస్తోందనే ఆరోపణలు వస్తున్నాయి. లోపాలను ఆదిలోనే గుర్తిం

చి అరికట్టడంలో ఐటీ విభాగం వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. క్షేత్రస్థా యిలో రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. భూముల మార్పిడి, వారసత్వ సంక్రమణ, పట్టాదారు పాస్ పుస్తకాల్లో తప్పుల సవరణ వంటి అంశాల్లో భూభారతి ఇంకా వేగం పుంజుకోలేదు. స్లాట్ బుకింగ్ దొరకకపోవడం, డాక్యుమెంట్లు అప్‌లోడ్ కాకపోవడం వంటి సాంకేతిక సమస్యలతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ధరణిలో ఉన్న సమస్యలే ఇక్కడా కొనసాగుతున్నాయి, మాకు ఒరిగిందేమిటి అని రైతులు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం పర్యవేక్షణ లోపించడం వల్ల మధ్యవర్తులు మళ్లీ రంగప్రవేశం చేసి రైతులను నిలువునా దోచుకుంటున్నారు. గత ఎన్నికల్లో ధరణిపై ఉన్న ప్రజా వ్యతిరేకతను బీఆర్ఎస్ ప్రభుత్వం తక్కువ అంచనా వేసి భారీ మూల్యం చెల్లించుకుంది. ఇప్పుడు అదే బాటలో భూభారతి వల్ల వచ్చే ఫిర్యాదులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరమని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. భూమి అనేది సగటు మనిషికి అత్యంత సెంటిమెంట్ , ఆర్థిక మూలాధారం. అక్కడ చిన్న తప్పు జరిగినా అది పాలనపై తీవ్ర వ్యతిరేకతకు దారి తీస్తుంది. భూభారతి పట్ల పెరుగుతున్న అసంతృప్తిని ప్రభుత్వం సకాలంలో గుర్తించకపోతే, అది రాబోయే ఎన్నికల్లో ప్రస్తుత ప్రభుత్వానికి చేదు అనుభవాలను మిగిల్చే అవకాశం ఉంది. అసలు ఇలాంటి స్కాములు ఎందుకు జరుగుతున్నాయి? వ్యవస్థలో పారదర్శకత ఎక్కడ లోపిస్తోంది? అనే ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. కేవలం ఒక పోర్టల్‌ను మార్చి మరొకటి తీసుకురావడం వల్ల ప్రయోజనం ఉండదు. అది పటిష్టమైన భద్రతతో, సామాన్యుడికి అర్థమయ్యేలా ఉండాలి. అధికారులు, ఐటీ నిపుణులు నిరంతరం పర్యవేక్షించని పక్షంలో ఏ వ్యవస్థ అయినా అక్రమార్కులకు అడ్డాగా మారుతుందన్న ఆందోళన కనిపిస్తోంది.

# ఆ గ్రామ జనాభా 1,500.. 3 నెలల్లో 27,000కుపైగా జననాలు!



ముంబై: ఆ గ్రామ జనాభా కేవలం 1,500. అయితే మూడు నెలల్లో 27,000కు పైగా జననాలు అక్కడ నమోదయ్యాయి. ఈ విషయం తెలుసుకుని అధికారులు షాక్ అయ్యారు. అతిపెద్ద జనన ధృవీకరణ పత్రాల స్కామ్ జరిగినట్లు గుర్తించారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నారు. మహారాష్ట్రలోని యావత్మల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అర్ని తహసీల్‌లోని షెందురుసాని గ్రామ పంచాయతీ జనాభా కేవలం 1,500. అయితే ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి నవంబర్ మధ్య కేవ లంమూడు నెలల్లోనే 27,397 జననాలు ఆ గ్రామంలో నమోదయ్యా యి. కాగా,ఈ విషయం తెలిసిజిల్లా ఆరోగ్యఅధికారులుషాక్ అయ్యా రు. ఆ గ్రామాన్ని సందర్శించారు. అసాధారణ రీతిలో నమోదైన జననాల ధృవీకరణ కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. దీంతో అతిపెద్ద జనన ధృవీకరణ పత్రాల స్కామ్ బయటపడింది. జనన, మరణ నమోదు వ్యవస్థ (సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్)ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసినట్లు గుర్తించారు.

గ్రామ పంచాయతీ సీఆర్ఎస్ లాగిన్ ఐడీ ముంబైకి మ్యాప్ అయ్యిందని తెలుసుకుని అధికారులు షాక్ అయ్యారు. మరోవైపు జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కూడా పంచాయతీ శాఖ డిప్యూటీ సీఈవో ఆధ్వర్యంలో విచారణ కమిటీ ఏర్పాటు చేశారు. మూడు నెలల్లో నమోదైన 27,397 జననా లు, ఏడు మరణాలు గ్రామపంచాయతీ పరిధికి వెలుపలఉన్నట్లు ఆ కమిటీ నిర్ధారించింది. ఈ నేపథ్యంలో జిల్లా ఆరోగ్య అధికారి ఈ స్కామ్‌పై యావత్మల్ నగర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఐటీ చట్టంతోపాటుపలు సెక్షన్ల కింద కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బీజేపీసీనియర్ నేత కిరీట్‌సోమయ్య ఆ గ్రామాన్ని సందర్శి ంచారు. అక్కడ నమోదైన జననాల్లో 99 శాతం పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన వ్యక్తులవేనని తెలిపారు. ఈ నేపథ్యంలో సీఎం దేవేంద్ర ఫడ్నవిస్‌తో మాట్లాడినట్లు చెప్పారు. ఈ జననాల నమోదు లన్నీ రద్దు చేయాలని డిమాండ్ చేసినట్లు ఆయన వెల్లడించారు.

# మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేని అదనపు ఫ్లోర్ ల నిర్మాణాలు!

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేని అదనపు ఫ్లోర్ ల నిర్మాణాలు, సెల్లార్ లు, పార్కింగ్ స్థలాల్లో అక్రమ నిర్మాణాల వలన అపార్ట్మెంట్ ల లోని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి అవుతున్నారని, కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్య వైఖరి పై లింగం పెల్లి అపార్ట్మెంట్స్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. లింగం పెల్లి రెసిడెన్షియల్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు యన్. విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన వినియోగదారుల చైతన్య సదస్సు లో వినియోగదారుల మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి, కంస్యూమర్స్ కాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీం రెడ్డి లు ముఖ్య అతిధులుగా హాజరైనారు. లింగం పెల్లి లోని పలు అపార్ట్మెంట్ లతో పాటు, బి.యస్.హబిటెంట్ అపార్ట్మెంట్ లో అనుమతి లేని ఆరవ ఫ్లోర్ వల్ల వాటర్ ట్యాంక్ కు బీటలు ఏర్పడి కూలిపోయే పరిస్థితి, లిఫ్ట్ సరిగా పనిచేయక పోవడం, అక్రమ నిర్మాణాల వల్ల ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ సంవత్సరాల కొలది పెండింగ్లో ఉంచడం, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేని క్రమంలో త్రాగునీటి చార్జీలు ఎక్కువగా చెల్లించడం జరుగుతున్న దని అపార్ట్మెంట్ వినియోగదారులు నేటి సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. అపార్ట్మెంట్ లో అనుమతి లేని నిర్మాణం పై గత రెండుసంవత్సరాల క్రితం తేది 21-10-2023 నుండి ఇప్పటి వరకుశేర్ లింగంపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా కూడా అక్రమ నిర్మాణాలను తొలగించడం లేదని, వినియోగదారులు సదస్సు లో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భ ంగా వినియోగదారుల నుండి ఫిర్యాదులను సేకరించిన మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ, అపార్ట్మెంట్ ల చట్టం 1987, భవన నిర్మాణ నిబంధనలు 2012 ల ప్రకారం అనుమతులు పొందిన విధంగా నిర్మాణాలు జరగాలని, లేనట్లయితే అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు లు అందిన (15) రోజుల్లో అక్రమ నిర్మాణాలను కార్పొరేషన్ అధికారులు కూల్చి వేయాల్సి ఉంటుందని తెలిపారు. అయితే రెండు సంవత్సరాలుగా వినియోగదారుల సమస్యలను పట్టించుకోని కార్పొరేషన్ అధికారులపై లోకాయుక్త లో ఫిర్యాదు చేస్తున్నట్లు సాంబరాజు చక్రపాణి తెలిపారు.

అపార్ట్మెంట్ ల చట్టం ప్రకారం ప్రతీ అపార్ట్మెంట్ లో "అపార్ట్మెంట్ ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్" తప్పనిసరి గా ఏర్పడాలని సి.సి.ఐ.రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీం రెడ్డి తెలిపారు. అపార్ట్మెంట్ అసోసియేషన్ ఏర్పాటు జరిగితేనే బిల్డర్ నుండి హక్కుల బదలాయింపు ఆస్కారం ఏర్పడుతుందని అన్నారు. లింగం పెల్లి లో అపార్ట్మెంట్ అక్రమ నిర్మాణాలు విపరీతంగా పెరిగిపోవడం పై న్యాయపరమైన చర్యలకు వినియోగదారుల రక్షణ చట్టాల ప్రకారం చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం అపార్ట్మెంట్ చట్టాలకు సంబంధించిన అవగాహన పోస్టర్ ను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో వివిధ ఫ్లాట్ ఓనర్స్ కార్యవర్గ సభ్యులు యస్. రాము, బి. నవీన్ కూమర్, యం.ఉదయ్ కుమార్, డి.క్రిష్ణ మోహన్, యన్. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. వినియోగదారుల మండలి రాష్ట్ర కమిటీ సభ్యులు న్యాయ వాది సాజీదా ఖాన్, ఫరా సుల్తానాలు సదస్సులో పాల్గొన్నారు.

# ఓయాసిస్ జనని యాత్ర వరంగల్

వరంగల్: భారతదేశంలో అత్యంత విశ్వసనీయ రీప్రొడక్టివ్ మెడిసిన్ సంస్థల్లో ఒకటైన ఓయాసిస్ ఫెర్టిలిటీ, దేశవ్యాప్తంగా ఫెర్టిలిటీ అవగాహన పెంచే లక్ష్యంతో చేపట్టిన ఓయాసిస్ జనని యాత్ర వరంగల్ చేరింది. టైర్ ఎ, ఈ, ఎఎఎ ప్రాంతాల్లో ఫెర్టిలిటీ అవగాహన, నిపుణుల మార్గదర్శకం, ఫెర్టిలిటీ స్క్రీనింగ్ సేవలను నేరుగా ప్రజలకు అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం. జీవనశైలి మార్పులు, ఆలస్య వివాహాలు, శాస్త్రీయ అవగాహన లోపం వంటి కారణాలతో ఫెర్టిలిటీ సమస్యలు పెరుగుతున్న వేళ ఓయాసిస్ జనని యాత్ర బస్సు దంపతులకు ఉచిత ఫెర్టిలిటీ సలహాలు, ఉచిత ఎ ఎం హెచ్ పరీక్ష, వీర్య పరీక్ష, హీమోగ్లోబిన్ పరీక్షలు వంటి సేవలను అందిస్తోంది.

శుభ్రమైన, సురక్షితమైన నమూనా సేకరణ ప్రాంతాలతో ఈ సేవలు మరింత సౌకర్యవంతంగా అందిస్తున్నారు. ఫోర్ట్ వరంగల్ తర్వాత ఈ జనని యాత్ర, తెలంగాణ రాష్ట్రంలో భూపాలపల్లి, జమ్మికుంట, మహబూబాబాద్ ప్రాంతాలకు వెళ్లి మరింత మంది ప్రజలకు అవగాహన కల్పించనున్నా రు. డా. దుర్గా జి.రావు, మెడికల్ డైరెక్టర్ ఽ కో-ఫౌండర్, ఓయాసిస్ ఫెర్టిలిటీ, "సైన్స్ ఫెర్టిలిటీ రంగాన్ని మారుస్తున్న ఈ సమయంలో, ఓయాసిస్ జనని యాత్ర ఆధునిక, సాక్ష్యాధారిత ఫెర్టిలిటీ గురించిన సమాచారాన్ని సమాజాల

మధ్యకు నేరుగా తీసుకెళ్తోంది. ఫెర్టిలిటీ యాత్రను ప్రారంభిస్తున్న దంపతులకు తొందరగా వైద్య మార్గదర్శకాన్ని అందించడం ద్వారా భవిష్యత్తుకు ఆరోగ్యకరమైన మార్గం సృష్టిస్తుంది.

" అని వ్యక్తపరిచారుపుష్కరాజ్ షెనాయ్, సీఈఓ, ఓయాసిస్ ఫెర్టిలిటీ, "భారతదేశ ఫెర్టిలిటీ రేటు నిరంతరం పడిపోతున్న ఈ సమయంలో, సమయానుకూలమైన, అందుబాటులో ఉన్న ఫెర్టిలిటీ సంరక్షణ మరింత ముఖ్యమైంది. నిపుణుల కన్సల్టేషన్, డయగ్నస్టిక్స్, అవసరమైన మార్గదర్శకంతో ప్రతి జంట సరైన నిర్ణయాలు తీసుకునేలా సకాలంలో సహాయం అందించడం మా ధ్యేయం." అని తెలిపారు.

కావ్య రావు జలగం, రీజినల్ మెడికల్ హెడ్ ఽ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, "మునుపటి జనని యాత్రకు వచ్చిన అపార స్పందన దంపతులు సరైన మార్గదర్శకాన్ని ఎంత విలువగా తీసుకుంటారో చూపించింది.

# రైతు భరోసా కోసం హాజరైన రైతులు..

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేస్తున్నరైతు భరోసా కార్యక్ర మాన్ని తిలకించేందుకు హాజరైన రైతులు..

చర్ల మార్చి 22 ప్రజా దర్బార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం వివిధ గ్రామాలకు చెందిన రైతులు పంచా యతీ సర్పంచులు,ప్రజా ప్రతినిధులు వ్యవసాయ అధికారులు సత్యనారాయ ణపురం రైతు వేదికకు చేరుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుబంధు నిధులను విడుదల చేస్తున్నారనే సమాచారం తెలుసుకున్న రైతులు రైతు వేదిక దగ్గరకు చేరుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేసిన రైతు భరోసా కార్యక్రమాన్ని తిలకించారు. దింతో రైతు వేదిక రైతులతో నిండిపోయి పండుగ వాతావరణం తలపించింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల గోపాల బుచ్చిబాబు,వ్యవసాయ అధికారి ఏఈఓ రామకృష్ణ, సత్యనారాయణపురం సర్పంచ్ గౌతమిఆర్.కొత్తగూడెం సర్పంచ్ రవికుమార్, కలివేరు సర్పంచ్ తెల్లంలక్ష్మణ్, పెద్దపల్లి సర్పంచ్ కనితి రామకృష్ణ, బోధానెల్లి



సర్పంచ్ వన్ జామ్ సింగయ్య దొర మరియు రైతులు భూపతి రాజు సత్యనారాయణ రాజు మండల ప్రభాకర్ కనితి నాగేశ్వరరావు పుర ప్రముఖులు మహిళా రైతులు ఆదర్శ రైతులు గ్రూప్ చందం వాళ్ళు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని తిలకించు చున్నారు

# స్థానిక సమస్యలపై ఉద్యమించాలి

## -సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు




లక్ష్మిదేవి పల్లి మార్చి 22 ప్రజాదర్బార్:

సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సమావేశం ఆదివారం స్థానిక మంచి కంటి నగర్ లో కే సత్య అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికలు జరిగి రెండో నెల గడుస్తున్నప్పటికీ కార్పొరేషన్ పరిధిలో సమస్యల పరిష్కారం జరగలేదని గత సంవత్సరం అధికారులు ప్రజాప్రతినిధులు రోడ్లు డ్రైనేజీల కోసం శంకుస్థాపనలు చేశారని, ఈరోజు కి కూడా ఎక్కడ పనులు ప్రారంభించలేదని సన్మానాల పేరుతో కాలయాపన చేయకుండా స్థానిక సమస్యల పరిష్కారంలో కార్పొరేషన్ అధికారులు గెలిచిన ప్రజా ప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టాలని లేదంటే గుర్తించిన సమస్యలపై ప్రజలని సమీకరించి కార్పొరేషన్ పాల్వంచ డివిజన్ కార్యాలయం ముట్టడికి సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. అర్హులైన పేదల కు

ఇంటి స్థలం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని పెన్షన్లు రానివారికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీలను అమలు జరిగే విధంగా పోరాటాలకి రూపకల్పన చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పేదలపై భారాలు వేయడం సరికాదన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి నిదర్శనం:

## మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి






ఉమ్మడి,పుల్కల్,మార్చి22(ప్రజాదర్బార్): చౌటకుర్ మండలం కోర్పోల్ గ్రామంలో జరిగిన కోర్పోల్ ప్రీమియర్ లీగ్ (కె.పి.ఎల్) క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి గారు ఈ సందర్భంగా భిక్షపతి గారు మాట్లాడుతూ నిత్య జీవితంలో క్రీడా మరియు వ్యాయామాలు ఎంతో ముఖ్యం ఇదే క్రీడా స్ఫూర్తితో ఇంకా ఎన్నో మ్యాచులు ఆడి ఇంకా ఎత్తుకు ఎదగాలని భవిష్యతులో ఎక్కడ ఎలాంటి అవసరం ఉన్న తన సేవలు మీకు ఎల్లవేళలా ఉంటాయి అని భిక్షపతి గారు మాట్లాడారు ఈ మ్యాచ్లో కె.పి.ఎల్ లో రన్నర్ గా సూర్యవంశీ టీం, విన్నర్ గా జాన్సీ టీం గా నిలిచారు వారికి మెమొంటో లు అందచేసి శాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ సోహెల్, రామకృష్ణ, మురళి,మాణిక్యం కోర్పోల్ గ్రామ సర్పంచ్ సునీత ప్రవీణ్ రెడ్డి, ఉమ్మడి పుల్కాల్ మండల మాజీ ఎంపీపీ విజయ్ భాస్కర్ రెడ్డి,బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు ఉదయ్ బాబుమోహన్,మండల పార్టీ అధ్యక్షులు శివకుమార్,నాయకులు, గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సమాజంలో మార్పు విద్యతోనే సాధ్యం



క్లాసు రూంలో పాఠాలు చెబుతున్న ఆ ప్రొఫెసర్.. ఆ తరగతి పిల్లలకి అధ్యాపకురాలు మాత్రమే కాదు.. వారిలో దాగున్న ఎన్నో ప్రశ్నలకి సమాధానం. సమాజం నుండి ఎంతో వివక్షని ఎదుర్కొన్న తను చెప్పే పాఠాలు ఆ పిల్లల మెదళ్లల్లో సమాజంలో తనలాంటి వాళ్లని చూసే చూపుని మారుస్తుంది. గౌరవాన్ని కలిగిస్తుంది. క్యాంపస్‌లో ఆమె వేసే ప్రతి అడుగులో చూస్తున్న వారికి, వింటున్న వారికి, గౌరవిస్తున్న వారికి ప్రతి ఒక్కరికీ ఆమె సాధించిన విజయం కనిపిస్తుంది. ఎందుకంటే ఆ ప్రొఫెసరమ్మ ట్రాన్స్‌జెండర్. తమిళనాడు లయోల కాలేజీలో ఈ ఏడాది జూన్ నుండి అసిస్టెంట్ ఇంగ్లీష్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆమె పేరు డాక్టర్ ఎన్. జెన్సీ.

తమిళనాడు చరిత్రలో ఉన్నతవిద్యలో అర్హత సాధించిన, ఉన్నత కొలువు దీరిన మొట్టమొదటి ట్రాన్స్.. జెన్సీ. ఒకప్పుడు విద్యాలయం నుండి గెంటివేయబడిన తను ఈరోజు ఆ విద్యాలయంలోనే గౌరవమర్యాదలు పొందుతున్న హోదాలో ఉన్నారు. ఇంగ్లీష్ లిటరేచర్‌లో పిహెచ్‌డి చేసిన జెన్సీకి అధ్యాపక వృత్తి అంటే ఎనలేని ప్రేమ. పిల్లలని విద్యావంతులని చేసి, సమాజాన్ని చైతన్యం చేయాలన్న లక్ష్యం ఆమెది. విద్య తనలాంటి వారిని ఎంత అందలం ఎక్కిస్తుందో ఆమె నిరూపించలానుకున్నారు. అందుకే ఎన్నో కష్టనష్టాలు పడి, అవమానాలు ఎదుర్కొని మరీ డాక్టరేట్ సాధించారు. అయితే ఈ విజయం పట్ల ఆమె సంతోషంగా లేరు. ట్రాన్స్ వ్యక్తుల పట్ల సమాజం చూపే వివక్ష పోయినప్పుడే తనకి ఆనందమని ఆమె పదే పదే చెబుతారు. 'ఈ సమాజం ట్రాన్స్ వ్యక్తులని భిన్నంగా చూస్తుంది. ఇంటి నుండి గెంటేయాలని చెబుతుంది. కానీ ట్రాన్స్ వ్యక్తులని చదివించండి' అని ఆమె అంటారు. ప్రొఫెసర్‌గా ఉన్న ఆమె తనలాంటి వారి పట్ల సమాజం ద ృష్టికోణం మార్పించాలని నిరంతరం శ్రమిస్తున్నారు. టెడ్ స్పీకర్‌గా విద్యాసంస్థలు, సామాజిక వేదికలు, ప్రజా వేదికలలో 50కి పైగా ప్రేరణాత్మక ఉపన్యాసాలు ఇచ్చి సమాజంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తన కమ్యూనిటీ వ్యక్తులు ఎదుర్కొనే పలు సమస్యలపై కూడా ఆమె పనిచేస్తున్నారు. సాధారణంగా ఏదేని గుర్తింపు పత్రాల్లో లింగనిర్ధారణ ముఖ్యంగా చేస్తారు. అయితే ట్రాన్స్ వ్యక్తులు మొదట ఉన్న గుర్తింపు తరువాతి కాలంలో మార్చుకోవాల్సి వస్తుంది. ఇది అంత సాధారణమైన ప్రక్రియ కాదు. ఎన్నో ఇబ్బందులు పడాలి. జెన్సీ ఆ సమస్యలను పరిష్కరించి కమ్యూనిటీ వ్యక్తులకి సాయం చేస్తున్నారు. అంతేకాదు, సామాజికంగా, విద్యాపరంగా ఎదుర్కొనే సమస్యలపై సలహాలు ఇస్తున్నారు. దీనిపై ఆమె ఇలా అన్నారు. 'ఈ ప్రయాణంలో నేను ఎన్నో ఇబ్బందులు పడ్డాను. పోరాడాను. నా తరువాత వచ్చేవారికి ఈ సమస్యలు పునరావృతం కాకూడదు. అందుకే సాయం చేస్తున్నాను'.

# వాకింగ్‌లో ఎన్ని రకాలు ఉంటాయో తెలుసా..?



మనకు అందుబాటులో ఉన్న అత్యంత సురక్షితమైన, అసలు ఖర్చు లేని వ్యాయామాల్లో వాకింగ్ ఒకటి. చిన్నారుల నుంచి పెద్దల వరకు ఎవరైనా సరే వాకింగ్ చేయవచ్చు. రోజూ 30 నిమిషాల పాటు వాకింగ్ చేయడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. అయితే వాస్తవానికి వాకింగ్‌లోనూ చాలా రకాలు ఉంటాయి. ఒక్కో రకమైన వాకింగ్ చేయడం వల్ల శరీరంలోని భిన్న అవయవాలకు భిన్నమైన ఫలితాలు కలుగుతాయి. అయితే ఎవరైనా సరే తమకు ఏ రకమైన వాకింగ్ సెట్ అవుతుందో దాన్ని చేయాల్సి ఉంటుంది. దీంతో ఎక్కువ ఫలితాన్ని పొందవచ్చు. ఇక వాకింగ్ లో ఎన్ని రకాలు ఉంటాయో, ఏ తరహా వాకింగ్‌తో ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

**బ్రిస్క్ వాకింగ్..:** వేగవంతమైన నడకను బ్రిస్క్ వాకింగ్ అంటారు. ఈ వాకింగ్‌లో చేతులను గట్టిగా ఊపుతూ గంటకు కనీసం 3 నుంచి 4 మైళ్ల వేగంతో వాకింగ్ చేయాల్సి ఉంటుంది. దీన్నే బ్రిస్క్ వాకింగ్‌గా చెబుతారు. ఈ తరహా వాకింగ్‌ను రోజూ 30 నిమిషాల పాటు చేస్తే బీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. హృదయ సంబంధిత వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అయితే ఈ వాకింగ్‌ను రోజూ చేయాల్సిన పనిలేదు. వారంలో కనీసం 5 సార్లు చేసినా చాలు, దీంతో ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. కొలెస్ట్రాల్, అధిక బరువు ఎక్కువగా ఉన్నవారు, షుగర్ ఉన్నవారు ఈ వ్యాయామం చేస్తే మంచిది.

**పవర్ వాకింగ్..:** ఇక బ్రిస్క్ వాకింగ్‌నే ఇంకాస్త వేగంగా చేయాల్సి ఉంటుంది. అంటే గంటకు 5 మైళ్ల వేగంతో వాకింగ్ చేయాలన్నమాట. అలాగే చేతులను కూడా ఇంకాస్త వేగంగా ఊపాల్సి ఉంటుంది. దీన్నే పవర్ వాకింగ్ అంటారు. పవర్ వాకింగ్ వల్ల శరీరంలో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి పవర్ వాకింగ్ ఎంతగానో మేలు చేస్తుంది. త్వరగా బరువు తగ్గవచ్చు. శరీరంలోని కొవ్వు త్వరగా కరిగిపోతుంది. ఈ వ్యాయామాన్ని కూడా వారంలో 5 రోజుల పాటు చేస్తే సరిపోతుంది. 2 రోజులు విశ్రాంతి తీసుకోవచ్చు.

**ట్రెయిల్ వాకింగ్..:** ప్రకృతి కాసేపు వాకింగ్ చేస్తూ కాసేపు రెస్ట్ తీసుకోవడాన్ని ట్రెయిల్ వాకింగ్ అంటారు. దీని వల్ల శరీరానికి ఆక్సిజన్ సరఫరా పెరుగుతుంది. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా మారుతాయి. శ్వాసకోశ సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఈ తరహా వాకింగ్‌ను రోజూ చేయవచ్చు. ఇక చిన్నపాటి పొడవైన స్టిక్స్ సహాయంతో నడవడాన్ని నోర్డిక్ వాకింగ్ అంటారు. దీని వల్ల శరీరంలోని పైభాగానికి కూడా సపోర్ట్ లభిస్తుంది. కండరాలు దృఢంగా మారుతాయి. వయస్సు మీద పడినవారు, బ్యాలెన్స్ సరిగ్గా లేనివారు లేదా సర్జరీలు అయిన వారు స్టిక్స్ సహాయంతో ఈ వాకింగ్ చేయవచ్చు. దీంతో త్వరగా కోలుకుంటారు.


**బ్యాక్ వార్డ్స్ వాకింగ్..:** సాధారణ వాకింగ్‌కు బదులుగా వెనక్కి కూడా నడవవచ్చు. దీన్నే బ్యాక్‌వార్డ్స్ వాకింగ్ అంటారు. దీని వల్ల శరీర భంగిమ సరిగ్గా ఉంటుంది. బ్యాలెన్స్ అదుపులోకి వస్తుంది. వెన్నెముక కండరాలు దృఢంగా మారి వెన్నుకు సపోర్ట్ లభిస్తుంది. వెన్ను నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే చెప్పుల్లేకుండా కూడా నడవవచ్చు. ఇలా ప్రకృతిలో పచ్చగడ్డి మీద నడవాల్సి ఉంటుంది. దీంతో అరికాళ్లలో ఉండే పలు నాడులకు భూమి ఆకర్షణ శక్తి లభిస్తుంది. దీంతో శరీరంలోని పలు నాడులు యాక్టివేట్ అవుతాయి. దీంతో పలు రకాల వ్యాధుల నుంచి బయట పడవచ్చు. ఇలా పలు రకాల వాకింగ్‌లలో మీకు కావల్సిన వాకింగ్‌ను చేసి దాంతో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు.

# కోపాన్ని అదుపులో పెట్టుకోవాలి !



కోపాన్ని మనసు నుంచి తొలగించుకొనేందుకు మనిషికి నిరంతర సాధన చేయాలి. అలా చేస్తే శరీరం అదుపులోకి వస్తుంది. కోపం జయిస్తే ఇంద్రియాలను జయించవచ్చు. వసిష్ఠుడి మీద కోపంతో విశ్వామిత్రుడు ఘోర తపస్సు చేశాడు. పరమశివుడు ప్రత్యక్షం కాగా ధనుర్వేద రహస్యాలను బోధించమని కోరతాడు. శివుడు అంగీకరించి అన్ని అస్త్ర విద్యలను సిద్ధింప జేస్తాడు. ఆ అస్త్రాలను వసిష్ఠుడిపై ప్రయోగించగా ఆయన తన తపశ్శక్తితో వాటిని నిలువరిస్తాడు. క్షత్రియుడిగా ఉండి బ్రహ్మర్షిని జయించడం కష్టమని విశ్వామిత్రుడు తెలుసుకుంటాడు. బ్రహ్మర్షిగా మారడానికి దీర్ఘకాలం తపోదీక్ష వహిస్తాడు. బ్రహ్మ ప్రత్యక్షమై బ్రహ్మర్షిత్వాన్ని పొందావని చెప్పినా అతడిలో పూర్తిగా సంతోషం కలగదు. వసిష్ఠుడితో 'బ్రహ్మర్షీ!' అని పిలిపించుకోవాలని ఉందన్న కోరికను తెలియజేస్తాడు. వసిష్ఠుడు అలాగేనని పలుకుతాడు. అయితే ఆయన పూర్తిగా క్రోధాన్ని విడిచిపెట్టాడో లేదో తెలుసుకోవాలనే ఉద్దేశంతో విశ్వామిత్రుడు తనవద్దకు వస్తేనే బ్రహ్మర్షీ అని పిలుస్తానని చెబుతాడు. విశ్వామిత్రుడు వసిష్ఠుడి వద్దకు వెళ్లగా ఎందుకు వచ్చావంటూ ప్రశ్నించి దూరంగా పొమ్మంటాడు. ఆయన వెళ్లబోతుండగా మరలా రమ్మంటాడు. ఇలా పదేపదే చేసినా విశ్వామిత్రుడి ముఖంలో ప్రశాంతత చెదరకపోయేసరికి నిజంగానే బ్రహ్మర్షివయ్యావంటూ అభినందిస్తాడు. పతన హేతువైన క్రోధాన్ని గెలిచి చూడు, నువ్వే విశ్వామిత్రుడివవుతావు. అందుకే మనలో ఉన్న క్రోధాన్ని జయిస్తే..ప్రపంచాన్ని జయించడమే కాదు..భగవంతుడినీ జయించవచ్చు.

## వట్టి వేరు.. ఉపయోగాలు వేర్వేరు..





సాధారణంగా ఎండాకాలంలో ఇల్లు చల్లదనం కోసం వట్టి వేళ్లతో చేసిన చాపలు వాడుతుంటారు. కొబ్బరి నూనెలో వేసుకుని కూడా కొంతమంది ఉపయోగిస్తుంటారు. వీటిని ఆహారంలో కూడా భాగం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. ఈ వేర్లలో ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. వీటిని ఎక్కువగా ఔషధాల్లో వాడతారని వైద్యులు చెబుతున్నారు. వట్టివేరుతో షర్బత్ తయారుచేసుకుని తాగడం వల్ల ఎండాకాలం తరచూ వచ్చే కడుపు నొప్పి, మలబద్ధకం, తలనొప్పి తగ్గుతాయి. నాడీ వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. మెదడుకి రక్త ప్రసరణ సాఫీగా సాగుతుంది.వట్టివేరు సారం శరీరంలోని వేడిని తగ్గిస్తుంది. సువాసన భరితంగా ఉండడం వల్ల ఒత్తిడి కూడా దూరమవుతుంది.నిద్రలేమిని పోగొట్టి జీర్ణ సమస్యలని దూరం చేస్తుంది..తలనొప్పితో బాధపడుతుంటే ఈ వేర్లని నీటిలో నానబెట్టి ఆ నీటిని తాగొచ్చు. వేర్లని మెత్తని పేస్టులా నూరి దానిని తలపై పట్టిలా వేసుకుని కాసేపయ్యాక శుభ్రం చేసుకున్నా తలనొప్పి తగ్గిపోతుంది. వేర్లని ఓ గ్లాసులో వేసి ఓ నాలుగైదు గంటలు లేదా రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే తాగాలి. దీని వల్ల డీహైడ్రేషన్ సమస్య దూరమవుతుంది. కుండనీళ్లు వాడేవారు ఈ వట్టివేరుని ఓ తెల్లని వస్త్రంలో మూట కట్టి ఆ నీటిలో వేయాలి. రెండు, మూడ్రోజులకి ఓసారి వట్టివేరును మార్చుకోవాలి. కుండ నీటిలో నానబెట్టిన వట్టివేర్లని పారేయకుండా దానిని మెత్తగా నూరుకొని ప్యాక్‌లా ముఖానికి వేసుకోవచ్చు. దీంతో ముఖంపై ఉన్న మచ్చలు, మొటిమలు దూరమవుతాయి. వట్టివేర్లని నీటిలో వేసి మరిగించి స్నానానికి వాడే నీటిలో కలిపి స్నానం చేస్తే చెమట వాసన దూరమవుతుంది.

# పెంకితనం పోగొట్టాలంటే..

పిల్లలు ఒక్కోసారి చాలా మొండిగా వ్యవహరిస్తుంటారు. తాము అనుకున్నట్లే జరగాలని పట్టుబడతారు. తమకు నచ్చినట్లు జరగకపోతే తల్లిదండ్రులనే కాదు.. ఎవరినైనా లెక్కచేయరు. ఒక్కోసారి అనకూడని మాటలు కూడా అనేస్తుంటారు. ఇంకాస్త రెచ్చిపోయి అక్కడ ఏ వస్తువుంటే అది.. ఒకవేళ చేతిలో ఉన్నదైనా.. అది ఎంత విలువైనదైనా.. ఏమాత్రం ఆలోచించకుండా విసిరి కొడతారు. ఇంకొందరు తల్లిదండ్రులపై దాడి చేస్తారు. ఇలాంటి పిల్లల ప్రవర్తనతో ఒక్కోసారి తల్లిదండ్రులూ ఓర్పు వహించలేక రెండు తగిలిస్తారు. అయితే ఇలా చేస్తే వారిలో మార్పు రాకపోగా, వారి ప్రవర్తన మరింత దిగజారుతుందనేది నిపుణుల హెచ్చరిక. వారి వైఖరిలో మార్పు తేవడానికి ఏవిధంగా వ్యవహరించాలో నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు. పిల్లలు జాలి, దయ, కరుణ, ఎదుటివారి పట్ల సానుభూతి, తోటివారి పట్ల సహానుభూతితో వ్యవహరించకపోతే.. వాటి గురించి చెప్పి, నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. వీటన్నింటికన్నా ముందు స్నేహంగా, ప్రేమగా మెలగడం, ఆప్యాయంగా పలకరించడం, అనురాగం కలిగి ఉండడం ఎంత అవసరమో వివరించాలి. అసలు చెప్పకుండా ఇవన్నీ వారి నుంచి ఆశించడం అత్యాశే అవుతుంది.

**కారణాలు గుర్తించాలి..:** పిల్లలు ఇలా పెంకిగా వ్యవహరించడానికి అసలు కారణాలు ఏమిటో తెలుసుకోవాలి. ఒక్కోసారి పిల్లలు వారిలోని బాధల్ని సరిగా వ్యక్తపరచలేకపోవడమే ప్రధానకారణం అంటున్నారు నిపుణులు. వారికి కలిగే బాధ, కష్టం తల్లిదండ్రులకు వ్యక్తపరచలేనప్పుడే పిల్లలు ఇలా మొండిగా వ్యవహరిస్తారని అంటున్నారు. అలాంటి సందర్భాల్లో తల్లిదండ్రుల బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుంది. పిల్లల బాధ ఏమిటో తల్లిదండ్రులే తరచి చూడాలి. ఇంకా చెప్పాలంటే తల్లిదండ్రులు కారణం ఏమిటో పరిశోధించాలి. అప్పుడే వాళ్లు ఏం చెప్పదలచుకున్నారో అర్థంచేసుకోవడానికి తల్లిదండ్రులే ప్రయత్నించాలని చెప్తున్నారు నిపుణులు.



**సభ్యమైన పదజాలం వాడేలా..:** పిల్లలు ఏదైనా కొత్త పదం వినగానే పదే పదే అదే రిపీట్ చేస్తుంటారు. అందుకే పిల్లల ముందు పెద్దలు జాగ్రత్తగా ఉండాలి. అదే సందర్భంలో పిల్లలు తోబుట్టువులతో, తల్లిదండ్రులతో, బయటివారితో, పెద్దలతో, తోటి స్నేహితులతో, బంధువులతో ఎవరితో ఎలా మాట్లాడాలో చెప్పాలి. ఎలాంటి పదజాలం ఉపయోగించాలి అనేది నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అంటున్నారు నిపుణులు. మాట్లాడే విధానంతోనే తన పట్ల ఎలాంటి గౌరవం ఏర్పడుతుందో, తనకు నెరవేరాల్సినవి ఎలా వనగూడతాయో తెలియజెప్పాలి. ఇవన్నీ వారి భావోద్వేగాలనుమెరుగైనపద్ధతిలో వ్యక్తిక రించడానికి తోడ్పడుతుంది. అంతేకాదు తమని తాము తీర్చిదిద్దు కోవడానికి, ప్రవర్తనపరమైన లోపాలు సరిజేసేందుకు ఉపయోగపడు తుంది. జాలి, దయ వంటి సుగుణాలు కూడా అలవడు తాయని చెప్తున్నారు నిపుణులు. కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా పిల్లల్లో మెరుగుప డతాయి. దీనివల్ల వారి భవిష్యత్తుకు మెరుగైన మార్గం ఏర్పడినట్లే. మంచి పదాలను నేర్పించడం వల్ల, వాళ్లు వాటిని ప్రాక్టీస్ చేయడం వల్ల వారి పట్ల వారికే నమ్మకం కలుగుతుందని అంటున్నారు. చిన్న అభినందన కొండంత ప్రోత్సాహాన్ని ఇస్తుంది. ఇలా చేయడం వల్ల వారిని మరింత బలంగా మార్పు వైపు ప్రోత్సహించినట్లే అంటున్నారు నిపుణులు. పిల్లలకు ప్రశంస అనేది బూస్టు లాంటిది. పిల్లలు తల్లిదండ్రులు ప్రోత్సహించాలనే ఎక్కువగా కోరుకుంటారు. అందుకే ఎలాంటి పనులు చేస్తే మీ నుంచి అభినందనలు వస్తాయో పిల్లలకు అర్థమయ్యేలా చెప్పాలి. దానివల్ల వారు అలాగే నడుచుకుంటూ తల్లిదండ్రుల నుంచి బోలెడు అభినందనలు పొందుతారు. పిల్లల్ని ప్రోత్సహించి, మంచి ప్రవర్తన కలవారిగా తయారుచేయండి అంటున్నారు నిపుణులు. దీనివల్ల పిల్లల్లో మొండితనం అనేదే కనపడదని చెప్తున్నారు.

# చెమటకాయలు పోవాలంటే..



వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ ఎదుర్కొనే అతి ముఖ్యమైన సమస్యల్లో చెమటకాయలు ఒకటి. వీటి కారణంగా చర్మం దురద పెట్టటవే కాకుండా మృదుత్వాన్నికోల్పోతుంది. కొన్ని సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే చాలా సులభంగా చెమటకాయల నుంచి బయట పడొచ్చు.

పెరుగు : చెమట కాయలు ఉన్న ప్రదేశంలో చల్లని పెరుగుని అప్లై చేసి 15 నిమిషాలు ఉంచాలి. తరువాత చల్లని నీటితో కడిగేసి మెత్తటి బట్టతో అద్దాలి.పెరుగులో సహజంగాఉండేయాంటీ బ్యాక్టీరియల్,యాంటీ ఫంగల్ ప్రాపర్టీస్ చెమటకాయలు రాకుండా చేస్తాయి.

రోజ్ వాటర్ : 200 ఎంఎల్ రోజ్ వాటర్‌లో నాలుగు టేబుల్ స్పూన్ల తేనె, 200 ఎంఎల్ ప్యూర్ వాటర్ కలపాలి. బాగా కలిపి ఐస్ ట్రేలో పోసి ఫ్రీజ్ చేయాలి. ఇవి క్యూబ్స్‌లా అయ్యాక నాలుగైదు క్యూబ్స్ తీసుకుని పల్చని మస్లిన్ బట్టలో చుట్టి చెమట కాయలు ఉన్న ప్రదేశంలో మృదువుగా అద్దాలి. రోజ్ వాటర్ చర్మం పీహెచ్ బ్యాలెన్స్‌ని మెయింటెయిన్ చేస్తుంది. ఎక్కువగా ప్రొడ్యూస్ అయ్యే ఆయిల్‌ని కంట్రోల్ చేస్తుంది.గంధం : గంధానికి చల్లని ఫుల్ ఫ్యాట్ మిల్క్ కలిపి ఆ మిశ్రమాన్ని చెమట కాయలు ఉన్న ప్రదేశంలో పట్టించి గాలికి ఆరనివ్వాలి. ఆ తరువాత చల్లని నీటితో కడిగేయాలి.ముల్తానీ మిట్టి : మూడు టేబుల్ స్పూన్ల ముల్తానీ మిట్టిలో రెండు టీ స్పూన్ల పుదీనా పేస్ట్ కలిపి తగినన్ని చల్లని పాలు పోసి స్మూత్ పేస్ట్ తయారు చేయాలి. ఈ మిశ్రమాన్ని చర్మం మీద అప్లై చేసి గాలికి ఆరనివ్వాలి.

ఆ తరువాత చల్లని నీటితో కడిగేయాలి.కలబంద : చెమటకాయలు ఉన్న ప్రదేశంలో కొంచెం కలబంద గుజ్జు రాస్తే త్వరగా తగ్గిపోతాయి. కలబందలో ఆస్ట్రిజెంట్ లక్షణాలు ఉండటం వలన చెమటకాయలు త్వరగా తగ్గటానికి సహాయపడతాయి. చర్మంపై ఉండే ఇన్‌ఫెక్షన్లను కూడా తగ్గిస్తుంది.టీ ట్రీ ఆయిల్ : టీ ట్రీ ఆయిల్‌లో యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు సమృద్ధిగా ఉంటాయి .కొంచెం టీ ట్రీ ఆయిల్‌ను తీసుకుని దానికి కొంచెం నీటిని కలిపి మిశ్రమంగా తయారు చేయాలి. ఆ మిశ్రమంలో కాటన్ బాల్‌ను ముంచి చర్మంపై రాస్తే చెమట కాయలు చాలా త్వరగా తగ్గిపోతాయి.వెనిగర్ : టిష్యూ పేపర్‌ను తీసుకుని వెనిగర్‌లో ముంచి చెమట కాయలు ఉన్న ప్రదేశంలో అద్దాలి.

# హైడ్రేటెడ్‌గా ఉంటేనే.. అందం!

వేసవి వేడి.. మీ చర్మం తేమను కోల్పోయేలా చేస్తుంది. చర్మం పొడిబారి.. అందం బీటలు వారుతుంది. అంతేకాదు.. సూర్యుడి హానికరమైన యూవీ కిరణాలు.. చర్మంలో మెలనిన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. తద్వారా చర్మం రంగు మారడంతోపాటు ముఖంపై నల్ల మచ్చలూ ఇబ్బంది పెడుతాయి. వీటినుంచి బయట పడాలంటే.. ఈ జాగ్రత్తలు తీసుకోవాల్సిందే!

చర్మాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడానికి పుష్కలంగా నీరు తాగాలి. రోజుకు కనీసం 8-10 గ్లాసులైనా తీసుకోవాలి. దీనివల్ల శరీరం నుంచి టాక్సిన్స్ బయటికి వెళ్లిపోతాయి. చర్మం లోపలి నుంచి హైడ్రేటెడ్‌గా మారుతుంది. నీటిశాతం అధికంగా ఉండే దోసకాయలు, పుచ్చకాయ, నారింజ, స్ట్రాబెర్రీలను ఎక్కువగా తీసుకోండి. ఇవి శరీరాన్ని హైడ్రేట్ చేయడమే కాకుండా.. చర్మానికి అవసరమైన పోషకాలను కూడా అందిస్తాయి. ఆహారంలో యాంటి ఆక్సిడెంట్స్, విటమిన్ సి ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఇవి యూవీ కిరణాల నుంచి చర్మానికి రక్షణ కల్పిస్తాయి. విటమిన్ సి.. శరీరంలో ఫ్రీరాడికల్స్‌తోపాటు మెలనిన్ ఉత్పత్తిని నిరోధిస్తుంది. నల్లమచ్చలు రాకుండా కాపాడుతుంది. ఇక ఎక్కువ సమయంపాటు ఏసీ గదుల్లో ఉన్నా.. చర్మం పొడిబారుతుంది. ఏసీల నుంచి వచ్చే పొడిగాలి.. చర్మంలో తేమను తొలగిస్తుంది. కాబట్టి, ఇంట్లో, కార్యాలయాల్లో హ్యూమిడిఫయర్స్‌ను ఏర్పాటు చేసుకోవాలి. ఇవి గాలికి తేమను



అందించి.. చర్మం ఎక్కువ పొడిగా మారకుండా నిరోధిస్తాయి. చర్మ సంరక్షణ కోసం కలబంద వంటి హైడ్రేటింగ్ పదార్థాలను కలిగిన మాయిశ్చరైజర్లు వాడాలి. ఇవి చర్మం తేమను కోల్పోకుండా కాపాడతాయి. చర్మాన్ని మృదువుగా మార్చడంలో సహాయపడతాయి. వేసవిలోనే కాదు.. ఏడాదంతా సన్‌స్క్రీన్ లోషన్ వాడటం మంచిది. ఇది హైపర్‌పిగ్మెంటేషన్‌కు వ్యతిరేకంగా పనిచేస్తుంది. రసాయనాలు తక్కువగా ఉండే ఉత్పత్తులను ఎంచుకోండి.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Monday, March,23, 2026

# భువనగిరిలో ఘనంగా డిసిసి కార్యవర్గ ప్రమాణ స్వీకారం

## -కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన మహేష్ కుమార్ గౌడ్





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 22:** భువనగిరి పట్టణంలో ఆదివారం జరిగిన కీలక రాజకీయ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని న్యూ వివేరా హోటల్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హాజరై నూతన కమిటీ సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని,ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలపై చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,డిసిసి అధ్యక్షులు,ప్రభుత్వ విప్,ఆలేరుఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జిల్లా స్థాయి లోపార్టీని మరింత బలపరచడానికి నూతన కార్యవర్గం సమిష్టిగా పనిచే యాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజల కు చేరువవుతూ ప్రభుత్వ పథకాల అమలు,ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని కొత్త కమిటీకి మద్దతు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# ముగిసిన ఖేల్ మహోత్సవం

## - గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సమక్షంలో క్రీడా విజేతలకు సత్కారం






**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 22:** భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన 'పీ ఎం సంసద్ ఖేల్ మహో త్సవం' మెగా క్రీడా పండుగ ఆదివారం ఘనంగా ముగిసింది. భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ముగింపు వేడుకలకు తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా,కేంద్ర సహాయ మంత్రి బి ఎల్ వర్మ,ఎంపి కె.లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రధాని మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఈ ఖేల్ మహోత్సవం అద్భుతమైన వేదికగా నిలిచిందని కొనియాడారు. గల్లీ స్థాయి క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడంలో ఈ పోటీలు ఎంతగానో దోహదపడ్డాయని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా క్రమశిక్షణకు కూడా తోడ్పడతాయని, క్రీడాకారులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ మెగా స్పోర్ట్స్ ఫెస్టివల్‌లో వేలాది మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ సత్తా చాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్,గూడూరు నారాయణ రెడ్డి,గంగిడి మనోహర్ రెడ్డి,బూర నర్సయ్య గౌడ్,వేముల అశోక్,పడమటి జగన్మోహన్ రెడ్డి, పాశం భాస్కర్,చందా మహేందర్ గుప్తా, సీనియర్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.



# నాతాళ్ల గూడెం యువకుడికి డాక్టరేట్

## - ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి జూకంటి వెంకటయ్యకు పీహెచ్‌డీ

## - గ్రామం నుంచి తొలి డాక్టరేట్ సాధించిన వ్యక్తిగా గుర్తింపు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 22:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నాతాళ్ల గూడెం గ్రామానికి చెందిన జూకంటి వెంకటయ్యకు ఉస్మానియా విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ డాక్టరేట్ ప్రదానం చేసింది.రాజనీతి శాస్త్ర విభాగంలో ఆయన సమర్పించిన పరిశోధన గ్రంథానికి ఈ గౌరవం లభించింది. విశ్వవిద్యాలయ సహ ఆచార్యులు డాక్టర్ ఎం రమణ పర్యవేక్షణలో "రైట్ టు ఇన్ఫర్మేషన్ చట్టం పాలన,గ్రామీణ అభివృద్ధిలో పాత్ర- రంగారెడ్డి జిల్లా కేస్ స్టడీ"అనే అంశంపై వెంకటయ్య పరిశోధన చేశారు. ఈ పరిశోధనకు గాను విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసింది .రాములు,ఐలమ్మల చిన్న కుమారుడైన వెంకటయ్య ప్రస్తుతం సికింద్రాబాద్‌లోని సీతాఫల్‌మండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్నారు. నాతాళ్ల గూడెంగ్రామం నుంచి పీహెచ్‌డీ పొం దిన తొలి వ్యక్తిగా ఆయన నిలిచారు. వెంకటయ్య తన విద్యాభ్యాసాన్ని వలిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు పూర్తి చేసి,ప్రగతి జూని యర్ కళాశాలలో ఇంటర్మీడియట్ అభ్యసించారు. అనంతరం భువనగిరిలోని శ్రీ నవభారత్ డిగ్రీ కళాశాలలో బీఏ పూర్తి చేసి,పీజీని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కొనసాగించారు. వెంకటయ్య డాక్టరేట్ సాధన పట్ల కుటుంబ సభ్యులు,గ్రామస్తులు,సహచర అధ్యాపకులు,బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా మోహన్ బాబు నాయక్



యాదాద్రి(తుర్కపల్లి) మార్చి 22(ప్రజాదర్బార్) యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్ నియమితులయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వివేరా కన్వెన్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మోహన్ బాబు నాయక్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్యకు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి తన ఎదుగుదలకు తోడ్పాటునందించిన తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని, కార్యకర్తలకు అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా సర్టిఫికెట్లు మాకు ఇవ్వండి మహాప్రభో..!

## హిట్స్ కళాశాల నిర్వాకం - కంటతడి పెట్టుకున్న విద్యార్థులు





వికారాబాద్ జిల్లాప్రతినిధి, మార్చి22(ప్రజాదర్బార్) మా సర్టిఫికెట్స్ మాకు ఇవ్వండి. లేకపోతే కళాశాల నుంచి కదిలేది,కళాశాల యాజమాన్యంను పోనిచేది లేదని హిట్స్ కళాశాల విద్యార్థులు బిష్మించుకుర్చున్నారు. వివరాల్లోకి వెళ్తే వికారాబాద్ జిల్లా పుడూర్ మండల పరిధిలో ఉన్న హిట్స్ బి.ఎడ్,డి ఎడ్ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా గత కొంత కాలంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గత 15 రోజులుగా తమ సర్టిఫికెట్స్(పది,ఇంటర్,డిగ్రీ,బి.ఎడ్ అండ్ డి.ఎడ్)కోసం విద్యార్థులు తిరిగిన రేపు మాపు అంటూ కాలం వెళ్లదీస్తూ వచ్చారు. ఐతే ఆదివారం విద్యార్థుల సర్టిఫికెట్స్ కళాశాల యాజమాన్యం తీసుకువచ్చి కొందరికి ఇచ్చారు. గతంలో అన్ని ఫీజులు చెల్లించినప్పటికి మళ్ళీ ఫీజులు చెల్లించాలని ,చెల్లిస్తేనే సర్టిఫికెట్ ఇస్తామంటూన్నారని విద్యార్థులు ఆరోపించారు.

కొందరు దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో వారు కన్నీరు పెట్టుకున్నారు. ఎన్ని ఫీజులు కట్టాలంటూ విద్యార్థులు రోదించారు. కళాశాల వద్ద విద్యార్థులు సర్టిఫికెట్ ఇవ్వకుండా వెళ్దామని అనుకున్న యాజమాన్యంను విద్యార్థులు అడ్డుకున్నారు. కళాశాల యాజమాన్యం సర్టిఫికేట్ ఇచ్చి న్యాయం చేయాలని విద్యార్థులు విద్యాశాఖ అధికారులను కోరుతున్నారు.

# వనపర్తి పౌరుషం మాలో ఉంది

## నిజాలను ఒప్పుకుంటే పెబ్బేరు దేవాలయానికి రా! - స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





వనపర్తి ప్రతినిధి మార్చి 22 (ప్రజా దర్బార్): వనపర్తి నియోజకవర్గంలో చాలామంది శాసనసభ్యులు చాలా మంచి కార్యక్రమాలు చేసినవారు గుర్తింపు తెచ్చుకున్న వారు చాలామంది ఉన్న ఈ మధ్యకాలంలో ఎమ్మెల్యే అయి మొన్న ఓడిపోయిన ఎమ్మెల్యే పై స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం నాడు కాంగ్రెస్ జిల్లా పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంత స్థలంపై అడ్డగోలుగా మాట్లాడుతున్న మాజీ మంత్రిపై అతను విలేకరుల సమావేశంలో మాట్లాడిన అంశాలను ఖండిస్తూ వేణుగోపాల స్వామి దేవుని 30.19 గుంటల భూమిని పూజారుల కు దానిపై వచ్చిన ఆదాయాన్ని తీసుకోవటానికి మాత్రమే వారికి అవకాశం ఉంది. ఎండోమెంట్ పరిధిలో ఉన్న భూమిని న్యాయవాది తెలివితేటలతో పూజారుల పేరు వేణుగోపాల స్వామి అనే అంశంతో కోర్టు పరిధిలో మాజీ మంత్రి స్వయంగా పూజారుల కోరిక మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కూడ భూమికి బదులుగా భూమి ఇవ్వడం వారికి న్యాయం చేయాలే అంశం పైన కొంత భూమిని వారు అడిగిన హైదరాబాదులో మరికొంత భూమిని మండల పరిధిలోని కచ్చితంగా చూయిస్తామని తెలిపిన. ప్రజలను తప్పుదోవ పట్టించడానికి అబద్దాలతో నమ్మించాలని ప్రయత్నిస్తున్న వారి డొంక తిరుగును ప్రభుత్వమే ఆర్డీవో విచారణ పూర్తిస్థాయిలో జరిగి కోర్టు పరిధిలో ఉన్న దానిని పూజారులకు వాట్సాప్ మెసేజ్ ద్వారా ప్రభుత్వ ఎమ్మెల్యే కు సహకరించవద్దని ఒత్తిడి తెచ్చినట్లు మాకు సమాచారం ఉందని ఎమ్మెల్యే అన్నారు. దీనిపై ఆయన వెంటనే సమాధానం కాదు అని చెప్తే అదే దేవాలయం పైన ప్రమాణం చేయాలని కోరారు. స్వయంగా నిజంగా ఒప్పుకుంటే నేను అతనికి క్షమాపణ వెంటనే చెప్పగలను అంటే అతను ఖండిస్తూ ఏదైనా ఒకటి చేయాలి తప్పు ఒప్పుకోవాలి లేదంటే ప్రజల క్షమాపణ చెప్పాలి అని కోరారు. దీనిపైన లేనిపోని ఆరోపణలు చేస్తూ సీఎంకు వారు లేక రాయటం దానిని కూడ మేము బలపరచగా వంకర బుద్ధితో పూజారులను తాను మోసం చేస్తూ నేను మోసం చేస్తున్నట్లు చిత్రీకరించడం బాధాకరమని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. ఇదే కాక ఇంకా మెడికల్ కాలేజీ కరివేన రిజర్వాయర్ పొలాలను మీరు దోచుకోవాలని చూసింది వాస్తవం కాదా కాకుంటే అది మెడికల్ కాలేజీకి అప్పచెప్పండి, కరివేన రిజర్వాయర్ కింద యొక్క బినామీలు 20 ఎకరాల భూమిని నీకు తెలియదా దీని పైన కూడా నేను సవాలు విసురుతున్న నిజాలను బయటపెట్టాలని కోరారు. లేకుంటే నా దగ్గర డీజిల్ కి కూడా డబ్బులు లేవు ఇవ్వండి మేఘ రెడ్డిఅడిగిన రోజు నుండి ఈరోజు వరకు తన దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని ఇకపై ఇలాంటి పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేస్తే ప్రతిది బయట పెట్టాల్సి వస్తుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, టీపీసీసీ జర్నల్ సెక్రెటరీ నందిమల్ల యాదయ్య, తిరుపతయ్య, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐ సత్యారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేడారంకు జాతీయ హోదా కల్పించాలి - కొత్వాల





లక్ష్మీదేవిపల్లి మార్చి 22ప్రజాదర్బార్: తెలంగాణా రాష్ట్రంలో గిరిజన, ఆదివా సీల ఆరాధ్య దేవతలు సమ్మక్క-సారల మ్మ దేవాలయం మేడారంకు జాతీయ హోదా కల్పించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం రాష్ట్రంలోని ములుగు జిల్లా మేడా రంలోని సమ్మక్క -సారాలమ్మ దేవాల యాన్ని కొత్వాల ఆయన సతీమణి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 46 వ డివిజన్ కార్పొరేటర్ విమలాదేవి కుమా రుడు, కుమార్తె, అల్లుడు,మనుమరాలు, విమలాదేవి తండ్రి కీర్తి శేషులు వనమా చిన్న వెంకటేశ్వరరావు సతీమణి వనమా రాజేశ్వరి, కూమరులు వనమా సత్య శ్రీనివాసరావు,వనమా సత్యనారాయణ, వనమా సంపత్ కుమార్,కోడళ్ళు, మను మల్లు,మనుమరాండ్రు దర్శించుకున్నారు. ఈసందర్భంగా కొత్వాల మాట్లాడుతూ దేశంలోనే అత్యంత మహిమ గల,ప్రజా ధరణ గల దేవత సమ్మక్క సారలమ్మ అన్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు హాజరవుతారని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్వాల, కీ"శే"వనమా చిన్న వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా విజయవంతం...

## భారీగా తరలివచ్చిన నిరుద్యోగ యువత - ఉద్యోగార్థులకు నియామాక పత్రాలు అందజేత

**కామారెడ్డి, 22 మార్చి, (ప్రజాదర్బార్ ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పార్శి రాముల కళ్యాణ మండపంలో జీసీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మేగా జాబ్ మేళా నిర్వహించారు. జాబ్ మేళాను టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. జాబ్ మేళాకు కామారెడ్డి, బిక్కనూరు, దోమకొండ, మాచారెడ్డి, బీబీపేట్, పాల్వంచ, రామారెడ్డి మండలాలతో పాటు సమీప ప్రాంతాల నుంచి భారీగా యువత ఇంటర్వ్యూకు హాజరయ్యారు. నిరుద్యోగ యువతకు పెద్ద సంఖ్యలో హాజరు కాగా, జాబ్ మేళాకు అనూహ్య స్పందన వచ్చింది. 50 కంపెనీల నుంచి ప్రతినిధులు హాజరు కాగా, 3500 మంది నిరుద్యోగ యువతి, యువకులు పాల్గొన్నారు. ఇందులో టెక్నీకల్, నాన్ టెక్నీకల్, ఐటి, ఫార్మ, మెడికల్, బ్యాంకింగ్, వెల్ఫేర్, రియల్ ఎస్టేట్ తదితర రంగాల నుంచి కంపెనీలకు సంబందించిన వాటికీ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలో ఎంపికైనా 325 నిరుద్యోగ యువతకు నియామాక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మామిండ్ల అంజయ్య, డీసీసీ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, సబ్బని కృష్ణహరి, నిమ్మ విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు జూలూరి సుధాకర్, మున్సిపల్ కౌన్సిలర్లు గడ్డమిది,మహేష్,

తాటి ప్రసాద్, రాంశెట్టి హర్షిత, మాజీ కౌన్సిలర్లు, పంపరి శ్రీనివాస్,శంకర్ రావ్, చాట్ల వంశీ, కాంగ్రెస్ నాయకులు పంపరి లక్ష్మణ్,జమిల్, రవీందర్ గౌడ్, రంగా రమేష్ గౌడ్,నర్సొళ్ల మహేష్,బల్ల శ్రీనివాస్, నిరంజన్,మెహర్ బాబా, గంగారాములు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



యాదాద్రి(తుర్కపల్లి) మార్చి 22(ప్రజాదర్బార్) తుర్కపల్లి మండలం దత్తాయ పల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ జెరిపోతుల కరుణాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య సహకారంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీన ఉపాధి హామీ పథకం ధ్వారా మంజూరైన నిధులనుండి 10 లక్షల రూపాయల వ్యయం తో సిసి రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలాగా అభివృద్ధి చేస్తామని అన్నారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com